www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 24- 1 - 2025 | సంపుటి : 21 | సంచిక : 125 | పేజీలు : 12 + 12వెల : రూ. 7/-

Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## రాజమండ్రిలో ప్రైవేటు బస్సు బోల్తా..

### యువతి మృతి, ఐదుగురి పరిస్థితి విషమం

### 20 మందికి గాయాలు

రాజమండ్రి (నినాదం)

రాజమండ్రిలో ఓ ప్రైవేటు బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఓ యువతి అక్కడికక్కడే మరణించగా, మరో 20 మంది గాయపడ్డారు. కావేరీ ట్రావెల్స్‌కు చెందిన బస్సు 40 మంది ప్రయాణికులతో విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌బకు బయల్దేరింది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రాజమండ్రి శివార్లలో ఉన్న కాతేరు వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో విశాఖకు చెందిన కోనా మోహన కల్యాణి అనే యువతి ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కాకినాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మొత్తం 20 మంది గాయపడ్డారని, వారిలో 15 మందికి స్వల్పంగా గాయాలవడంతో ప్రథమ చికిత్స తర్వాత తమ స్వస్థలాలకు వెళ్లారని చెప్పారు. మిగిలిన ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వారిలో సీహెచ్ కోటేశ్వరరావు, ధనలక్ష్మి, రేణుకలను కాకినాడ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారని, తేజస్విని, దీక్షతలను కిమ్స్ హాస్పిటల్‌కు తరలించామన్నారు. మృతిచెందిన యువతి హైదరాబాద్‌లో పరీక్ష రాయడానికి వెళ్తున్నదని చెప్పారు. డ్రైవరల్ అలసత్వమే ప్రమాదానికి కారణమని వెల్లడించారు. ప్రమాదం తర్వాత డ్రైవర్, క్లీనర్ పరారయ్యారని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

### ఏపీ నూతన డీజీపీగా


## హరీష్ కుమార్ గుప్తా?

2



**ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా..**

**అమరావతి, (నినాదం):** ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తుస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది.




### 2027 డిసెంబర్ నాటికి

## పోలవరం ప్రాజెక్టు పూర్తి





- అందుకు అనుగుణంగా శరవేగంగా పనులు
- సిఎం చంద్రబాబు లక్ష్యం కూడా అదే
- డయాఫామ్ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామని, సీఎం చంద్రబాబు కూడా అదే లక్ష్యంతో ఉన్నారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బెంటో నైట్ మిశ్రమం ఎలాంటుతో పాటు సమీపంలోని ప్రయోగశాలను సందర్శించి ప్యానెల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్‌ను మంత్రి పరిశీలించారు.

-పోలవరం, (నినాదం)

మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల నిర్వాసితుల ఖాతాలకు రూ.వెయ్యి కోట్లు జమచేశామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 2వ కట్టరు పని ప్రారంభిస్తుందని.. మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మూడు కట్టర్ల ద్వారా త్వరితగతిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేస్తామని, నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం చేస్తామని రామానాయుడు అన్నారు. నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులు మంత్రికి

➤ 2వ పేజిలో..

### నీళ్ల పంచాయతీ

## సుప్రీంకు ఏపీ ప్రభుత్వం



**న్యూఢిల్లీ, (నినాదం:** తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల పంపిణీపై వివాదాలు తలెత్తుతూనే ఉన్నాయి. ప్రధానంగా కృష్ణా నది జలాల వాటాపై ఇబ్బందులు ఎక్కువగానే ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్రం పెద్దన్న పాత్రను పోషిస్తోంది. అయితే జల జగడంపై మరోసారి సుప్రీంకోర్టు తలుపును ఏపీ ప్రభుత్వం తట్టింది. కృష్ణా ట్రిబ్యునల్‌పై సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 13న విచారణ జరగనుంది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల వ్యవహారంపై సుప్రీంలో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. ట్రైబ్యునల్ ముందు దాఖలైన రెండు రిఫరెన్స్‌ల విచారణ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఏపీ ప్రభుత్వం ఆశ్రయించింది. 2023 అక్టోబర్ 23వ తేదీన విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది.

### 30కు చేరిన న్యాయమూర్తుల సంఖ్య



- తాజాగా మరో ఇద్దరు న్యాయమూర్తులు హరిహరనాథ శర్మ, డాక్టర్ లక్ష్మణరావు
- శుక్రవారం అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణం చేసే అవకాశం

➤ 2వ పేజిలో..

## ప్రపంచానికి మార్గదర్శిగా భారత్

### పలు కంపెనీలతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు

### వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

**గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి**

-అమరావతి, (నినాదం)

ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, సరైన సమయంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. జనాభా వైవిధ్యం, సుస్థిర వృద్ధిరేటు, పటిష్టమైన విధానాలతో పాటు సరైన నాయకత్వంతో ఇండియా బ్రాండ్ బలంగా ఉందని పేర్కొన్నారు. దావోస్‌లో మూడో రోజు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎపి బృందం ప్రఖ్యాత కంపెనీల సిఇఒలు, సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.






భారతదేశం బ్రాండ్ ఇప్పుడు చాలా స్ట్రాంగ్‌గా ఉందని, దావోస్ లో వివిధ రాష్ట్రాలు పెట్టుబడుల కోసం పోటీపడుతున్నాయని తెలియజేశారు. దేశం కోసం అందరం కలిసి పని చేస్తున్నామని, సిఎంలుగా వేర్వేరు పార్టీలకు చెందినా, ప్రజల కోసం ఐక్యంగా ఆలోచిస్తామని బాబు వివరించారు. మేమంతా వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన వారిమైనప్పటికీ భారత్ కోసమే పని చేస్తున్నామన్నారు. తాము దావోస్ నుంచి టెక్నాలజీని తీసుకెళ్లడానికి రాలేదని, ప్రపంచానికే మా దేశం టెక్నాలజీని అందజేస్తోందని, అది మా భారతీయుల సత్తాఅని ప్రశంసించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని బాబు స్పష్టం చేశారు. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే ఉన్నారని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోంద న్నారు. వ్యాపార దక్షత, నైపుణ్యాలు ఉన్న యువత, జనాభా ఎక్కువగా ఉండటం భారత్‌కు వరాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తానికి ఇండియా సేవలందిస్తోం దని, ప్రపంచంలో అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యంత ఆమోదయోగ్యులు భారతీయులే ఉన్నారని చంద్రబాబు తెలియజేశారు.




ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

### అసైన్డ్ భూముల

## రిజిస్ట్రేషన్‌ను రద్దు

**అమరావతి, (నినాదం):** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా,

➤ 2వ పేజిలో..

### జగన్ ప్రభుత్వం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను

## గాలికొదిలేసింది

విశాఖ సెంటిమెంటును

## కాపాడేందుకే ప్యాకేజీ

**ఆర్థిక ప్యాకేజీతో తప్పిని ప్రైవేటీకరణ ముప్పు**

**కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరణ**



**బీమవరం, (నినాదం):** విశాఖ సెటిమెంటును కాపాడుతూ...నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ఇచ్చిందని కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.10,300 కోట్లు క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించా మన్నారు. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి, ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించిందని చెప్పారు.

➤ 2వ పేజిలో..



### 6న ఏపీ కేబినెట్ .. ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు

అమరావతి : ఏపీ మంత్రివర్గ సమావేశం ఫిబ్రవరి 6న జరుగుతుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఉదయం 11 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం సర్క్యులర్‌ను జారీ చేసింది.

➤ 2వ పేజిలో..

### అదానీ వ్యవహారం

### బాబు మాటలు

## పెద్దజోక్

### వైఎస్ షర్మిల



-అమరావతి, (నినాదం)

వైఎస్ జగన్ పాలనలో అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై చంద్రబాబు మాటలు ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్ అని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అభివర్ణించారు. అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, ఇంకా కచ్చిత సమాచారం కావాలని అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లేనని ట్విటర్‌లో ఆరోపించారు.

➤ 2వ పేజిలో..

### రాహుల్ గాంధీకి

## అనారోగ్యం..

### ఎన్నికల ర్యాలీ రద్దు



**న్యూఢిల్లీ, (నినాదం:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అనారోగ్యం పాలయ్యారు. దీంతో ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ముస్తఫాబాద్‌లో ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ గాంధీ నిర్వహించాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా వైద్యుల సూచన మేరకు ఈ ప్రచార సభ రద్దైందని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మాదిపూర్‌లో రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని అన్నారు.

➤ 2వ పేజిలో..

## కాగ్నిజెంట్‌తో...

Cognizant

### సీఈవో రవికుమార్‌తో మంత్రి లోకేశ్ భేటీ



- అమరావతి, (నినాదం)

కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే ఏపీకి గుడ్‌న్యూస్ రాబోతోందని లోకేశ్ తెలిపారు. దావోస్ పర్యటనలో భాగంగా కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కోవర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉందని తెలిపారు.

కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్-2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వాటిలో హైస్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని లోకేశ్ విజ్ఞప్తిచేశారు. కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో పనిచేస్తోన్న 80వేలమంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు ప్రకటించామని కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

### పారిశ్రామికవేత్తలతో లోకేశ్ వరుస భేటీలు

- అపోలో టైర్స్ వైస్ ఛైర్మన్ నీరజ్ కన్వర్‌తో చర్చలు
- అపోలో టైర్ల కంపెనీ ఏర్పాటుకు ఆహ్వానం

➤ 2వ పేజిలో..

## శ్మశానానికి తరలిద్దామనేలోగా..



- శ్రీకాకుళం, (నినాదం)

ఆయన చికిత్సకు స్పందించడం లేదు.. ఇక బ్రతకడం కష్టమే అన్నారు వైద్యులు.. ఇక ఆ 85 ఏళ్ల వృద్ధుడు చనిపోయాడనుకుని కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. తీర శ్మశానానికి తరలిద్దామనేలోగా ఆ వృద్ధుడు ఒక్కసారిగా లేచి కూర్చుడంతో అందరు షాక్ అయ్యారు.

➤ 2వ పేజిలో..

# ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి సంచలన నిర్ణయం



**విజయవాడ, (నినాదం:**
సీఎం చంద్రబాబు దావోస్ పర్యటనల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్నీ పెట్టుబడులు వస్తున్నాయని ఏపీఎస్ ఎఫ్ఎల్ చైర్మన్ జీవీ రెడ్డి ఉద్ఘాటించారు. తండ్రి సీఎం అయినప్పటికీ మంత్రి నారా లోకేష్ సొంత కాళ్లపై నిలబడి ఎదిగారని తెలిపారు. విద్యా మంత్రిగా ఆ శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని చెప్పారు. ఏపీఎస్ ఎఫ్ఎల్‌కు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సిస్కో, సహా పలు సంస్థలు ఫైబర్ నెట్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో ఫైబర్ నెట్‌లో ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా , అక్రమంగా నియమించారని ఆరోపించారు. ఏపీఎస్ ఎఫ్ఎల్‌లో మరో 200 మందిని ఉద్యోగులను తొలగించామని చెప్పారు. ఇప్పటి వరకు తొలగించిన ఉద్యోగుల సంఖ్య 600 కు చేరిందని అన్నారు. పారదర్శక విధానంలో ఉద్యోగాల నియామకాలు చేస్తామని స్పష్టం చేశారు. జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చి సమర్థత, అర్హత ఉన్నవారికే ఉద్యోగాలిస్తామని ప్రకటించారు. జగన్ ప్రభుత్వంలో కొందరు కేబుల్ ఆపరేటర్లపై రూ.100 కోట్లు పెనాల్టీలు వేశారని అన్నారు. నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రూ. 100 కోట్ల పెనాల్టీలను మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో వినియోగదారులకు రెంటల్ పేరిట బాక్స్‌లు ఇచ్చారని అన్నారు. ప్రతి నెల ప్రతి కనెక్షన్‌కు రూ.59ల చొప్పున అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు. లోకేష్ జన్మదినం సందర్భంగా రెంటల్స్ వసూలు మొత్తాన్ని రద్దు చేస్తున్నామని అన్నారు.

బాధ్యులపై చర్యలు..

"జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. మేము రాజకీయం కోసం అడ్డగోలు ఆరోపణలు చేయం. ఆధారాలతోనే అక్రమార్కులపై చర్యలు తీసుకుంటాం. వైసీపీ ప్రభుత్వం ఫైబర్ నెట్‌ను రూ. 900 కోట్ల నష్టాలు మిగిల్చి రూ.1260 కోట్లు అప్పుల పాల్జేసిందని ఆరోపించారు. ఏపీఎస్ ఎఫ్ఎల్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.2500కోట్లు పెట్టుబడులు కావాలి .. నిధుల సమీకరణ చేస్తున్నాం. ఏపీఎస్ ఎఫ్ఎల్‌కు సెట్ టాప్ బాక్సులు సరఫరా చేసేందుకు ఆసక్తి ఉన్నవారు ముందుకు రావాలి. పూర్తిగా పారదర్శకంగా విచారణ జరుపుతున్నాం. ఏపీఎస్ ఎఫ్ఎల్ ప్లాన్లను రివైజ్ చేస్తాం. వీలైనంత తక్కువ ధరకు ఫైబర్ నెట్‌ను ప్రజలకు అందిస్తాం . పేదల కోసం బేసిక్ ప్యాకేజీని తక్కువ ధరకు అందిస్తాం. ప్రైవేటు వారితో పోల్చితే సగం ధరలకే నాణ్యమైన సేవలను అందించేందుకు మేం సిద్ధం. ప్రైవేటు ఆపరేటర్ల కంటే తక్కువ ధరకే ఇంటర్నెట్‌తో కూడిన కేబుల్ సేవలు అందిస్తాం. తిరుమల కొండపై ఉన్న అన్ని కార్యాలయాలు, దుకాణాలు, ఇళ్లకు ఉచితంగా ఏపీ ఎస్ఎఫ్ ఎల్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం" అని ఏపీఎస్ ఎఫ్ఎల్ చైర్మన్ జీవీ రెడ్డి పేర్కొన్నారు.

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

**విశాఖపట్నం, (నినాదం:**
వివరించారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో విధ్వంసం జరిగిందని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించినట్లుగానే జనవరిలోనే డయా ఫ్రం వాల్ పనులు మొదలుపెట్టాం.. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు సగం పూర్తవ్వగానే, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు కూడా మొదలుపెడతాం అని ఆయన అన్నారు. గతంలో 18 నెలలు కష్టపడి చంద్రబాబు డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు. జగన్ తుగ్లక్ పాలన ఫలితంగా పోలవరం ప్రాజెక్ట్ మరో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని ఆయన విమర్శించారు. పాత డయా ఫ్రంవాల్ బదులు కొత్త డయా ఫ్రం వాల్ నిర్మాణం వల్ల మరో వెయ్యి కోట్లు అదనపు భారం పడింది. ఏడేళ్ళ క్రితం పోలవరం నిర్వాసితులకు రూ. 800 కోట్లు పరిహారం అందించిన చంద్రబాబే మరలా ఇప్పుడు మరో రూ. 1000 కోట్లు పరిహారం అందించారని వెల్లడించారు. 2019 ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు అదనంగా రూ. 10 లక్షల రూపాయల పరిహారం అందిస్తానని చెప్పి? గెలిచాక జగన్ నిర్వాసితులను మోసం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 12159 కోట్లు తీసుకొచ్చాం అని మంత్రి అన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు నిర్మాణంతో పాటే, సమాంతరంగా పునరావాస కాలనీలు సైతం నిర్మిస్తాం. పోలవరం ప్రాజెక్టు పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, గోదావరి జలాలను ఇటు ఉత్తరాంధ్ర, అంటు రాయలసీమకు తీసుకెళ్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తాం అని స్పష్టం చేశారు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

### అదానీ వ్యవహారం

చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారు ? అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని ప్రశ్నించారు. అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని , తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారని ఎందుకు ఆరోపణలు చేశారని విమర్శించారు.ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువు. అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడయ్యాడని ఎద్దేశా చేశారు. అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రూ.17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ కూడా స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని, అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని గుర్తు చేశారు .అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు తేల్చాల్సిన బాధ్యతను చంద్రబాబు మరిచారని, కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని రంగంలోకి దించకపోవడం అదానీని కాపాడుతున్నారనే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారని, మోడీ డైరెక్షన్ లో విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు.అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించాలని వైఎస్ షర్మిల సూచించారు.

### రాహుల్‌గాంధీకి అనారోగ్యం..

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అనారోగ్యం పాలయ్యారు. దీంతో ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ముస్తఫాబాద్‌లో ఎన్నికల ప్రచారాన్ని రాహుల్ గాంధీ నిర్వహించాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా వైద్యుల సూచన మేరకు ఈ ప్రచార సభ రద్దైందని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మాదిపూర్‌లో రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని అన్నారు.కాగా, సదర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఇందర్‌లోక్ మెట్రో స్టేషన్ సమీపంలో బుధవారం జరిగిన ఎన్నికల ర్యాలీకి రాహుల్ గాంధీ హాజరుకాలేదు. ఆయన పాల్గోవాల్సిన మూడు ప్రచార సభల్లో రెండు రద్దయ్యాయి. దీంతో ముస్లిం ఓటర్ల విభజనకు కారణం కాకుండా రాహుల్ గాంధీ ఆప్‌కు సహకరిస్తున్నట్లు వదంతులు వినిపిస్తున్నాయి.మరోవైపు ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ దీనిని ఖండించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము సొంతంగానే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని అన్నారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో సహా ఇతర పార్టీ నేతలు ఢిల్లీలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని చెప్పారు.

# రాష్ట్రానికి సేవ చేయాలనే రాజకీయంలోకి...

## లోకేష్‌పై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు



**విశాఖపట్నం, (నినాదం:**
ఏపీ విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం నేడు. ఈ సందర్భంగా లోకేష్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రి అచ్చెన్నాయుడు లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్‌పై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 2019 ఎన్నికల తర్వాత

**మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు : మంత్రి**

దుర్మార్గమైన వ్యక్తి రాష్ట్రానికి సీఎం అయ్యారని విమర్శించారు. ఆ సమయంలో టీడీపీ పార్టీ నేతలు, కార్యకర్తలను వైసీపీ నేతలు తీవ్రంగా వేధించారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సమయంలో యువగళం పాదయాత్ర చేసి పార్టీ నేతలకు, కార్యకర్తలకు లోకేష్ ధైర్యాన్ని ఇచ్చారని చెప్పారు. కూటమికి 164 స్థానాలు రావడంలో లోకేష్ ప్రధాన భూమిక పోషించారని ఉద్ఘాటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీకి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. "ఎవరు వద్దన్నా, కాదన్నా... టీడీపీకి చంద్రబాబు తర్వాత నాయకుడు లోకేష్. ఏ చిన్న పిల్లవాడిని అడిగినా ఈ విషయాన్నే చెబుతాడు... ఇందులో ఏ వివాదం లేదు. ఏ నిర్ణయాలు అయినా కూటమి పెద్దల నిర్ణయం తర్వాతే అమలు చేస్తాం. ఎవరూ వ్యక్తిగతంగా మాట్లాడటం మంచి విధానం కాదు...ఇదీ అందరూ పాటిస్తున్నాం" అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.కాగా.. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. లోకేష్‌కు రాజకీయ, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కూడా లోకేష్‌కు పుట్టిన రోజు వేడుకలను వాడవాడలా జరుపుతున్నారు. ఏపీ వ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంలో లోకేష్ బర్త్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరిపారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించారు.

# పారిశ్రామికవేత్తలతో లోకేశ్ వరుస భేటీలు

- అపోలో టైర్స్ వైస్ చైర్మన్ నీరజ్ కన్వర్‌తో చర్చలు
- అపోలో టైర్ల కంపెనీ ఏర్పాటుకు ఆహ్వానం




**అమరావతి, (నినాదం):** దావోస్‌లో ఏపీ బృందం పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా అపోలో టైర్స్ వైస్ ఛైర్మన్ నీరజ్ కన్వర్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో అపోలో టైర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నాలెడ్జ్ ఎకానమీకి దోహదపడేలా ఆర్అండ డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. టైర్ల తయారీ, నిర్వహణలో శ్రామికశక్తి తయారీకి సహకరించాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం స్థానిక విద్యా సంస్థలతో కలసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రబ్బరు తోటలు, ప్రాసెసింగ్ కోసం మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. మరోవైపు నీరజ్ కన్వర్ మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తులపై సహచర ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుం టామన్నారు. కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లాతో లోకేశ్ భేటీ అయ్యారు. స్విస్ నుంచి సాంకేతికత, యంత్రాల తయా రీకి సహకారం కోరుతున్నట్లు చెప్పారు. హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్, రైలు, రైలు విడిభా గాల తయా రీకి సహకరించాలన్నారు. ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాల తయా రీలో ఆర్అండ్‌డీ హబ్‌లు, విశ్వవిద్యాలయా లకు సహకారాన్ని అందించాలని కోరారు. ట్రేడ్ అండ్ ఎకన మిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్ (÷ఇఖం) ద్వారా సహకారం అందించాలన్నారు. స్థానిక తయారీదారులను యూరోపియన్ మార్కెట్‌కు కనెక్ట్ చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు క్రిస్టెల్లా మాట్లాడుతూ.. ఏపీలో కీలక రంగాల్లో స్విస్ కంపెనీల పెట్టుబడులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని చెప్పారు. ఎన్విజన్ సీఈవో లీ జంగ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. 2030 నాటికి గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాలన్నారు. ఏడున్నర లక్షల మంది యువతకు ఉద్యోగా వకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఏపీ పూర్తి అనుకూలమని చెప్పారు. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించాలని చెప్పారు. ప్రతిభావంతుల కోసం శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాపులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్విజన్ సీఈవో లీ జంగ్ మాట్లాడుతూ.. ఏపీ విజ్ఞప్తిపై డైరెక్టర్ల బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# విశాఖ సెంటిమెంటును కాపాడేందుకే ప్యాకేజీ

**ఆర్థిక ప్యాకేజీతో తప్పిని ప్రైవేటీకరణ ముప్పు**
**కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరణ**



**భీమవరం, (నినాదం):**
విశాఖ సెటిమెంటును కాపాడుతూ...నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ఇచ్చిందని కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.10,300 కోట్లు క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించామన్నారు. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి, ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించిందని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసవర్మ మాట్లాడారు. 'ఏపీ చరిత్రలో పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజ్ ఇది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించే అవకాశం కలిగినందుకు ఆంధ్రుడిగా గర్విస్తున్నా. దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే ప్రధాని మోదీ లక్ష్యం. ప్రస్తుతం నవంబర్, డిసెంబర్ జీతాలే రూ.230 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. అతి త్వరలో స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లిస్తాం. ప్రైవేటీకరణ ప్రకటించాక కూడా వెనక్కు తగ్గి, భారీగా ప్యాకేజీ ప్రకటిస్తే ఇంకా కొందరు దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్ఎలాంట్‌కు మరో భారీ ప్యాకేజీ కూడా ఇస్తామని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి ప్రకటించారు. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ కాదు. సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం చేయడం జరగదు. నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చాక అప్పగించమని సెయిల్ చెప్పింది. ఈ నెలాఖరులోగా ముడిసరకు తీసుకొచ్చి, ఉత్పత్తి ప్రారంభిస్తాం. ఆగస్ట్ నెలాఖరుకి పూర్తి సామర్థ్యం పెంచి స్టీల్ ఎ÷-లాంట్‌ను నష్టాల బాటలోంచి లాభాల్లోకి తీసుకొస్తాం. సొంత గనులు లేకపోయినా వైజాగ్ స్టీల్ లాభాల్లో నడిచిన రోజులు ఉన్నాయి. దేశంలోని జిందాల్, జేఎస్‌డబ్ల్యూ వంటి ఎ÷-లాంట్‌లకూ సొంత గనులు లేవు.. అయినా లాభాల్లో ఉన్నాయి. సొంత గనులు ఉంటే నష్టాలు రావనేది వాస్తవం కాదని శ్రీనివాసవర్మ అన్నారు.


# అమరావతి ఇంటి స్థలాన్ని పరిశీలించిన నారా భువనేశ్వరి



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు రాజధానిలోని వెలగపూడిలో 25 వేల చదరపు గజాల ఇంటి స్థలాన్ని కొనుగోలు చేశారు కొనుగోలు చేసిన ఇంటిస్థలాన్ని చూసేందుకు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి వచ్చారు. అక్కడ ఉన్న వారితో పనులు ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఆ స్థలంలో చంద్రబాబు కుటుంబ సభ్యులు భూ సార పరీక్షలు చేయించారు. ఆ స్థలంలో గృహం, భద్రత సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్, లాన్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఒకే కుటుంబంలోని ముగ్గురుసభ్యుల నుంచి సీఎం చంద్రబాబు కుటుంబం ఆ స్థలాన్ని కొనుగోలు చేశారు. చంద్రబాబు కొనుగోలు చేసిన స్థలానికి నాలుగు వైపులా రోడ్లు, రాజధాని లోని E6 రోడ్డుకు ఆనుకుని ఈ స్థలం ఉంది. కీలకమైన భవనాలు గెజిటెడ్ అధికారులు, NGO నివాస సముదాయాలు, న్యాయ మూర్తుల బంగ్లాలు, తాత్కాలిక హైకోర్ట్, విట్, గవర్నమెంట్ కాంప్లెక్స్‌కు దగ్గరలో రెండు కిలోమీటర్లు దూరంలో ఈ స్థలం ఉంది. సీఎం చంద్రబాబు ఇంటి కోసం మొత్తం 5 ఎకరాలు కొనుగోలు చేశారు. కాగా.. సీఎం చంద్రబాబు ప్రస్తుతం కృష్ణా నది ఒడ్డున ఉండవల్లి కరకట్ట మార్గంలోని లింగమనేనికి చెందిన గెస్ట్‌హౌస్‌లోనే ఉంటున్నారు. గత పదేళ్లుగా చంద్రబాబు ఈ నివాసంలోనే ఉంటు న్నారు. అమరావతి నిర్మాణం కొలిక్కి వచ్చాక సొంతిల్లు నిర్మించుకుంటానని గతంలో చంద్రబాబు చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా భూమిని కొనుగోలు చేశారు. చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో కూడా సొంత ఇంటిని నిర్మిస్తున్నారు. ఆ ఇంటి పనులను వేగంగా పూర్తి చేసే పనిలో ఉన్నారు. త్వరలోనే ఈ ఇంటి నిర్మాణం పూర్తి చేయనున్నారు. ఇప్పుడు అమరావతిలో కూడా చంద్రబాబు ఇంటి నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చేశారు. సీఎం చంద్రబాబు అధిక సమయం అమరావతిలోనే ఉంటున్నారు. చంద్రబాబుకు అమరావతిలో శాశ్వత నివాసం లేదని వైఎస్సార్‌సీపీ నుంచి కూడా విమర్శలు వస్తున్నాయి. అందుకే రాజధానిలో సొంతంగా ఇంటి నిర్మాణం చేసే పనిలో సీఎం చంద్రబాబు ఉన్నారు.

# అమృతత్వాన్ని సంతరించుకున్న జీవనదులు

- మహాద్భుతంగా సాగుతున్న కుంభమేళ
- రాత్రివేళల్లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా కుంభప్రాంత
- పుణ్యతిథుల్లో హాజరుకానున్న రాష్ట్రపతి, ప్రధాని తదితరులు



**ప్రయాగ్‌రాజ్, (నినాదం):**
దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రవహిస్తున్న ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకుంటాయి. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. ఈ నదుల్లో స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని పురణాలు చెబుతున్నాయి. మన పూర్వీకులు కూడా ఇదే చెప్పేవారు. అందుకే నదుల్లో ఆయా సమయాల్లో పుణ్యస్నానాలు చేస్తుంటారు. ఇప్పుడు కుంభమేళాలో కూడా నదీస్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతున్నారు. మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు అద్భుతంగా సాక్షాత్కరిస్తున్నాయి. రాత్రివేళల్లో మహాకుంభ మేళా దీపకాంతులతో అందంగా ముస్తాభైన నవ వధువులా కనిపిస్తోంది. మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వేదికగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మతల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు. క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు- రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి. హరిద్వార్‌లోని గంగ, ఉజ్జయినిలోని శిప్రా, నాసిక్‌లోని గోదావరి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో అమృత చుక్కలు పడ్డాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ కారణంగా ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ప్రముఖులు ప్రయాగ్‌రాజ్‌కు రానున్నారని, దీనితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కూడా ఇక్కడే జరగనుందని యూపీ సీఎం యోగి వివరాలు వెల్లడించారు. అలాగే, జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా ..ప్రముఖుల రాక పెరుగనుంది. జనవరి 27న జరిగే మహా కుంభమేళలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ్‌రాజ్‌ని సందర్శిస్తారు ఫిబ్రవరి 1న జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నారు. జనవరి 27న హోంమంత్రి అమిత్ షా తన షెడ్యూల్ ప్రకారం మహాకుంభ్‌లో పాల్గొంటారు. ఆయన సంగమంలో పవిత్ర స్నానం చేయనున్నారు. గంగపూజ నిర్వహించి అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

### సరస్వతీ పవర్ ప్లాంట్ అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు

**అమరావతి, (నినాదం):**
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, పల్నాడు జిల్లా జగన్ కుటుంబానికి సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూములు కేటాయించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 1,516 ఎకరాల భూముల్లో అటవీ, ప్రభుత్వ భూములు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయి. చెన్నయపాలెం, వేమవరం, పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో మొత్తం 1,250 ఎకరాలు రైతుల నుంచి సరస్వతీ పవర్ ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసింది. అయితే, అప్పటి నుంచి ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని స్థానికులు ఆరోపించారు. ఇదే భూముల్లో అటవీ శాఖ భూములు కూడా ఉన్నాయన్న వివాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పర్యటించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం సదరు భూముల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టింది. గత నవంబరులో అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన వ్యవహారంపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగానే వేమవరం, పిన్నెల్లి గ్రామాల్లో 24.84 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములు రద్దు కోరుతూ నివేదిక ఇవ్వడంతో సరస్వతి పవర్ ప్లాంట్స్ భూమిలోని అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.

## ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా?

**అమరావతి, (నినాదం):**
:ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.

### తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల పంచాయతీ..

## సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం

విభజన చట్టం ప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్‌లను ట్రిబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రిబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రిబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ... సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్స్‌లలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రిబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రిబ్యునల్ రెండు రిఫరెన్స్‌లనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్నిసుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఏపీ న్యాయవాదులు కోరారు. ఏపీ ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది.

### వారు నియమావళి దాటి

## మాట్లాడుతున్నారు...

### పల్లా శ్రీనివాస్‌రావు షాకింగ్ కామెంట్స్



**అమరావతి, (నినాదం):** మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకను ఏపీ టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. లోకేష్ జన్మదిన వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. లోకేష్ జన్మ దినం సందర్భంగా ఎల్లో సింహం పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వం కోటిమందికి చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. టీడీపీ ప్రధాన కార్యదర్శి పదవి లోకేష్ చేపట్టిన తర్వాత కార్యకర్తలకు మరింత ధైర్యం వచ్చిందని తెలిపారు. యువగళం ద్వారా లోకేష్ తన నాయకత్వ ప్రతిభను చాటుకున్నారని పల్లా శ్రీనివాస్‌రావు ఉద్ఘాటించారు. ఏపీలో ఐదేళ్లలో విద్వేష పాలన కొనసాగిందని విమర్శించారు. ఏ ఒక్కరూ కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదని అన్నారు. యవగళం పాదయాత్ర సమయంల్లో స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. లోకేష్ హామీ మేరకు కూటమి నేతలంతా కలిసి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ ప్యాకేజీ తీసుకువచ్చారని చెప్పారు. వైసీపీ హయాంలో కొన ఊపిరితో స్టీల్ ప్లాంట్ కొట్టుమిట్టాడిందని చెప్పారు. కొన ఊపిరితో ఉన్న స్టీల్ ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వ ప్యాకేజీ ఎంతగానో ఉపయోగ పడుతుందని పల్లా శ్రీనివాస్‌రావు స్పష్టం చేశారు.టీడీపీ కార్యకర్తలకు బ్రాండ్ అంబాసిడర్‌గా లోకేష్ ఉన్నారని చెప్పారు. 15 సెకండ్లలో ఒక మెంబర్ షిప్ చేయగలుగుతున్నామని ప్రకటించారు. డిప్యూటీ సీఎం పదవికి టీడీపీలో ఒక నియమావళి ఉందన్నారు. కొంత మంది నియమావళి దాటి మాట్లాడుతున్నారని చెప్పారు. వైసీపీ నేతలు కూటమిలో ఉన్న మూడు పార్టీలను విడదీయాలని కాలకేయులులాగా చూస్తున్నారని ఆక్షేపించారు. కూటమి నేతలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని పల్లా శ్రీనివాస్‌రావు సూచించారు.

## శ్మశానానికి తరలిద్దామనేలోగా..

శ్రీకాకుళం: ఆయన చికిత్సకు స్పందించడం లేదు.. ఇక బ్రతకడం కష్టమే అన్నారు వైద్యులు.. ఇక ఆ 85 ఏళ్ల వృద్ధుడు చనిపోయాడనుకుని కుటుంబ సభ్యులు అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. తీర శ్మశానానికి తరలిద్దామనేలోగా ఆ వృద్ధుడు ఒక్కసారిగా లేచి కూర్చుడంతో అందరు షాక్ అయ్యారు. ఈ ఆశ్చర్యకరమైన సంఘటన శ్రీకాకుళం జిల్లాలో చోటుచేసుకుంది.
సీతంపేట గ్రామానికి చెందిన ధర్మవరపు అప్పారావు అనే వృద్ధుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో కుటుంబసభ్యులు ఆయనను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పారావును పరీక్షించిన వైద్యులు చికిత్సకు ఆయన శరీరం స్పందించట్లేదని, ఆయన బ్రతకడం కష్టమని కాసేపట్లో చనిపోతాడని ధ్రువీకరించారు. ఇక చేసేదేమీ లేక కుటుంబసభ్యులు అతడిని తీసుకుని గ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలోనే ప్రాణం పోయిందనుకుని దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేయాలని వారి బంధువులకు సమాచారం ఇచ్చారు.అంబులెన్సు ఇంటివద్దకు చేరుకోగానే అప్పారావును చూసి అందరు భోరున ఏడుస్తూ ఉన్నారు. ఇక అతడిని శ్మశానానికి తరలిద్దామనేలోగా ఆ వృద్ధుడు ఉన్నట్టుండి కళ్లు తెరిచి, కాళ్లు కదిలించాడు. దీంతో వారంతా ఆశ్చర్యపోయి ఆనందించారు.

## 6న ఏపీ కేబినెట్ ..

## ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు

అమరావతి : ఏపీ మంత్రివర్గ సమావేశం ఫిబ్రవరి 6న జరుగుతుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఉదయం 11 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం సర్క్యులర్‌ను జారీ చేసింది.
ఈ సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రంలోగా ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం కోసం పంపాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సమావేశంలో కీలక అంశాలను చర్చించి ఆమోదం తెలుపనున్నారు. పంచాయతీల్లో ఈ గవర్నెన్స్ అమలు తదితర అంశాలను చర్చించే అవకాశముంది.కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీజీ భరత్, ఉన్నతాధికారులు దావోస్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకొచ్చేందుకు గాను దావోస్‌లో జరిగిన ప్రముఖ పారిశ్రామికవేత్తలను, ప్రముఖులను కలిశారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగియనుంది. చంద్రబాబు బృందం అక్కడి నుంచి బయలు దేరి అర్ధరాత్రి ఢిల్లీకి, శుక్రవారం ఏపీకి చేరుకోనున్నారు.

**CHANGE OF NAME**

I, SHAIK MEHARAJ PASHA, R/o: H.No.25-6-79/5, VijayaNagar Colony, Kazipet, Hanumakonda Dist - 506003, T.S. have changed my minor daughter name from **TEHREEM** (Old Name) to **TAHIYA** (New Name), D/o. SHAIK MEHARAJ PASHA for all future purposes.

IN THE COURT OF THE HON-'BLE PRL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT: AT:L.B.NAGAR

O.S. NO. 770 OF 2024

Between:
Mr. Vanam Kailasam & others ...Plaintiffs
AND
The Thasildhar, Hayathnagar&others ... Defendants
To
All Concerned ...Defendant No.2

NOTICE

Please take notice that the Plaintiffs herein have filed the above suit against the Defendants for declaration to declare the Plaintiffs are the absolute owners and possessors of Suit Schedule properties being the legal heirs of deceased Late Mrs. Vanam Nagamani, W/o. Vanagam Kailasam, who was the absolute owner and possessor of the below mentioned Schedule properties. The above case is posted to on 04-02-2025 for any objection. Therefore the general public are hereby informed that if anybody having objections, you may appear before the Hon'ble III Addl. Senior Civil Judge, R.R. District, at L.B.Nagar on 04-02-2025 at 10:30 A.M. either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.

SCHEDULE "A" PROPERTY

All that piece and parcel of House bearing No. 7-112/40N, Plot No. 16,in Sy. No. 68, admeasuring 300 Sq. Yards or 250.83 Sq. Mtrs., situated at Mansoorabad Village, Hayathnagar Taluq, Ranga Reddy District, and bounded by: N: Neighbours' House, S: 25' Wide Road, E : Neighbours' Property, W : Plot No. 138

SCHEDULE "B" PROPERTY

All that piece and parcel of land bearing PNN admeasuring 322 Sq. Yards Darc69.2 Sq. mtrs., in Survey No. 176 No29, Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under L.B.Nagar Municipality, HYDERABAD EAST and bounded by: Registration Sub-District, N : S. No. 178, E: Plot No. 3, S: 20' wide Road, W: S.No. 179

//BY ORDER OF THE HON'B LE COURT//
M/s.P. ANASUYA,
Advocate,
H.No. 4-9-55/2, Pragathi Nagar Colony, Opp: Road No.8, Kuntloor Road, Hayathnagar, R.R.District
Cell No. 9701806854

# అంబేద్కర్‌ను అవమానించింది కాంగ్రెస్ పార్టీనే

**నూతనంగా ఎన్నుకున్న మండల అధ్యక్షులు కౌన్సిల్ సభ్యులు బూత్ అధ్యక్షులను సన్మానించిన ఎంపీ**



**చేవెళ్ల జనవరి 23(నినాదం న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో చేవెళ్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నుకోబడిన మండల అధ్యక్షులు, కౌన్సిల్ సభ్యులు, బూత్ అధ్యక్షులకు అభినందన సన్మాన కార్యక్రమాన్ని కెజీఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... దేశంలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందన్నారు. మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలితాలే బిజెపి పార్టీని గెలిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల విజయం బూత్ అధ్యక్షులపైనే ఆధారపడి ఉందని అన్నారు. బూత్ అధ్యక్షులు బిజెపి పార్టీకి మూల స్తంభాలని అన్నారు. దేశంలో రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నాడని రాజ్యాంగాన్ని పట్టుకుని తిరుగోద్దని రాజ్యాంగాన్ని పాటించాలని సూచించారు. రానున్న ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రెండు మూడు సీట్ల కోసం పోటీ చేస్తుందన్నారు. బిజెపి పార్టీ అంటే అంబేద్కర్ కు వ్యతిరేకంగా ఉండే పార్టీ అని ప్రతిపక్షాలు అనడం బెద్దూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానించిందని గుర్తు చేశారు. మోడీ అంబేద్కర్ నివసించిన ప్రాంతాలను అభివృద్ధి చేశారని తెలిపారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన నేతలు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఇప్పుడున్న నేత రాష్ట్రంలో ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉన్నారన్నారు. తెలంగాణకు బిజెపి పార్టీ దిక్కు అని అన్నారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి కార్యకర్తలు పోటీ చేయాలన్నారు. మండల కేంద్రంలో బూత్ అధ్యక్షులు సైనికులుగా పనిచేయాలని ఎంపీ సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులను కౌన్సిల్ సభ్యులను బూత్ అధ్యక్షులను ఎంపీ మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి శాలులతో సన్మానించారు. బిజెపి పార్టీ మరింత బలో పేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల పార్టీ మండల అధ్యక్షులు అత్తేలి అనంతరెడ్డి షాబాద్ అధ్యక్షులు, మణయ్య, మొయినాబాద్ అధ్యక్షులు శ్రీకాంత్, నవపేట్ చంద్రకాంత్, శంకర్పల్లి, లీలావతి, దయాకర్ రెడ్డి శంకర్పల్లి మున్సిపాలిటీ, నాయకులు కొండా రాందేవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బీర్ల నర్సింహ, వెంకట్ రెడ్డి, పాండు రంగారెడ్డి, డా.వైభవ్ రెడ్డి, గణేష్, సామ మాణిక్య రెడ్డి, శర్వలింగం, మిట్ట వెంకట రంగారెడ్డి, వాసు దేవ్ కన్నా , కృష్ణ, శ్రీనివాస్, మధుసుదన్ రెడ్డి,సతీష్ రెడ్డి, జయసింహ రెడ్డి, శేఖర్ రెడ్డి, మచెందర్ రెడ్డి, షేరి బాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఐదు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో పాల్గొన్న డిజిపి, జిల్లా ఎస్పీ

**కొడంగల్, నినాదం:**



బొంరాస్ పేట్, దుద్యాల మండలాల్లో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలలో గురువారం రాష్ట్ర మల్టీ జోన్ -2 ఐజి వి.సత్య నారాయణ, జిల్లా ఎస్పీ కె.నారా యణ రెడ్డి దుద్యాల మండలంలోని హకీంపేట్ గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజలు సామరస్యంగా పాల్గొని తమ దరఖాస్తులు అధికారులకు సమర్పించుకో వాలన్నారు. అర్హులైన అందరికీ సంక్షేమ ఫలితాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం తుంకిమెట్ల గ్రామంలో జరిగిన గ్రామ సభలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పరిగి డిఎస్పీ, కొడంగల్ సిఐ, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడికి రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్



**కొడంగల్, నినాదం:** కొడంగల్ మండలం లోని ఐనన్ పల్లి గ్రామానికి చెందిన రాము అనే యువకుడు అనారోగ్యంతో చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ లోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. చికిత్స కోసం వైద్యులు వివిధ పరీక్షలు నిర్వహించగా రాము శరీరంలో సరిపడా రక్తం లేదని చికిత్స చేయడానికి సరిపోదని, రక్తం ఎక్కించాలని వైద్యులు తెలపగా, పేషెంట్ కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ నిర్వాహకులు కాగితాల మధును ఆశ్రయించారు. మధు తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా పేషెంట్ కు రక్త దానం చేసి ఆపత్కాలంలో ఆసరగా నిలిచారు. ఈసందర్భంగా రాము కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

# దశలవారీగా గ్రామాల అభివృద్ధి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్యా నాయక్**

**మహేశ్వరం, జనవరి 23 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో దశలవారీగా గ్రామాల తండా అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్యా నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని అర్హులందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇళ్ల, రాష్ట్రంలో చాలా ఏండ్ల నుంచి రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ప్రజలు ఆందోళన ఉన్నారని రాష్ట్రంలో పథకాలను పథకాలకు లబ్దదారుల ఎంపిక నిరంతరంగా ఉంటుందని తెలిపారు.

గత పాలనలో వందల ఎకరా లున్న భూస్వాముల ఖాతల్లో డబ్బులు వేశారనీ, రెక్కల కష్టాలన్నీ నమ్ముకున్న కూలీలు, కౌలు రైతులకు ఎలాంటి సాయం అందలేదని వివరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు.

## సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య**



**కొడంగల్, నినాదం:** సంగారెడ్డి పట్టణంలో జనవరి 25-28 వరకు జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చెయ్యాలని కొడంగల్ పట్టణంలో సిపిఎం కొడంగల్ ఏరియా కమిటి ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాన్ని ఆపార్టీ నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ... ఉద్యమాల. పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక సిపిఎం అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ప్రజలు సమస్యల్లో కొట్టు మిడుతున్న అక్కడ, అ ప్రజల పక్షాన నికార్సైన పోరుకెరటం, ప్రజకోసం పాటుపడే సిపిఎం రాష్ట్ర మహాసభ సందర్భంగా మొదటి రోజు జనవరి 25 నిర్వహించే బహిరంగా సభను జయప్రదం చెయ్యాలని ప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం నాయకులు రాజు, మల్లయ్య, అనంతయ్య, పాల్గొన్నారు.

## ఈనెల 26న వికారాబాద్‌కు మందాకృష్ణ మాదిగ రాక

**కొడంగల్ నినాదం:**

ఈనెల26న వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఎంఆర్పిఎస్ సమావేశానికి ఆ సంఘం వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారనీ ఆసంఘం బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు చెవిటి విజయ్ కుమార్ అన్నారు. కావున మండలం లోని మాదిగ సోదరులు, ఎంఆర్పిఎస్ సంఘం సభ్యులు నాయకులు అధిక సంఖ్యలో బయలు దేరాలని పిలుపునిచ్చారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**మహేశ్వరం, జనవరి 23 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని పలు మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దేవరీ శాంతమ్మ, కుమ్మరి లక్ష్మయ్య మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం సిద్ది గారి శివ దశదినకర్మ కార్యంలో పాల్గొన్నారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేలు చొప్పున మూడు కుటుంబాలకు అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సిద్ధిగారి శివ కుటుంబానికి 30వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం రావిచెడు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య హార్ట్ ఎటాక్ తో మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి



నివాళులర్పించారు అనంతరం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఎంపీటీసీ కుమార్ రైతు సమితి అధ్యక్షులు నరసింహ బాలకృష్ణ మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ ఆలీ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు మాజీ వార్డు సభ్యులు గణేష్ నాయకులు అంజి జితేందర్ రెడ్డి రమేష్ పవన్ కృష్ణ శ్రీకాంత్ రమేష్ సురేష్ దాసు వెంకటేష్ శివ యాదయ్య శ్రీశైలం సైదులు టిక్ లాల్ కృష్ణ కుమార్ ఇమ్రాన్ మల్లేష్ శ్రీను రాజా నాయకులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ చేరుకున్న తిగుళ్ల పద్మారావు గౌడ్

**పరామర్శించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**

**హైదరాబాద్, (నినాదం న్యూస్):** డెహ్రాడూన్ పర్యటనలో గుండెపోటుకు గురై చికిత్స పొందిన అనంతరం నగరానికి చేరుకున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తిగుళ్ల పద్మారావు గౌడ్ గారిని వారి స్వగృహంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి పరామర్శించడం జరిగింది, పద్మారావు గౌడ్ ఆకాశమితంగా అస్వస్థకు గురైన తీరును అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించి విశ్రాంతి తీసుకుని త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## చెప్యాల ప్రభాకర్ సంతాప సభ హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం

**భీమదేవరపల్లి జనవరి 23 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బహుజన ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ సంతాప సభకు ఎమ్మెల్సీ కోదండరాం



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ చెప్యాలా ప్రభాకర్ 56 ఏళ్ల వయసులో చనిపోవడం బాధాకరం అన్నారు. ఆయన ఉద్యమ వారసత్వాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలని అన్నారు. ఆయన రాజకీయ జీవితంలోని సంఘ టనలు సేకరించి ఒక పుస్తకం తీసుకురావాలని అన్నారు. ఆయన జన్మ దిన సందర్భంగా ఓ కమిటీ వేసి కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం ఒక వేదిక ఏర్పాటు చేసి లెక్చర్స్ ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ మార పల్లి సుధీర్ కుమార్, బివిదేవరపల్లి మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు హుస్నాబాద్ ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి, ద్యాగల సారయ్య, మాట్ల వెంకట స్వామి, రేణిగుంట్ల బిక్షపతి, దళిత బహుజన నాయకులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటంలో బ్రిటిషర్లను వణికించిన నేతాజీ

**డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధులు, అజాద్ హింద్ ఫౌజ్ స్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా, తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి తో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ స్వతంత్రం కోసం అహింస విధానంలోనే కాదు సాయుధ పోరాటం ద్వారా పోరాడి బ్రిటీషర్లను తరిమి కొట్టవచ్చని పిలుపునిచ్చి.... ఆచరణలో పెట్టిన మహోన్నత యోధుడు, ఆజాద్ హిందూ ఫౌజ్ ను స్థాపించి దేశానికి స్వతంత్రయం తీసుకురావడంలో కీలకపాత్ర వహించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda
పిబిబి బంజారాహిల్స్ బ్రాంచ్
8-2-596/5, రోడ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
ఫోన్ నెం. 040-23421643, ఇ-మెయిల్: pbbhyd@bankofbaroda.com

సవరణ

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా రుణగ్రహీత: శ్రీమతి మల్లెల సాయి ప్రసన్నకు సంబంధించి బకాయి మొత్తం రూ. 1,42,000/- లుగా తేదీ: 08.01.2025 న నినాదం (తెలుగు దినపత్రిక) & ది సౌత్ ఇండియన్ టైమ్స్ (ఆంగ్ల దినపత్రిక) పత్రికలలో ప్రచురించడమైనది. ఈ నోటీసుకు సంబంధించి బకాయి మొత్తం రూ. 1,42,000/- లుకు బదులుగా రూ. 14,94,703.17గా చదువుకోవలెను. ఇతర వివరములన్నియు యధాతథముగా చదువుకొనవలెను.

తేది: 23.01.2025,
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



**చేవెళ్ల జనవరి 23(నినాదం న్యూస్):** చేవెళ్ల మండలకేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య డిగ్రీ,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీ శేఖర్, డైరెక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ. క్రీడలు మానసికోల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదపడతాయ న్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించాలని తెలిపారు. క్రమశిక్షణతో చదువుకుంటే విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సులువుగా భేదించవచ్చన్నారు. అనంతరం కళాశాల కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. క్రీడా పోటీలు నాలుగురోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లు మనోహర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమిరెడ్డి కారమ్, విజయ్ ఆజాద్‌లకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలి

**బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు**



**మల్లాపూర్ జనవరి 23 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్ష పదవి మార్పు చేస్తున్నారని నడుస్తున్న ఊహాగానాల నేపథ్యంలో కోరుట్ల నియోజవర్గం నుండి కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ ఆజాదుల కు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు మాట్లాడుతూ మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, జ్యోతక్కల తనయులు, విద్యావంతులు, పార్టీ విధేయులు, అన్ని విధాల అర్హతలున్న కొమిరెడ్డి కరంచంద్ లేదా విజయ్ ఆజాద్ కు ఇవ్వాలని తెలిపారు. కొమిరెడ్డి రాములు జ్యోతక్కలు వారి సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్ పార్టీకి అంకితం చేశారని కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీని బలోపేతం చేశారని వారు చేసిన సేవలను ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పరిగణలోకి తీసుకొని వారి తనయులు కొమిరెడ్డి కరంచంద్ లేదా విజయ్ ఆజాద్ లకు జగిత్యాల జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల్ మాజీ అధ్యక్షులు జావిడి రాజారెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు కొత్తూరి మారుతి, ఆకుతోట లోకేష్, ఎర్ర సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల శ్రీనివాస్, పుప్పాల వినోద్ పటేల్, కుక్కదూగా సాయి, నూతిపెల్లి ధర్మరాజు, దాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

बैंक ऑफ़ इंडिया / Bank of India BOI
ఖైరతాబాద్ బ్రాంచ్
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి.గార్డ్స్, మాసబ్‌ట్యాంక్, హైదరాబాద్-500004. ఫోన్: 040-2332 3923, 2332 3924.

డిమాండ్ నోటీస్

02.01.2025 తేది గల 13/2 నోటీస్ 17-01-2025న తిరిగి వచ్చినది. కావున ప్రతికా ప్రచురణ ద్వారా తెలియజేస్తున్నాము.

1) శ్రీమతి స్వాగత్ శ్యామ్ బస్నిక్ వి ఐ ఎం - 5 6 8, సాయిశ్రీ విహార్, చంద్రశేఖర్‌పూర్, భువనేశ్వర్, ఖుర్దా. ఒడిశా, భారతదేశం-751021. మొబైల్- 9437070539
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసినారు. వాటి మొత్తం కలుపుకొని రూ.44,68,000/-. మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మేము దిగువ ఇచ్చినాము మరియు ఈ నోటీసు తేది నాటికి రావల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావల్సిన బకాయి మొత్తం రూ. |
|---|---|---|
| (a) Home Loan (860975110000409) | Rs.44.68,000.00 | రూ.40,12,198.32 + సాలుకు 9.00% వంతున 02.01.2025 నుండి వర్తింపుతో వడ్డీ + నెలవారీ వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా. |

2. బ్యాంక్‌చే మంజూరు చేయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/ సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/ అస్సెట్స్ వివరాలు).
శ్రీ స్వాగత్ శ్యామ్ బస్నిక్ పేరున ఉండి అవిభాజ్య వాటా మరియు అందులోని కామన్ ఏరియాలతో కలుపుకొని గ్రౌండ్ ఫ్లోర్/మొదటి అంతస్తుతో 1 కార్ పార్కింగ్‌స్పేస్‌తో అపార్ట్‌మెంట్‌లోని సూపర్ బిల్ట్‌అప్ ఏరియాకు సమాంతరముగా అవిభాజ్య వాటా మరియు ఎస్‌బిఎ యొక్క 980 చ.అ.ల విస్తీర్ణము శేరిలింగంపల్లి మున్సిపల్ కౌన్సిల్ మరియు సైబరాబాద్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, నానక్‌రామ్‌గూడ గ్రామం సర్వే నెం.లు 126,127,130,131,132 మరియు 133లలోని 11 ఎకరాలు 15 గుంటల విస్తీర్ణము గల షెడ్యూల్ ఎ ఆస్తిలో ఉన్న మంత్రి సెలెస్టిలోని బ్లాక్ నెం.సిలో 18వ అంతస్తులో అపార్ట్‌మెంట్ నెం. 1806 గల అపార్ట్‌మెంట్ యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు:
సైట్ సరిహద్దులు: ఉత్తరం: ప్రతిపాదిత 45 మీ.ల రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి (సర్వే నెం.లు 130 6115/1), తూర్పు: పొరుగువారి భూమి (సర్వే నెం.లు 123,124 8125, పడమర: 36 మీ.ల రోడ్డు. అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్.
3. సదరు క్రెడిట్ సదుపాయల క్రింద బ్యాంక్‌కు మీ బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావున మేము రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాలను అనుసరించి **01.01.2025** నుండి వర్తింపు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినాము.
4. పై కారణాల దృష్ట్యా పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల కాల వ్యవధిలోగా మీరు తిరిగి చెల్లించేంతవరకు **రూ.40,12.198.32** మరియు సాలుకు 9.00% వంతున తదుపరి వడ్డీ + 02.01.2025 నుండి వర్తింపుతో నెలవారీ వాయిదాలతో చక్రవడ్డీ చొప్పున 2.00% అపరాధ వడ్డీ మరియు అన్ని వ్యయాలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా వెచ్చించిన **గృహ రుణ ఖాతా (860975110000558)**లోని ఖర్చులతో బ్యాంక్‌కు చెల్లించుట ద్వారా మీ పూర్తి రుణబకాయిలను విడిపించుకోగలరని మిమ్ములను కోరుతూ మేము ఈ నోటీసును జారీ చేయడమైనది. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 క్రింద బ్యాంక్‌కు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మీ నష్టపూచీ మరియు వ్యయప్రయాసాల మేరకు పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై మేము ముందుకు సాగెదము.
5. బ్యాంక్‌కు రావల్సిన పూర్తి బకాయి మొత్తములను మరియు చెల్లింపు వరకు బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు, వర్తించు వడ్డీతో పైన తెలిపిన విధంగా మీ పూర్తి బకాయిలను చెల్లించి, పైన తెలిపిన కాల వ్యవధిలోగా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోగలరని మేము మిమ్ములను కోరుతున్నాము. SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తుల లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకము ద్వారా బదిలీ కొరకు ప్రైవేట్ ఒప్పందము లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరుట లేదా బహిరంగ వేలము కొరకు నోటిసు ప్రచురణ తేది వరకు మాత్రమే సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు మీకు కలదని గమనించగలరు.
6. పైన తెలిపిన అధికారములను వినియోగించుకొనుట నుండి రాబడిన మొత్తాలు ప్రథమముగా మాచే వెచ్చించిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు/లేదా అనుషంగిక ఖర్చుల చెల్లింపు క్రింద వర్తించబడును మరియు ద్వితీయంగా పైన తెలిపిన విధంగా బ్యాంక్ బకాయిలు మరియు ఈ నోటీసు తేది నుండి వాస్తవంగా విడిపించుకొను తేది వరకు అంగీకరించిన రేటు వంతున వడ్డీ క్రింద వర్తించబడును మరియు బ్యాంక్ యొక్క పూర్తి బకాయిలు వసూలు చేసుకున్న తరువాత మిగిలిన నగదు ఏదైనా ఉంటే (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంక్‌కు మీ ఇతర బకాయిలలోని ఏదేని క్రింద వాటితో కలుపుకొని) మీకు తిరిగి చెల్లించబడును.
7. సెక్యూర్డ్ ఆస్తులపై సదరు అధికారములను వినియోగించుకున్న సమయములో అమ్మకం రాబడుల నుండి పూర్తి మొత్తం వసూలు కానిచో మీ నుండి మిగిలిన బకాయి మొత్తము మరియు దానిపై అన్ని వ్యయాలు వగైరాతో రాబట్టు కొనుటకు డెట్స్ రికవరీ ట్రిబ్యునల్/కోర్ట్స్ సమక్షములో లీగల్/రికవరీ చర్యలను దాఖలు చేయటం ద్వారా మీ పై మరియు మీ ఇతర ఆస్తులపై ముందుకు సాగు హక్కు మాకు కలదు.
8. పైన తెలిపిన చట్టములోని సబ్-సెక్షన్ (13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్ర రూపములో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తుల పై ఏదేని తాకట్టు కల్పించుట లేదా బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు.
9. పైన తెలిపిన చట్టములోని సెక్షన్ 13 క్రింద అధికారములను వినియోగించుకొనుటకు మరియు ఈ నోటీసు జారీ చేయుటకు దిగువ సంతకందారు బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా ఉన్నారు.
10. బ్యాంక్‌కు లభించు ఏదేని ఇతర హక్కు లేదా పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినదని తెలియజేయాల్సిన అవసరం లేదు.

తేది: 02-1-2025 బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఖైరతాబాద్ బ్రాంచ్

AMBIT Finvest Pragati ke partner
AMBIT FINVEST PRIVATE LIMITED
కార్పొరేట్ కార్యాలయం: కనకియా వాల్ స్ట్రీట్, 5వ అంతస్తు, ఎ 506-510, అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి- 400093

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") లోని నిబంధనల క్రింద.

అంబిత్ ఫిన్వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)ను ఉద్దేశ్యపూర్వకంగా అందుకోనట్లు భావించినారు అందువలన నోటీసును రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి.

| రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|
| 1. ఎస్.కె. తోట ఆటోపార్ట్స్ 2. తోట రాధిక 3. తోట సతీష్ కుమార్ ఎల్ఏఎన్ నెం. HYD000000091245 | 15.01.2025. తేదీ: 13.01.2025 నాటికి రూ. 21,75,285.54/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల ఎనభై ఐదు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే) |

**స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** తెలంగాణ- 500013, హైదరాబాద్, అంబర్‌పేట్, సూపర్ ట్విన్ సిటీస్ హై స్కూల్, వెంకటేశ్వర స్వామి ఆలయం, శంకర్ నగర్ వద్ద ఉన్న 80.77 చ.గ.ల విస్తీర్ణము గల భూమి ఇంటి నెం. 2-3-734/ఎ/2/1. సదరు ఆస్తి సరిహద్దులు: తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: 40 వెడల్పు రోడ్డు, ఉత్తరం: పొరుగువారి ఇల్లులు, దక్షిణం: 10-0 వెడల్పు రోడ్డు.

| రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|
| 1. భువనేశ్వరి ఆర్ఓ వాటర్ ప్లాంట్ 2. ఎం. నగేష్ 3. మ్యాదారి మంజుల ఎల్ఏఎన్ నెం. SNG000000084584 | 15.01.2025. తేదీ: 13.01.2025 నాటికి రూ. 21,66,895.42/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షల అరవై ఆరు వేల ఎనిమిది వందల తొంభై ఐదు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) |

**స్థిరాస్తి/తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:** సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, తెలంగాణ- 502269, టి.ఎస్. 502269, మెదక్ జిల్లా, అల్లాదుర్గ్ మండలం, రాంపూర్ గ్రామం వద్ద ఉన్న మొత్తం 6534.00 చ.అ.లు లేదా 726.00 చ.గ.లు లేదా 607.02 చ.మీ.ల విస్తీర్ణములో 2276.00 చ.అ.లు లేదా 260.00 చ.గ.లు లేదా 217.39 చ.మీ.ల బిల్ట్‌అప్ టిన్ షెడ్ ఏరియా మరియు 4158.00 చ.అ.లు లేదా 462.00 చ.గ.లు లేదా 389.63 చ.మీ.ల విస్తీర్ణము గల ఖాళీ ప్రదేశము మొత్తం 6534.00 చ.అ.లు లేదా 726.00 చ.గ.లు విస్తీర్ణము, సర్వే నెం. 232/ఎ5/1లోని ఇంటి నెం. 3-65 యావదాస్తి. సదరు ఆస్తి సరిహద్దులు: తూర్పు: ఎన్‌హెచ్ రోడ్డు 161, పడమర: ఎం.వెంకమ్మ భూమి, ఉత్తరం: ఎం.వెంకమ్మ భూమి, దక్షిణం: ఎం.వెంకమ్మ భూమి.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) AFPL వారు సెక్యూర్డ్ క్రెడిటార్‌గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు)గా ఉన్న స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరు. ఒక వేళ నిర్ణీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో AFPL సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ఏదేని ఇతర విడిపించుకొను హక్కు ద్వారా మరియు చెల్లింపు చెల్లించుట ద్వారా లేదా అమ్మకం ద్వారా వాటిని బదిలీ చేయుటకు అనర్హులు. AFPL అమ్మకం లేదా బదిలీ చేయు హక్కు అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/లేదా సీలు చేయుటకు అధికారం కలదు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ AMPL వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు AFPL కు హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద AFPL కి లభించు అనిత్యంత ఇతర రెమిడిలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద AFPL వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా డిస్పోజింగ్ నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.

ప్రదేశం: తెలంగాణ సం/- ప్రశాంత్ ఓహల్, అధీకృత అధికారి
తేది: 24.01.2025 అంబిత్ ఫిన్వెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093,
సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్

వేలం సహిత అమ్మకపు ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారు/లు ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP0 111005705 | ఉట్కూర్ గంగాధర్ గౌడ్, ఉట్కూర్ గోదావరి, ఉట్కూర్ గౌతమ్ గౌడ్, ఉట్కూర్ రక్షిత & ఇందూర్ భూషణం | తెలంగాణ, పిన్-503206, నిజామాబాద్, మోస్రా, వర్ని పిఓ, అజీమ్ కిరాణా షాప్ దగ్గర, మోస్రా గ్రామం మరియు మండలంలోని, జి పి నెం. 4-67 గల యావదాస్తి. | 06-12-2024 | 364860 | 839900 & 209975 | 29-01-2025 | 24.02.2025 న మ॥ 3.00గం॥ల వరకు |

వేలం ప్రదేశము: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం. 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, బోయిగల్లి, వీక్లీ బజార్, శివాజీనగర్, నిజామాబాద్-503001.
నియమ నిబంధనలు: (1) వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. (2) విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. (3) విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లెయిములకు హక్కు లేదు. (4) ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. (5) సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏవైనా క్లెయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్కటైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏవైనా చట్టబద్ధ లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥గు॥ వంటి వాటితో కలుపుకొని ఏవైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. (6) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏవైనా బిడ్లను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏవైనా తీసివేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. (7) ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. (8) ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్ముటకు ఆఫర్ కాదని గమనించగలరు.

తేది: 24.01.2025, ప్రదేశము: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున




# బడ్జెట్ ప్రజల ఆకాంక్షలు అందుకునేనా ?

మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఫిబ్రవరి1న బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ మరోమారు సిద్దంగా ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సారి బడ్జెట్ సమావేశాలు ఉంటాయా లేక మరేమైనా అద్భుతాలు ఉంటాయా అన్నది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇన్‌కమ్ ట్యాక్స్, జిఎస్టీ, నిరుద్యోగం, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఓ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యవహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్‌ను ఉద్దరించామన్న ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా..ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ది అటేనే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ది చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రబుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యాసవర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు డూడూ బసవన్నల్లాగా తలూపకుండా సమస్యల పై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్‌లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ది సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ..రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ల పేరుతో ఇంకెంతోకాలం వంచించలేదు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్దంచేయాలి. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ మోతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలకు తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల నుంచి లక్షా 70వేల కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జిఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్టెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

హైదరాబాద్ :

**తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది.**

టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది. ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా.. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

**అమెజాన్ భారీ పెట్టబడి**

పెట్టుబడుల వేటలో దావోస్‌లో సిఎం రేవంత్ బృందం బిజీగా ఉంది. వరుస భేటీలతో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు సాగుతున్నాయి. తాజాగా తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందు కొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్‌సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం జరిగింది. ఈ పెట్టుబడితో రాష్ట్రంలో డేటా సెంటర్లను అమెజాన్ విస్తరించనుంది.

**అవసరమైన భూమిని కేటాయించేందుకు**

రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మరోవైపు ఇన్ఫోసిస్ సీఎఫ్‌వో సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు భేటీ అయ్యారు. పోచారంలో ఐటీ క్యాంపస్ విస్తరణకు ఇన్ఫోసిస్ అంగీకారం తెలిపింది. రూ.750కోట్లతో మొదటి దశ విస్తరణ చేపడతామని ఆ సంస్థ తెలిపింది. దీంతో కొత్తగా 17వేల ఉద్యోగాలు రానున్నట్లు అధికార వర్గాలు వెల్లడిరచాయి. దావోస్ వేదికగా తెలంగాణలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో 300 మెగావాట్ల డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్ ప్రెసిడెంట్ అహుజాతో జరిగిన భేటీలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ ఎంవోయూ చేసుకున్నారు.




**హైదరాబాద్‌లో రూ.4,500 కోట్ల**

పెట్టుబడులకు బ్లాక్‌స్టోన్ ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థ హైదరాబాద్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.అమెరికా సంస్థ ఉర్స్ క్లస్టర్స్ తెలంగాణలో రూ.5 వేల కోట్ల పెట్టుబడికి ఒప్పందం చేసుకుంది. మంత్రి శ్రీధర్ బాబుతో ఉర్స్ క్లస్టర్స్ సీవోవో సతీశ్, సీఆర్వో ఎరిక్ వార్నర్ భేటీ అయ్యారు. ఈ సంస్థ హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు మైత్రా ఎనర్జీ గ్రూప్ ఒప్పందం చేసుకుంది. దావోస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో మైత్రా గ్రూప్ డైరెక్టర్ గిరీశ్ గెల్లి భేటీ అయ్యారు. రూ.7వేల కోట్ల పెట్టుబడికి సంబంధించి మైత్రా గ్రూప్ ఎంవోయూ చేసుకుంది. హైదరాబాద్‌లో 6.9 గిగావాట్ల సోలార్స్ సెల్స్, మాడ్యూల్స్ యూనిట్ ఏర్పాటుకు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. మరో 6.9 గి.వా. సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. మైత్రా ఎనర్జీ ప్రాజెక్టులతో సుమారు 2,500 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది.

# క్యాంపస్‌ను విస్తరించనున్న దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్

**అదనంగా 17వేల ఉద్యోగులు**
**ఫస్ట్ ఫేజ్‌లో రూ. 750 కోట్లతో ఐటీ భవనాలు**

హైదరాబాద్ :

ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌ను విస్తరించనుంది. పోచారంలో ఉన్న ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో ఇన్ఫోసిస్ సీఎఫ్‌ఓ జయేష్ సంగ్రాజ్‌తో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. అనంతరం ప్రకటన విడుదల చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా ఫస్ట్ ఫేజ్‌లో ఇన్ఫోసిస్ సంస్థ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది. వచ్చే రెండు, మూడేళ్లలో ఈ నిర్మాణం పూర్తవుతుంది. ఈ కొత్త సెంటర్ రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఐటీ పర్యావరణ వ్యవస్థకు గణనీయంగా దోహదపడుతుంది. దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచుతుంది. ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవటం కొత్త ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని, ఇప్పుడున్న ఐటీ సమూహాన్ని మరింత బలోపేతం




చేయాలనే ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందని జయేష్ సంగ్రాజ్ అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. అటు, తెలంగాణలో భారీ పెట్టుబడికి దిగ్గజ సంస్థ అమెజాన్ ముందుకొచ్చింది. దావోస్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైకేల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రూ.60 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అమెజాన్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఒప్పందం రాష్ట్ర ప్రభుత్వంతో జరగ్గా.. రాష్ట్రంలో డేటా సెంటర్లను సంస్థ విస్తరించనుంది. వీటికి అవసరమైన భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటికే రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించింది. గతేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అప్పటితో పోలిస్తే ఈసారి మూడిరతలకు మించిన పెట్టుబడులు రావటం విశేషం. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్‌గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామిక వేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 10 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్‌లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో దాదాపు 46 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

# కాంగ్రెస్‌లో ముసలం

**పటాన్‌చెరులో రోడ్డున పడ్డ కాంగ్రెస్ నాయకులు**
**చిచ్చురేపిన మహిపాల్ కామెంట్స్**

హైదరాబాద్ :

**తెలంగాణ కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. పటాన్ చెరు కాంగ్రెస్ నేతలు రోడ్డున పడి కొట్టుకున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఓ వర్గం రోడ్డు ఎక్కి సేవ్ కాంగ్రెస్ అంటూ నినాదాలు అందుకుంది. పాత కొత్త కాంగ్రెస్ నేతల మధ్య పొసగడం లేదని అధినాయక్వం కలుగుజేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.**

పటాన్ చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన కామెంట్స్ కాంగ్రెస్ చిచ్చు పెట్టాయి. ఎప్పటి నుంచో కాంగ్రెస్‌లో ఉన్న నేతలకు వ్యతిరేకంగా విమర్శలు చేయడం ప్రస్తుతం వివాదానికి కారణమైంది. ఆయన కామెంట్స్‌కు వ్యతిరేకంగా ప్రత్యర్థులు ధర్నాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చి తమపై పెత్తనం చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారినప్పటి నుంచి పాత కాంగ్రెస్ నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అనేక రకాలుగా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి అదే స్థాయిలో ఎమ్మెల్యే వర్గం నుంచి కూడా విమర్శలు వచ్చాయి. ఎమ్మెల్యేగా తన పనులకు అడ్డంకిగా మారుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య వివాదం మరింత ముదిరింది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్‌కి అసలు పడటం లేదు. బీఆర్ఎస్‌లో తిరుగాబుట జెండా ఎగరేసి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారినప్పటి నుంచి మహిపాల్ రెడ్డి పెత్తనం ఎక్కువైపోయిందని శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు దుమ్మెత్తి పోస్తున్నారు. వీళ్లకు తోడు నీలం మధు కూడా వంత పాడుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు వేధించారని ఇప్పుడు అదే పంథా సాగిస్తున్నారని మండిపడుతున్నారు.పటాన్ చెరు కాంగ్రెస్‌లో జరుగుతున్న రగడపై అధినాయకత్వం జోక్యం చేసుకోవాలని శ్రీనివాస్, నీలం మధు వర్గీయులు విజ్ఞప్తి చేస్తున్నారు. రోడ్డు ఎక్కిన ఈ ఇద్దరి నేతల అనుచరులు సేవ్ కాంగ్రెస్ – సేవ్ పటాన్ చెరు అంటూ నినాదాలు చేస్తున్నారు.

# అమృతతత్వాన్ని సంతరించుకున్న జీవనదులు

**మహాద్భుతంగా సాగుతున్న కుంభమేళ**
**రాత్రివేళల్లో కళ్లు మిరుమిట్లు గొలిపేలా కుంభప్రాంత**
**పుణ్యతిథుల్లో హాజరుకానున్న రాష్ట్రపతి, ప్రధాని తదితరులు**

ప్రయాగరాజ్ :

దేశంలోని పలు ప్రాంతాల్లో ప్రవహిస్తున్న ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించు కుంటాయి. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. ఈ నదుల్లో స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని పురణాలు చెబుతున్నాయి. మన పూర్వీకులు కూడా ఇదే చెప్పేవారు. అందుకే నదుల్లో ఆయా సమయాల్లో పుణ్యస్నానాలు చేస్తుంటారు. ఇప్పుడు కుంభమేళాలో కూడా నదీస్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతున్నారు. మహా కుంభమేళాకు సంబంధించిన రాత్రిపూట దృశ్యాలు అద్భుతంగా సాక్షాత్కరిస్తున్నాయి. రాత్రివేళల్లో మహాకుంభ మేళా దీపకాంతులతో అందంగా ముస్తాబైన నవ వధువులా కనిపిస్తోంది. మహా కుంభమేళా..ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక..ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో వేదికగా జరుగుతోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు కోట్లాది మంది తరలివస్తున్నారు. జనవరి 13 ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకూ దాదాపు నలభై అయిదు రోజులపాటు జరుగుతుంది. గంగమ్మ తల్లిని మనసారా పూజించడం ఈ వేడుక అసలైన పరమార్థంగా పండితులు చెబుతుంటారు. క్షీరసాగర మథనం సమయంలో ఆ సాగరంలోంచి అమృతభాండం ఉద్భవించింది. ఆ పాత్రకోసం దేవతలు– రాక్షసులు పోరాటం సాగిస్తున్నప్పుడు అందులోంచి నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని నాలుగు నదుల్లో పడ్డాయట. దాంతో ఆ నాలుగు నదులూ అత్యంత పవిత్రతను సంతరించుకున్నాయని పురాణాలు చెబుతున్నాయి. హరిద్వార్‌లోని గంగ, ఉజ్జయినిలోని శిప్రా, నాసిక్‌లోని గోదావరి, ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణీ సంగమంలో అమృత చుక్కలు



పడ్డాయని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతారు. ఈ కారణంగా ఆయా నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృత తత్వాన్ని సంతరించుకున్నాయని చెబుతుంటారు. ఈ సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు బారులు తీరుతుంటారు. బృహస్పతి తన రాశి చక్రాన్ని పూర్తి చేయడానికి 12 సంవత్సరాలు పడుతుంది. గనుక ఆ సమయాన్ని ఆధారంగా చేసుకునే తేదీలను ప్రకటిస్తారు. ఇప్పుడు జరుగుతోంది మహా కుంభ మేళానే. మహా కుంభమేళాలో పాల్గొనేందుకు దేశం నుండి మాత్రమే కాకుండా విదేశాల నుండి కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.

**జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య,**

వసంత పంచమి సందర్భంగా ..ప్రముఖుల రాక పెరుగనుంది. ఈ మేరకు ఫిబ్రవరి 5న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహాకుంభమేళాని సందర్శించే అవకాశం ఉందని సమాచారం. జనవరి 27న జరిగే మహా కుంభమేళలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రయాగ్‌రాజ్‌ని సందర్శిస్తారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా నగరంలో నిర్వహించే పలు ప్రధాన కార్యక్రమాలకు హాజరు కానున్నట్టు తెలిసింది. ఫిబ్రవరి 1న జరిగే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కూడా పాల్గొంటారని భావిస్తున్నారు. జనవరి 27న హోంమంత్రి అమిత్ షా తన షెడ్యూల్ ప్రకారం మహాకుంభ్‌లో పాల్గొంటారు. ఆయన సంగమంలో పవిత్ర స్నానం చేయనున్నారు. గంగపూజ నిర్వహించి అధికారులతో సమావేశం కానున్నారని తెలిసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవం, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా మహాకుంభమేళాకు జనం మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్ రాజ్ ప్రాంతంలో జనసమూహ నిర్వహణ, కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత మెరుగుపరచడపై సీఎం అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ సమయంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు.

# ఎవరు ఔనన్నా కాదన్నా తదుపరి నేత లోకేశే..

- జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ అచ్చన్న ప్రకటన





**విశాఖపట్నం,జనవరి 23 (నినాదం న్యూస్):** ఎవరు వద్దన్నా, కాదన్నా... టీడీపీకి చంద్రబాబు తర్వాత నాయకుడు లోకేష్. ఏ చిన్న పిల్లవాడిని అడిగినా ఈ విషయాన్నే చెబుతాడు... ఇందులో ఏ వివాదం లేదు. ఏ నిర్ణయాలు అయినా కూటమి పెద్దల నిర్ణయం తర్వాతే అమలు చేస్తాం. ఎవరూ వ్యక్తిగతంగా మాట్లాడటం మంచి విధానం కాదు...ఇదీ అందరూ పాటిస్తున్నాం' అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా లోకేష్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తు తున్నాయి. మంత్రి అచ్చెన్నాయుడు లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్‌పై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 2019 ఎన్నికల తర్వాత దుర్మార్గమైన వ్యక్తి రాష్ట్రానికి సీఎం అయ్యారని విమర్శించారు. ఆ సమయంలో టీడీపీ పార్టీ నేతలు, కార్యకర్తలను వైసీపీ నేతలు తీవ్రంగా వేధించారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సమయంలో యువగళం పాదయాత్ర చేసి పార్టీ నేతలకు, కార్యకర్తలకు లోకేష్ ధైర్యాన్ని ఇచ్చారని చెప్పారు. కూటమికి 164 స్థానాలు రావడంలో లోకేష్ ప్రధాన భూమిక పోషించారని ఉద్ఘాటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీకి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. కాగా.. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. లోకేష్‌కు రాజకీయ, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కూడా లోకేష్‌కు పుట్టిన రోజు వేడుకలను వాడవాడలా జరుపుతున్నారు. ఏపీ వ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంలో లోకేష్ బర్త్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరిపారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించారు.

## ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా?



**అమరావతి,జనవరి23(నినాదం న్యూస్):** ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతొ కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.

## అదానీ వ్యవహారంపై చంద్రబాబు మాటలు అతి పెద్ద జోక్

- వైఎస్ షర్మిల




**అమరావతి, జనవరి23(నినాదం న్యూస్):** వైఎస్ జగన్ పాలనలో అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై చంద్రబాబు మాటలు ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్ అని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అభివర్ణించారు. అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, ఇంకా కచ్చిత సమాచారం కావాలని అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లేనని ట్విటర్‌లో ఆరోపించారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారు ? అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని ప్రశ్నించారు. అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని , తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారని ఎందుకు ఆరోపణలు చేశారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువు. అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడయ్యాడని ఎద్దేశా చేశారు. అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రూ.17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ కూడా స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని, అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని గుర్తు చేశారు . అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు తేల్చాల్సిన బాధ్యతను చంద్రబాబు మరిచారని, కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని రంగంలోకి దించకపోవడం అదానీని కాపాడుతున్నారనే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారని, మోడీ డైరెక్షన్ లో విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించాలని వైఎస్ షర్మిల సూచించారు.

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

- అందుకు అనుగుణంగా శరవేగంగా పనులు
- సీఎం చంద్రబాబు లక్ష్యం కూడా అదే
- డయాఫామ్ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల



**పోలవరం, జనవరి 23 (నినాదం న్యూస్):** 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామని, సీఎం చంద్రబాబు కూడా అదే లక్ష్యంతో ఉన్నారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బెంటో నైట్ మిశ్రమం ఎ÷-లాంటుతో పాటు సమీపంలోని ప్రయోగశాలను సందర్శించి ప్యానెల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల నిర్వాసితుల ఖాతాలకు రూ.వెయ్యి కోట్లు జమచేశామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 2వ కట్టరు పని ప్రారంభిస్తుందని.. మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మూడు కట్టర్ల ద్వారా త్వరితగతిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని, నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం చేస్తామని రామానాయుడు అన్నారు. నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో విధ్వంసం జరిగిందని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించినట్లుగానే జనవరిలోనే డయా ఫ్రం వాల్ పనులు మొదలుపెట్టాం.. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు సగం పూర్తవ్వగానే, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు కూడా మొదలుపెడతాం అని ఆయన అన్నారు. గతంలో 18 నెలలు కష్టపడి చంద్రబాబు డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు. జగన్ తుగ్లక్ పాలన ఫలితంగా పోలవరం ప్రాజెక్ట్ మరో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని ఆయన విమర్శించారు. పాత డయా ఫ్రంవాల్ బదులు కొత్త డయా ఫ్రం వాల్ నిర్మాణం వల్ల మరో వెయ్యి కోట్లు అదనపు భారం పడింది. ఏడేళ్ళ క్రితం పోలవరం నిర్వాసితులకు రూ. 800 కోట్లు పరిహారం అందించిన చంద్రబాబే మరలా ఇప్పుడు మరో రూ. 1000 కోట్లు పరిహారం అందించారని వెల్లడించారు. 2019 ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు అదనంగా రూ. 10 లక్షల రూపాయల పరిహారం అందిస్తానని చెప్పి? గెలిచాక జగన్ నిర్వాసితులను మోసం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 12159 కోట్లు తీసుకొచ్చాం అని మంత్రి అన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు నిర్మాణంతో పాటే, సమాంతరంగా పునరావాస కాలనీలు సైతం నిర్మిస్తాం. పోలవరం ప్రాజెక్టు పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, గోదావరి జలాలను ఇటు ఉత్తరాంధ్ర, అంటు రాయలసీమకు తీసుకెళ్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తాం అని స్పష్టం చేశారు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## విశాఖ సెంటిమెంటును కాపాడేందుకే ప్యాకేజీ

- ఆర్థిక ప్యాకేజీతో తప్పిన ప్రైవేటీకరణ ముప్పు
- కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరణ



**భీమవరం,జనవరి 23 (నినాదం న్యూస్):** విశాఖ సెటిమెంటును కాపాడుతూ...నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ఇచ్చిందని కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.10,300 కోట్లు క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించామన్నారు. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి, ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించిందని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసవర్మ మాట్లాడారు. 'ఏపీ చరిత్రలో పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజ్ ఇది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించే అవకాశం కలిగినందుకు ఆంధ్రుడిగా గర్విస్తున్నా. దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే ప్రధాని మోదీ లక్ష్యం. ప్రస్తుతం నవంబర్, డిసెంబర్ జీతాలే రూ.230 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. అతి త్వరలో స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లిస్తాం. ప్రైవేటీకరణ ప్రకటించాక కూడా వెనక్కు తగ్గి, భారీగా ప్యాకేజీ ప్రకటిస్తే ఇంకా కొందరు దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్ఎ÷-లాంట్‌కు మరో భారీ ప్యాకేజీ కూడా ఇస్తామని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి ప్రకటించారు. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ కాదు. సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం చేయడం జరగదు. నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చాక అప్పగించమని సెయిల్ చెప్పింది. ఈ నెలాఖరులోగా ముడిసరకు తీసుకొచ్చి, ఉత్పత్తి ప్రారంభిస్తాం. ఆగస్ట్ నెలాఖరుకి పూర్తి సామర్థ్యం పెంచి స్టీల్ ఎ÷-లాంట్‌ను నష్టాల బాటలోంచి లాభాల్లోకి తీసుకొస్తాం. సొంత గనులు లేకపోయినా వైజాగ్ స్టీల్ లాభాల్లో నడిచిన రోజులు ఉన్నాయి. దేశంలోని జిందాల్, జేఎస్‌డబ్ల్యూ వంటి ఎ÷-లాంట్‌లకూ సొంత గనులు లేవు.. అయినా లాభాల్లో ఉన్నాయి. సొంత గనులు ఉంటే నష్టాలు రావనేది వాస్తవం కాదని శ్రీనివాసవర్మ అన్నారు.

## సరస్వతీ పవర్‌ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ రద్దు



**అమరావతి,జనవరి23 (నినాదం న్యూస్):** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, పల్నాడు జిల్లా జగన్ కుటుంబానికి సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూములు కేటాయించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 1,516 ఎకరాల భూముల్లో అటవీ, ప్రభుత్వ భూములు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయి. చెన్నయపాలెం, వేమవరం, పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో మొత్తం 1,250 ఎకరాలు రైతుల నుంచి సరస్వతీ పవర్ ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసింది. అయితే, అప్పటి నుంచి ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని స్థానికులు ఆరోపించారు. ఇదే భూముల్లో అటవీ శాఖ భూములు కూడా ఉన్నాయన్న వివాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పర్యటించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం సదరు భూముల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టింది. గత నవంబరులో అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన వ్యవహారంపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగానే వేమవరం, పిన్నెల్లి గ్రామాల్లో 24.84 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములు రద్దు కోరుతూ నివేదిక ఇవ్వడంతో సరస్వతి పవర్ ప్లాంట్స్ భూమిలోని అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.

## మహా జాబ్ మేళాను విజయవంతం చేయండి



**మహేశ్వరం, జనవరి 23 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మన్సన్ పల్లిఎక్స్ రోడ్‌లో నేడు జరిగే మహా జాబ్ మేళా ను విజయవంతం చేయాలని మహేశ్వరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్ తెలియజేశారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో మహేశ్వరం మండల కేంద్రంలో ఈ యొక్క మహా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది జాబ్ మేళ లో ఆసక్తి గల్లా యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ 18 వేల జీతాల నుండి మొదలుకొని రూ. 60 వేల వరకు జీతాలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మహేశ్వరం మండలం ప్రజలతో పాటు అనుబంధ గ్రామాలైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజునాయక్ తెలియజేశారు.

## మూడో అంతస్తు నుంచి దూకి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**అనంతపురం, జనవరి23(నినాదం న్యూస్):** ఏపీలోని అనంతపురం జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. చరణ్ అనే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి నారాయణ కళాశాలలో చదువుతున్నాడు. గురువారం కళాశాలలో తరగతులు నడుస్తుండగా, అందరూ చూస్తుండగానే బయటకు వచ్చి మూడవ అంతస్తు రేలింగ్ నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో చనిపోయాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ఆందోళనను నిర్వహించాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కళాశాల ఎదుట బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఏపీ హైకోర్టులో 30కు చేరిన న్యాయమూర్తుల సంఖ్య



**అమరావతి, జనవరి23(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగింది. తాజాగా మరో ఇద్దరు న్యాయమూర్తులను నియమించడంతో ఆ సంఖ్య 28 నుంచి 30కు చేరుకుంది. రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ, డాక్టర్ యడవల్లి లక్ష్మణరావును నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ఆమోద ముద్ర వేశారు. ఈ ఇద్దరు శుక్రవారం అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణం చేసే అవకాశంముంది. రాష్ట్ర హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులకు గాను ప్రస్తుతం 28 మంది పనిచేస్తున్నారు. ఇద్దరి నియమకంతో ఆ సంఖ్య 30కు చేరుకోగా మరో 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. . వీరు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండేళ్ల పాటు అదనపు న్యాయమూర్తులుగా , ఆతరువాత శాశ్వత న్యాయమూర్తులుగా నియమితులవుతారు. న్యాయాధికారుల కోటా నుంచి వీరి పేర్లను సుప్రీంకోర్టు సీజే నేతృత్వంలోని కొలీజియం సిఫారస్ చేస్తూ ఈనెల 11న తీర్మానం చేసింది.

## టీటీడీకి విరాళంగా కియోస్క్ యంత్రం అందజేత



**తిరుపతి, జనవరి23(నినాదం న్యూస్):** తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కియోస్క్ యంత్రాన్ని విరాళంగా అందించింది. క్యూ ఆర్ కోడ్ యంత్రంతో యూపీఐ మోడ్‌లో రూ. లక్ష వరకు భక్తులు విరాళంగా అందజేయవచ్చని అధికారులు వివరించారు. ఇప్పటికే ఎస్‌బీఐ 5 కియోస్క్ యంత్రాలను అందించగా, వాటిని తిరుమల, తిరుపతి, దేవుని కడపలలో టీటీడీ వినియోగిస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణ రెడ్డి, ఎస్‌బీఐ డీజీఎం లేఖా మీనన్, ఆర్ ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 6 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 62,223 మంది భక్తులు దర్శించుకోగా 19,704 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా చెల్లించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.10 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

## రాజమండ్రిలో ప్రైవేటు బస్సు బోల్తా..

- యువతి మృతి, ఐదుగురి పరిస్థితి విషమం



**రాజమండ్రి, జనవరి23(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో ఓ ప్రైవేటు బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఓ యువతి అక్కడికక్కడే మరణించగా, మరో 20 మంది గాయపడ్డారు. కావేలీ ట్రావెల్స్‌కు చెందిన బస్సు 40 మంది ప్రయాణికులతో విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌బకు బయల్దేరింది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత రాజమండ్రి శివార్లలో ఉన్న కాతేరు వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో విశాఖకు చెందిన కోనా మోహన కల్యాణి అనే యువతి ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కాకినాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మొత్తం 20 మంది గాయపడ్డారని, వారిలో 15 మందికి స్వల్పంగా గాయాలవడంతో ప్రథమ చికిత్స తర్వాత తమ స్వస్థలాలకు వెళ్లారని చెప్పారు. మిగిలిన ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వారిలో సీహెచ్ కోటేశ్వరరావు, ధనలక్ష్మి, రేణుకలను కాకినాడ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారని, తేజస్విని, దీక్షతలను కిమ్స్ హాస్పిటల్‌కు తరలించామన్నారు. మృతిచెందిన యువతి హైదరాబాద్‌లో పరీక్ష రాయడానికి వెళ్తున్నదని చెప్పారు. డ్రైవరల్ అలసత్వమే ప్రమాదానికి కారణమని వెల్లడించారు. ప్రమాదం తర్వాత డ్రైవర్, క్లీనర్ పరారయ్యారని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఫిబ్రవరి 6న ఏపీ కేబినెట్..

- ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలు



**అమరావతి, జనవరి23 (నినాదం న్యూస్):** ఏపీ మంత్రివర్గ సమావేశం ఫిబ్రవరి 6న జరుగుతుందని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఉదయం 11 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రంలోగా ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం కోసం పంపాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సమావేశంలో కీలక అంశాలను చర్చించి ఆమోదం తెలుపనున్నారు. పంచాయతీల్లో ఈ గవర్నెన్స్ అమలు తదితర అంశాలను చర్చించే అవకాశముంది. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీజీ భరత్, ఉన్నతాధికారులు దావోస్‌లో పర్యటిస్తున విషయం తెలిసిందే. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకొచ్చేందుకు గాను దావోస్‌లో జరిగిన ప్రముఖ పారిశ్రామికవేత్తలను, ప్రముఖులను కలిశారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగియనుంది. చంద్రబాబు బృందం అక్కడి నుంచి బయలు దేరి అర్ధరాత్రి ఢిల్లీకి, శుక్రవారం ఏపీకి చేరుకోనున్నారు.

# సంక్షేమ పథకాల అమలుపై ఆందోళన వద్దు..

- గ్రామసభలలో చదివిన జాబితా ఫైనల్ కాదు
- గ్రామసభల్లో అందించిన దరఖాస్తులను విచారించాకే తుది జాబితా తయారు
- విద్యుత్ వైర్ల సమస్య పరిష్కారానికి 9 కోట్లు మంజూరు తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి




**ఖమ్మం, జనవరి23(నినాదం న్యూస్):** సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. తిరుమలాయపాలెం మండలం కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, తిప్పారెడ్డిగూడెంలో 15 లక్షలతో, జల్లేపల్లి గ్రామంలో 30 లక్షలతో, హైదర్ సాయిపేట గ్రామంలో 25 లక్షలతో, పడమటితండ గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు, జోగులపాడు గ్రామంలో 35 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, చంద్రుతండ గ్రామంలో 13.30 లక్షలతో, మహమ్మదాపురం గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కేశవపురం గ్రామంలో రాబోయే 5 రోజులలో హైటెన్షన్ విద్యుత్ వైర్లకు సంబంధించి పనులు ప్రారంభమవుతాయని అన్నారు. 4 పథకాల అమలుకు సంబంధించి నిర్వహించిన గ్రామ సభలలో చదివిన జాబితా ఫైనల్ కాదని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే బాధ్యత తనదని అన్నారు. గ్రామ సభ జాబితాలో పేరు లేకపోతే ఆందోళన అవసరం లేదని అన్నారు. జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ ప్రారంభమవుతాయని, ఈ పథకాలకు అర్హుల ఎంపిక నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. గ్రామ సభలలో చదివే జాబితాలో అనర్హులు ఉంటే లిఖిత పూర్వకంగా సమాచారం అందిస్తే విచారించి తొలగించడం జరుగుతుందని అన్నారు. తిప్పారెడ్డిగూడెంలో పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్డులు నిర్మాణం చేయనున్నట్లు, ఇంటి మీద నుంచి వెళ్ళే విద్యుత్ లైన్ల తొలగింపు, విద్యుత్ లైన్ ఎక్స్ టెన్షన్ పనులు మంజూరయ్యాయని, వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు మళ్ళీ వేసుకునేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా గ్రామసభలలో ప్రజల మధ్య వివరాలను తెలియజేసి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతున్నదని అన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు, అవసరమైన లింక్ రోడ్డు, వరదలో పాడైన రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తానని అన్నారు. ప్రజలు గతంలో చెప్పిన విద్యుత్ వైర్ల సమస్య పరిష్కారం కోసం సుమారు 9 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం మోపిన అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జనవరి 26 నుంచి ఎకరానికి 12 వేలు వ్యవసాయ యోగ్యమైన భూములకు అందిస్తామని అన్నారు. భూమిలేని కూలీల కుటుంబానికి సంవత్సరానికి 12 వేల సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. హైదర్ సాయిపేట గ్రామంలో మంజూరు చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలని, పనులు ఆలస్యమైతే బిల్లులు రావడం ఆలస్యం అవుతుందని అన్నారు. గతంలో మంజూరు చేసిన పనులతో పాటు నేడు శంకుస్థాపన చేసిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. జోగులపాడు గ్రామంలో 20 లక్షలతో జీపి భవనం, 15 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామంలో సాగుకోసం ఏర్పాటు చేసిన మోటర్ కు విద్యుత్ సరఫరా చేసే విధంగా 4 పోల్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ బాబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం తహాసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ. సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల మైదానం లో ప్రిన్సిపాల్ తన స్వంత డబ్బులతో 40 వేల రూపాయల వెచ్చించి మొరం వేయించి చదును చేయించి మొక్కలు పెంచడం పట్ల ఎమ్మెల్యే ప్రిన్సిపాల్ ను అభినందించారు. అంతకు ముందు కళాశాలలో ఉన్న మైదానం బురద గుంటలా ఉండేదని, కనీసం ప్రార్థన చేయడానికి విద్యార్థినులు నిలబడే పరిస్థితి లేదని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో మొక్కల పెంపకం ఎమ్మెల్యేను ఆకట్టుకుంది. కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల విషయమై ప్రీన్సిపాల్ బుద్ధిరాజ్ ఎమ్మెల్యేకు విన్నవించారు.స్పందించిన ఎమ్మెల్యే షెడ్ నిర్మాణానికి అంచనాలు రూపొందించి పంపించాలని, షెడ్ నిర్మాణానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బడారాంమందిరం ఆవరణలో ఆగ్ని ప్రమాదం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగరంలోని గాజుల్ పేట్ లో గల బడారాం మఠ్ ( బడా రాంమందిరం) ప్రాంతంలో అగ్ని ప్రమాధం జరిగింది. స్థానికంగా మందిరంను అనుకుని ఉన్న ఆవులకు సంబందించిన మేత కోసం నిల్వ ఉంచిన గడ్డికి మంటలు అంటడంతో ప్రమాధం జరిగింది. ఈ సంధర్భంగా గడ్డి వాములు మంటలకు అహుతి అయ్యాయి. స్థానికంగా 30 నుంచి 40 ఆవుల మేత కోసం ఉంచిన గడ్డికి మంటలు అంటిన సమయంలో పశువులు అక్కడే ఉండటంతో స్థానికులు అప్రమత్తమై వాటిని వదిలేశారు. దానితో ఆవులకు ఎలాంటి ప్రమాధం జరుగలేదు. స్థానికులు వేంటనే ఆగ్నిమాపక శాఖకు సమాచారం ఇవ్వడంతో ఫైరింజన్ తో మంటలను ఆర్పివేశారు.

## లారీ ఢీకొని రైతు మృతి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** నిజామాబాద్ నగరంలోని ఆర్సపల్లి వద్ద గల బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాదం రైతు దుర్మణం చెందాడు. ఈ సంఘటన గురువారం మధ్యహ్నం జరిగింది. ఆర్సపల్లి గ్రామానికి చెందిన తరికంటి యాదయ్య (78) అర్సపల్లి గ్రామ శివారులోని అతని వ్యవసాయ భూమిలో పని ముగించుకుని అతని టీవీఎస్ ఎక్సెల్ బండి పైన ఇంటికి వచ్చే క్రమంలో ఈ ప్రమాధం జరిగింది. అర్సపల్లి రైల్వే గేటు దాటిన తర్వాత ఉన్న మలుపు వద్ద లారీ ఢీకొట్టింది. తరికంటి యాదయ్య తలకు బలమైన గాయమై అక్కడికక్కడే చనిపోయాడు. అతని భార్య తరికంటి ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆరవ టౌన్ ఎస్ఐ వెంకట్రావు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో తప్పుడు లెక్కలు

- రీసర్వే చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య డిమాండ్
- రసాభాస నడుమ చివరికి అధికారులు రీసర్వేకి అంగీకారం



**ఆళ్లపల్లి, జనవరి 23 నినాదం న్యూస్ :** ఆళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎంపీడీవో డి శ్రీను అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లపై గ్రామసభలో స్థానిక పంచాయతీ కార్యదర్శి శిరీష వివరిస్తుండగా ఆళ్లపల్లి పంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ళకి కేవలం 35 మంది ల్యాండ్ ఉన్నట్లు ప్రకటించడంతో 308 మందికి ఇండ్ల జాగలు లేవని ప్రకటించడంతో ప్రజలు ఆగ్రహానికి వ్యక్తమయ్యారు. మాకు సర్వే చేసేటప్పుడు ల్యాండ్ దగ్గర ఫోటో కూడా తీసుకున్నారని చివరకు ల్యాండ్ లేదని గ్రామ సభలు వివరించడం ద్వారా ప్రజలు ఆగ్రహానికి గురయ్యారు దీంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తప్పుడు సర్వే చేసినందుకు అధికారులు మళ్లీ రీ సర్వే చేయాలని పట్టు పట్టడంతో అధికారులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులకు కొంతసేపు వాగ్వాదం జరిగింది. దీంతో స్థానిక పోలీస్ ఎస్ఐ రతీష్ ఎంట్రీ ఐ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య పై దౌర్జన్యం చేసి నెట్టి వేయడంతో దీంతోప్రజల ఆగ్రహించడం తో కొంత వాగ్వాదం జరిగింది. చివరకు వాగ్వాదం ముగియడంతో. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య ఇందిరమ్మ ఇండ్ల పై రీ సర్వే చేయాలంటూ.....పోలీసుల జూలూం నశించాలని.... ప్రజలతో కలిసి నినాదాలు చేశారు. దీంతో అధికారులు తలొగ్గి ఇందిరమ్మ ఇండ్లపై రీ సర్వే చేస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం గ్రామ సభలో రేషన్ కార్డులపై, రైతు భరోసా పై, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై చర్చ నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై చర్చిస్తుండగా గ్రామ సభలో అర్హులకి రాలేదని మళ్లీ అధికారులకు ప్రజలకు కొంతసేపు వాగ్వాదం జరిగింది. దీని పై కూడా రీ సర్వే నిర్వహిస్తామని అధికారులు చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- మలక్‌పేట్ ఎంఐఎం ఎమ్మెల్యే హైమద్ అబ్దుల్ బాలాల



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్) :** మైనార్టీ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మలక్ పేట్ ఎమ్మెల్యే, నిజామాబాద్ ఎంఐఎం పార్టీ ఇంచార్జీ హైమద్ అబ్దుల్ బాలాల అన్నారు. బిన్ జియాద్ అల్-ముస్లిమీన్ మిలాద్-ఉన్-నబి ఫౌండేషన్ ద్వారా పేద పిల్లలకు పదో తరగతి అల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేశారు. నగరంలోని బ్లూ డైమండ్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐఎం పార్టీ సీనియర్ నేత, మలక్ పేట్ శాసనసభ్యులు హైమద్ అబ్దుల్ బలాల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఉర్దూ మీడియం పిల్లలందరికీ మజ్లిస్-ఎ-యాద్-ఉల్-ముస్లిమీన్ ప్రభుత్వ పాఠశాలలు కూడా అన్ని విధాలుగా సహాయం చేస్తాయన్నారు. ఈ విషయాలన్నింటి ముఖ్య ఉద్దేశ్యం భవిష్యత్తు కోసం కష్టపడిచదవులని అన్నారు. విద్యార్థులందరూ పుస్తకాలను పూర్తిగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ మోడల్ పుస్తకం నుండి కాకుండా ఏ ఒక్క ప్రశ్న కూడా వేరే పుస్తకం నుంచి మీకు రాదన్నారు. మీరు బాగా చదువుకుంటే అన్ని సబ్జెక్టులపై అవగాహన కలుగుతుందన్నారు. మంచి మార్కులతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. మజ్లిస్ మీ పార్టీ, మీ కుటుంబం, పిల్లలు, పెద్దల పట్ల కూడా బాధ్యత ఉందని,ఎల్లప్పుడూ మజ్లిస్‌తో కనెక్ట్ అయి ఉండాలన్నారు. మన కోసం, మైనారిటీల కోసం, భారతదేశంలోని బలహీన వర్గాల కోసం, ముస్లిం యూనిటీ కౌన్సిల్ నుండి మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్-ముస్లిమీన్ అసదుద్దీన్ ఓవైసీ కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ఓటర్లుగా మారే పిల్లలలో రాజకీయ అవగాహన పెంచడానికి పుస్తకాలు ఉపయోగపడుతాయన్నారు. మన గ్రామాల్లో రాజకీయ అవగాహన కలిగి ఉండటం ముఖ్యమన్నారు. సమావేశం అనంతరం నగరంలోని వీక్లీ మార్కెట్ లో కూరగాయలు విక్రయించడానికి పోలీసులు అనుమతించక పోవడంతో ఎంఐఎం పార్టీ నాయకులు అసదుద్దీన్ ఓవైసీకి విషయం చెప్పగా పోలీసులతో మాట్లాడి తిరిగి వీక్లీ మార్కెట్ లో విక్రయాలు జరిపించడంతో వారు ఎమ్మెల్యే హైమద్ బలాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఫయాజ్ ఉద్దీన్, నగర అధ్యక్షులు షకీల్ హైమద్, డిప్యూటీ మేయర్ ఇద్రిష్ ఖాన్, కోఆప్షన్ మెంబర్ షబాష్ అహ్మద్, కార్పొరేటర్లు మునావర్ ఆలీ, రియజ్ అహ్మద్,ముస్తహిసిన్, అబ్దుల్ ఆలీ బాగ్ బాన్, అర్షద్ పాషా, ఆలీం పియా, సోహెల్ చావూష్ తదతరులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల వస్త్ర వ్యాపారులు అప్రమత్తంగా ఉండండి

- నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్) :** వస్త్ర వ్యాపారులు దొంగతనాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఎసిపీ రాజా వెంకట్ రెడ్డి సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా గురువారం నగరంలోని జవహర్ రోడ్డులోని వస్త్రభవన్ లో వ్యాపారులకు అవగాహన కార్యాక్రమం నిజామాబాద్ వన్ టౌన్ ఎస్ హెచ్ఓ రఘుపతి అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైనా ఎసిపీ రాజా వెంకటర్ రెడ్డి మాట్లాడుతూ వ్యాపారులు తమ దందా నిర్వహణ విషయంలో ప్రత్యేకంగా సిసి కెమెరాలను ఎర్పాటు చేసుకోవడంతో పాటు , నగధు, బంగారం లాంటివి సేఫ్ లో మంచి లాకర్ లలో భధ్రపరుచుకోవాలని అన్నారు. బంగారం, నగధు తరలించే వాహనాలకు జిపిఎస్ ఎర్పాటు చేసుకోవాలని అన్నారు. షాపులలో అలారం బటన్ అమర్చుకుని వాటిని పోలీస్ స్టేషన్ కు అనుసందానం చేయాలని అన్నారు. చోరిలపై, ఆన్ లైన్, సైబర్ మోసాల పట్ల పని చేసే సిబ్బందికి కుడా అవగాహన కల్పించాలని అన్నారు.

## కేంద్రమంత్రి పీయూష్‌ని కలిసిన ఎంపీ అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్) :** ఢిల్లీలోని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ని ఆయన కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా ఎన్నికైన పల్లె గంగారెడ్డి కి మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. దశాబ్దాల కల సాకారమైందనందున పసుపు రైతుల సంక్షేమానికి తోడ్పడాలని మంత్రి అన్నారు. అంతేగాకుండా పసుపు ఎగుమతులు, మార్కెటింగ్ తదితర అంశాలపై వారు చర్చించారు. బోర్డు విధి విధానాలు, డైరెక్టర్లు, సభ్యుల ఎంపిక తదితర కార్యక్రమాలు కొనసాగుతున్నాయని మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా పల్లె గంగారెడ్డి తనను జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమించడం పట్ల మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ భేటీలో జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మోరెపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులకు అనూహ్యస్పందన



**ఖమ్మం, జనవరి23(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశ పెట్టిన ప్రజా పాలన గ్రామ, వార్డు దరఖాస్తులకు ప్రజల నుండి విపృతంగా స్పందన కనబడుతుంది. దీనిలో భాగంగా గురువారం నగర పరిధిలోని 48వ డివిజన్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన డివిజన్ సభలో గతంలో దరఖాస్తు చేసి అర్హుల జాబితాలో లేని లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండో దఫా దరఖాస్తుల ప్రక్రియలో ప్రజలు తమ తమ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించటం జరిగింది. ఈ ప్రజా పాలన డివిజన్ సభలో కార్పొరేటర్ తోట గోవిందమ్మ, ప్రభుత్వ అధికారులు ఎం బాబు, ఏ.ఈ. కృష్ణ లాల్, ఈ.ఈ. ఉపేంద్రమ్మ మెప్మా సీ.ఈ.ఓ. సింధు వార్డు అధికారులు బండి సంధ్య , వి. దివ్య, మనీషా మాజీ కార్పొరేటర్ తోట రామారావు, డివిజన్ ఎక్స్ కౌన్సిలర్ వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ ,డివిజన్ బాధ్యుడు కిషన్ నాయక్, మైనారిటీ నాయకులు ఎస్.కె. బాబా కునుపూరి మహేష్, గుత్తి నవీన్, బాపనపల్లి ఉదయ్, భయ్యా నరేష్ వల్ల బజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిలక్‌ను కలిసిన మార్కెట్ కమిటీ పాలకవర్గం



**ఖమ్మం, జనవరి23 (నినాదం న్యూస్):** రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు తమపై ఉంచిన గురుతర బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని ఖమ్మం మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన యరగార్ల హనుమంతరావు తెలిపారు . ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఎ బ్లాక్ అధ్యక్షుడు, 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, డైరెక్టర్ షేక్ లతీఫ్ తదితరులు కలిశారు. చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లను తన నివాసంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తీసుకోవాలని చర్యలపై నాయకులు ముచ్చటించుకున్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వారి సందర్భంగా ప్రస్తావించుకున్నారు. లితుమ్మల నాగేశ్వరరావులి వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషిని కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు తుమ్మల సేవలను కొనియాడారు. తమను నమ్మి బాధ్యతలు అప్పగించిన తుమ్మల కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రసాభాసగా ప్రజాపాలన గ్రామసభ



**ఆళ్లపల్లి, జనవరి 23 నినాదం న్యూస్ :** ఆళ్లపల్లి మండల కేంద్రంలోని గురువారం జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో అధికారులు మొత్తం తప్పుడు లెక్కలు చూపించారు. మొత్తం అర్హత లిస్టులో 343 పేర్లు రాగా అందులో కేవలం 35 మందికి ఇండ్ల జాగలు ఉన్నట్టు తెలిపారు.308 మందికి ఇండ్ల జాగలు లేనట్టు అధికారులు పేర్కొన్నారు. కానీ నిజానికి 308 మందిలో సుమారు 250 మందికి జాగలు ఉన్నట్లు ప్రజలు తెలుపుతున్నారు. మరి అధికారులు ఇలా తప్పుడు సర్వే ఎందుకు నిర్వహించారు అర్థం కాలేక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా 35 మంది జాగలు ఉండి అర్హత సాధించిన వారు. కానీ నిజానికి వీరిలో కొంతమందికి స్లాబ్ బిల్డింగులు, పట్టా భూములు ఉన్నట్టు సమాచారం. మండలంలో భూమి లేక ఇల్లు జాగా ఉండి అద్దె ఇండ్లలో ఉన్నవారు, గుడిసెలలో ఉన్నవారు ఎంతోమంది ఉన్నారు. పాలకులు నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని చెబుతుండగా ఇక్కడ అధికారులు ఇండ్లు ఉన్నవారికి, భూములు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు అర్హత జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తదనంతరం మర్కోడులో జరిగిన గ్రామసభలో అర్హులైన వారికి ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా పథకం వర్తించకుండా అనర్హుల పేర్లు లిస్టులో రావడం ఎంతవరకు కరెక్ట్ అని మాజీ జెడ్పిటిసి హనుమంతరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారావు, రేసు వెంకన్న అధికారులను ఆదేశించారు.

## నీతిగా నిబద్ధతతో విధులు నిర్వహించండి

- సింగరేణి జీఎం



**మణుగూరు, జనవరి 23( నినాదం న్యూస్) :** సింగరేణి సంస్థలు పనిచేస్తున్న కార్మికులందరూ నీతిగా నిబద్ధత విధులు నిర్వహించి తమ సత్తా ఏంటో చాటుకోవాలని మణుగూరు సింగరేణి కాలరీస్ సంస్థ జిఎం దుర్గం రామసుందర్ స్పష్టం చేశారు. గురువారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కారుణ్య నియామకం తో ఉద్యోగాలు పొందిన కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిఎం దుర్గం రామచంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థ అంటే ఇది ప్రజలకు మేలుకరంగా ఉపయోగపడే సంస్థని అని అన్నారు. ఇది కేవలం ఉద్యోగులు భవిష్యత్తు జీవన ఉపాధి అనుకోవడం సరికాదని అని అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే బొగ్గు అనేక పరిశ్రమలకు సరఫరా చేస్తూ ప్రజలకు అవసరమైన నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు బొగ్గు ప్రధాన ఖనిజ సంపదని ఆయన అన్నారు. సింగరేణి సంస్థ చేసే బొగ్గు ఉత్పత్తి అనేక ఫ్యాక్టరీలకు ఉపయోగకరంగా మారిందని సింగరేణి చరిత్ర దేశంలోనే అతిపెద్ద సంస్థగా పేరు ఉందని ఆయన అన్నారు. ఇందులో పనిచేసే ఉద్యోగులు నీతిగా నిబద్దతో పనిచేస్తూ బొగ్గు అధిక ఉత్పత్తికి పాడుపడాలని ఆయన పిలుపునిచ్చారు. నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగులు వారి కుటుంబాలు పనిచేసే సంస్థ ఎప్పుడు పచ్చగా ఉంటుందని తద్వారా మీ పిల్లలు కూడా మంచి భవిష్యత్తు పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. నిబద్ధతతో క్రమశిక్షణతో కష్టపడి పని చేస్తే సింగరేణి బొగ్గు అధిక ఉత్పత్తికి వీలు అవుతుందని ఆయన అన్నారు .ప్రతి ఒక్క కార్మికుడు నిర్విరామంగా పాటు పాటుపడి పని చేస్తే లాభాలు బాటలో ఉండే అవకాశం ఉందని ఆయన అన్నారు.సింగరేణి సంస్థ అంటే ఏ ఒక్కరిది కాదని సింగరేణి పై ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని ఆ గురుతర బాధ్యతను ప్రతీ కార్మికుడు గుర్తించాలని ఆయన అన్నారు. రక్షణతో ప చేస్తూ ఇటు సంస్థను కుటుంబాన్ని రక్షించాల్సిన బాధ్యత కూడా కార్మికులపై ఉందని ఆయన అన్నారు.

## వల్లమల్ల రాంబాబుకు సంతాపం



**ఖమ్మం, జనవరి 23(నినాదం న్యూస్):** స్థానిక ఖమ్మం నగరంలో 47వ డివిజన్లో వల్లమల్ల రాంబాబు 38 సంవత్సరాలు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ తోట రామారావు రాంబాబు మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వల్లమళ్ల నాగేశ్వరరావుల్ల వల్ల మల్ల తిరపయ్య లేడబోహేన రామారావు గంటసాల గోపాల్ రఫీ రాంశెట్టి మోహన కృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ తప్పనిసరి

### - జిల్లా విద్యాధికారి రాజేందర్

**మహాముత్తారం, జనవరి 23(నినాదం న్యూస్):** దేశ పౌరులకు ఆధార్ కార్డు ఏవిధంగా ఉంటుందో ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ తప్పని సరిగా ఉండాలని జిల్లా విద్యా ధికారి రాజేందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మం డల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల, దొబ్బల పాడులో ప్రభుత్వ పాఠశాలల తో పాటు ఆశ్రమ, మోడల్ స్కూల్‌లలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అపార్ వర్క్ షాప్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ ఐడీ ద్వారా విద్యార్థుల డేటా నిర్వహణలో పారదర్శకతను పెంచడమే కాకుండా, విద్యా డేటాను ఒకేచోట నిల్వ చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు ఐడీ ఉండే విధంగా అన్ని పాఠశాలలు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పాఠశాలల నిర్వహణను సులభతరం చేయడంతో పాటు, విద్యార్థులకు భవిష్యత్ అవసరాలను అందించడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ అధికారి రాజగోపాల్,ఎంఈవో సంజీవ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజు ,ఎంఐఎస్ కో- ఆర్డీనేటర్ రోజా, ఆపరేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బిజీ జీవితాలకు క్రీడలతోనే ఉల్లాసం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు
- జిల్లా కోర్టులో ప్రారంభమైన క్రీడోత్సవాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** రోజువారి బిజీ జీవితాలు గడిపే వారికి క్రీడలు ఎంతో ఉల్లాసం కల్గిస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు అన్నారు. భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటలపోటీలను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి కాసేపు ఆహ్లాదంగా గడిపారు. స్వయంగా క్యారం బోర్డు, చెస్ ఆడి అందరిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, ప్రతి ఒక్కరిలో ఒక క్రీడా నైపుణ్యం ఉంటుందని, ఇలాంటి క్రీడలతోనే ప్రతిభను గుర్తించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని , అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎన్. విష్ణువర్ధన్ రావు , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక, న్యాయవాదులు పగడాల ఆనందరావు, పరమేశ్వర్ , మంగళంపల్లి రాజకుమార్ , ఇందారపు శివకుమార్ , ఎన్. ప్రశాంత్ , పరానంది సురేందర్ , ఎం.డి. రఫీక్ , మచ్చ వసంత, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



**నర్సంపేట, జనవరి 23( నినాదం న్యూస్):** తాటి చెట్టు పై నుంచి ప్రమాద వశాత్తు కింద పడగా గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన గీసుకొండ మండలం శాయంపేట హవెలి గ్రామం లో గురువారం జరిగింది. వివరిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తాళ్ల పెల్లి సాయిబాబా అనే గీత కార్మికుడు వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవషాత్తు కింద పడగానే తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం వరంగల్ కు తరలించడం జరిగింది.గాయపడిన గీత కార్మికుడికి ప్రభుత్వం హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు మంజూరు చేసి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కోరారు.

## గొల్లకురుమల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది


### -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, జనవరి 23(నినాదం న్యూస్):** గొల్లకురుమల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లవేళలా తోడ్పడుతుందని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను గొల్ల కురుమలతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గొల్లకురుమల సంక్షేమం కోసం కృషి చేసిందని, గత ప్రభుత్వం చేసిన గొర్రెల పంపిణీలో అనేక అవకతోకలు జరిగాయని, వాటిని నివారించి దశలవారీగా గొర్రెల పంపిణీ చేసే ఆలోచన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి, పోతారబోయిన చంద్రమౌళి, జక్క వెంకటేశ్వర్లు, కుక్కల అశోక్, కుండే రాజ్ కుమార్, బోల్లబోయిన రామచందర్, స్వామి,ఉడుగుల రమేష్, కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిల్లా కోర్టులో ప్రారంభమైన క్రీడోత్సవాలు

### -లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు



**భూపాలపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటలపోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు గురువారం లాంఛనంగా ప్రారంభించారు. అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో ప్రధాన న్యాయమూర్తి కాసేపు ఆహ్లాదంగా గడిపారు. స్వయంగా క్యారం బోర్డు, చెస్ ఆడి అందరిని ప్రోత్సహించారు. రోజువారీ బిజీ జీవితాల్లో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎన్. విష్ణువర్ధన్ రావు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్ గారు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ప్రియాంక, న్యాయవాదులు పగడాల ఆనందరావు, పరమేశ్వర్, మంగళంపల్లి రాజకుమార్, ఇందారపు శివకుమార్, ఎన్. ప్రశాంత్, పరానంది సురేందర్, ఎం.డి. రఫీక్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : కలెక్టర్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలను నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని, లబ్ధిదారుల ఎంపికపై వస్తున్న అపోహలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం గోవిందరావుపేట మండలం పస్ర గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులు కానీ గతంలో ఇచ్చిన దరఖాస్తులను పరిగణల్లోకి తీసుకొని తొలి జాబితాలు ప్రకటించడం జరుగుతుందని, పూర్తి పరిశీలన అనంతరమే తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.

# మేరు కులస్తులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట, జనవరి 23(నినాదం న్యూస్):** మేరు కులస్తులు పేదరికంలో ఉన్నారని, వారికి ప్రభుత్వ పథకాలలో సరైన అవకాశాలు కల్పిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాదవరెడ్డి అన్నారు.నర్సంపేటలో మేరు సంఘం భవనంలో సంఘం -2025 క్యాలెండరును ఎమ్మెల్యే దొంతి గురువారం ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశం లో ఎమ్మెల్యే మాదవరెడ్డి మాట్లాడుతూ సంఘ భవనం పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేస్తానని, అలాగే వారికి కుట్టు మిషన్లు ఇప్పించడం తోపాటు, ఇందిరమ్మ ఇండ్ల లో ప్రాధాన్యతను కల్పిస్తామని, స్కూల్ యూనిఫామ్ కుట్టుపని మేరు సంఘాలకు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సభ్యులు పెండెం రామానంద్ , నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్, రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్ కుమార్, బోలకొండ రవితేజ, గూడూరు బాలాజీ, కర్నె రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి,జిల్లా ముఖ్య సలహాదారుడు గట్ల నాగేశ్వర్ రావు, నర్సంపేట పట్టణ, మండల మేరు సంఘం అధ్యక్షులు రామగిరి రవికుమార్, ఓడపల్లి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శు లు గట్ల రజనీకాంత్, మొలుగూరి వెంకటేశ్వర్లు, కోశాధికారులు కర్నె రాజు,గంగాపురం ప్రకాష్,హన్మకొండ ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి గణేష్, మేరు సంఘం నాయకులు ఓదెల సురేష్, నోముల భాస్కర్, గట్ల రఘుపతి, ఓదెల రవీందర్, పెండ్యాల శ్రీనివాస్, కొత్తకొండ గణేష్, పెండ్యాల శ్రీధర్,గట్ల శ్రీనివాస్, సోమ మధు, మునిగాల సత్యనారాయణ, రామగిరి యాదగిరి, సోమ శివకుమార్, అశోక్, గట్ల సుదర్శన్,నన్నే రవి,ఓడపెల్లి చందర్ రావు,ఓదెల రవి,సుధాకర్,గట్ల శ్రీనివాస్, గాయకులు ఓడపల్లి రమేష్ ,ఓడపల్లి మాధవి, మహిళా నాయకులు గట్ల రజిత, గట్ల రేణుక, వోడపల్లి స్రవంతి, గంగాపురం వనజ,రామగిరి మంజుల,ధనలక్ష్మి,రాజేశ్వరి పాల్గొన్నారు.

### పథకాల అర్హుల జాబితాలో పేరు రాలేదని

## అధికారుల ఎదుటే రైతు ఆత్మహత్యాయత్నం

- కన్నాయిగూడెం గ్రామసభలో గందరగోళం



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల అర్హుల ఎంపికకు నిర్వహిస్తున్న గ్రామసభలు గందరగోళానికి దారితీస్తున్నాయి. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలో అర్హుల జాబితా ప్రకటనలపై ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో నిర్వహించిన గ్రామసభలో ఓ రైతు అర్హుల జాబితాలో తన పేరు రాలేదంటూ అధికారుల ఎదుటే పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. వెంటనే అతన్ని స్థానికులు అధికారులు ఆస్పత్రికి తరలించారు. కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వర్‌రావు అనే రైతు సంక్షేమ పథకాల అర్హుల జాబితాలో తన పేరు రాలేందటూ అధికారులను ప్రశ్నించగా అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు అతన్ని వారించారు. ఈ క్రమంలో తీవ్ర మనస్థాపానికి గురైన నాగేశ్వర్‌రావు పురుగుల మందు సేవించాడు. దీంతో స్థానికులు వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ సంఘటనపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పథకాల పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామసభలు, దరఖాస్తుల స్వీకరణ, లబ్దిదారుల ఎంపిక పేరుతో కాలయాపన చేస్తున్నారే కానీ సంక్షేమ పథకాల అమలుకు కాదని ఆయన విమర్శించారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల మాటకు కట్టుబడి నిరుపేదలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని, రాజకీయ కక్షలతో నిరుపేదల జీవితాలతో ఆడుకోవద్దని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## బీఆర్ఎస్ నేతలు చౌకబారు వేషాలు మానుకోవాలి

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టితే ఆ పథకాలను అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు చౌకబారు వేషాలు వేస్తున్నారని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అన్నారు. సంక్షేమ పథకాలపై గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హుల జాబితాను ప్రకటిస్తుంటే కావాలని బిఆర్ఎస్ నాయకులు చిల్లర వేషాలు వేస్తున్నారని, గ్రామంలో ఎవరికి ఏ పథకం అవసరం ఉందనేది అధికారులు సర్వే చేసి మరీ అర్హుల జాబితాను సిద్ధం చేశారని ఆయన గుర్తు చేశారు. గ్రామసభల్లో కేవలం అర్హుల జాబితాను మాత్రమే ప్రకటిస్తున్నారని, లబ్దిదారుల ఎంపిక మాత్రం 26 గణతంత్ర దినోత్సవం రోజున ప్రకటిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు నిరంతర పథకాలని, విడతల వారీగా అర్హులందరికీ పథకాలు అందుతాయన్నారు. కన్నాయి గూడెం మండలం బుట్టాయి గూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నాగయ్య అనే వ్యక్తి బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తి అని, గ్రామసభలో గందరగోళం సృష్టించడానికే ప్రయత్నం చేశాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు పారదర్శకంగా జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడానికి కుమ్మరి నాగయ్యను పావులా వాడుకున్నారని, కుమ్మరి నాగయ్య సతీమణి అంగన్వాడీ ఉద్యోగి. అని, ఆమె పేరు అర్హుల జాబితాలో రాలేదని కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయాలనే ఉద్దేశంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసేలా ప్రేరేపించినట్లు ఆయన ఆరోపించారు. అధికారులతో స్వచ్ఛంధంగా సర్వే చేయించి నిజమైన అర్హులను ఎంపిక చేసే బాధ్యత అధికారులకే అప్పగించారని, అర్హులు కాకపోయినా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేయడం కోసం కుమ్మరి నాగయ్య చేసిన చర్య అతని ప్రాణాల మీదకు వచ్చిందన్నారు. కుమ్మరి నాగయ్య సతీమణి కుమ్మరి శాంత 2010లోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క సహాయంతోనే అంగన్వాడీ టీచర్ కొలువు వచ్చిందని. ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధి పొందుతున్న కుమ్మరి నాగయ్య కుంటుంబానికి ఐదు ఎకరాల భూమి కూడా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆడుతున్న డ్రామాలకు చరమ గీతం పాడుతూ సరైన గుణపాఠం చెప్తామని, కుమ్మరి నాగయ్యను ప్రేరేపించిన నాయకులకు చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.


## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందుతాయని పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. గోవిందరావుపేట మండలం పసర గ్రామం జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వగా, ఆ రాష్ట్రాన్ని పదేండ్లు రాబందుల్లా ప్రజా ధనాన్ని దోచుకుని,పాలిస్తున్న నైజాం పాలనను గద్దె దించి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజా పాలనను తెలంగాణ రాష్ట్రంలో తెర లేపింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, ప్రజలను భాగస్వాములు చేసి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం నిజమైన అర్హులకు చేరాలని ఇంటింటి సర్వే నిర్వహించారన్నారు. కులలన్నిటికి జనాభా దామాషా ప్రకారం సమంగా పథకాలు అందేలా కుల గణన నిర్వహించిన మొట్ట మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత సంవత్సరం డిసెంబర్ 9 నుంచి సంక్షేమ పథకాల అమలు మొదలైందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో బాగంగా నాలుగు పథకాలను జనవరి 26న ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం కోసం ఏడాదికి ఎకరానికి 12వేలు, అందిస్తూ రైతు భరోసా మొట్ట మొదటి సారి భూమిలేని నిరుపేదలకు కూడా ఏడాదికి 12వేలు అందిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపథకం, రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు పంపిణీ, అలాగే ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతున్నాయని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అలాగే ఎవరైనా ప్రజా పాలన దరఖాస్తు ఇచ్చిన కూడా పేరు రాకుంటే మళ్ళీ వారికి ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తు చేసుకోవడానికి ఒక రోజును కేటాయిస్తుందని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం వస్తుందన్నారు. పందేండ్లు బిఆర్ఎస్. పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ అని అన్నారు. గోవిందరావుపేట మండలంలోని పసర గ్రామం మండలంలోనే అత్యధిక జనాభా కలిగిన గ్రామం అని, ప్రజా పాలన గ్రామ సభ చాలా ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, సంయమనం పాటించి శ్రద్ధగా అధికారులు చెప్పిన ప్రతి మాటను అవగాహన చేసుకుని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేతాజీ సేవలు మరువలేనివి..!



**చౌటుప్పల్ జనవరి 23 (నినాదం న్యూస్) :** భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడడానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చాలా మందిని ప్రేరేపించారని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్, ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల నాయకులు నేతాజీ యువజన సంఘం సీనియర్ సభ్యులు పబ్బు రాజు గౌడ్ పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సుబాష్ చంద్రబోస్ బ్రిటీష్ వారితో పోరాడేందుకు ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేశారన్నారు. దేశం కోసం మీరు నాకు రక్తం ఇవ్వండి. నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను అని పిలుపునిచ్చి ఎంతోమందిని తన సైన్యంలో చేర్చుకుని బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచన కోసం చనిపోవచ్చు, కానీ ఆ ఆలోచన అతని మరణం తర్వాత కూడా చాలామంది జీవితాల్లోకి ప్రవేశం చిందని ఈ సందర్భంగా నేతాజీ చేసిన సేవలను కొనియాడారు. మల్కాజిగిరి బాబు, బొంతల ఓం ప్రకాష్, తుంగ నర్సిరెడ్డి పబ్బు శ్రీనివాస్ గౌడ్ , ఈడుదుల హరిప్రసాద్, ముదిగొండ మహేష్, పిల్లి ఎర్రయ్య, దౌడి యాదగిరి, పటేల్ వెంకట్ రెడ్డి, ఈడుదుల కేశవ్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కలెక్టర్



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 23 ( నినాదం న్యూస్) :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం చివ్వెంల మండలం బండమీది చందుపట్ల గ్రామంలో జరుగుతున్న గ్రామ సభను ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సభలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీ దారుల దరఖాస్తులను పరిశీలించి తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. వివిధ రకాల సంక్షేమ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారుల నుండి నిరంతరం దరఖాస్తులను స్వీకరిస్తామని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలను అందజేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ సిహెచ్ కృష్ణయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 23 (నినాదం న్యూస్) :** రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం సూర్యాపేట పట్టణంలోని ఎంఏఎం పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ వంతుగా ఇతరులకు సైతం అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులను అందజేశారు.

## ప్రైవేట్ ఆస్పత్రులలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

### -జిల్లా వైద్యాధికారి మధుసూదన్



**భూపాలపల్లి, జనవరి 22 (నినాదం న్యూస్):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, దేవ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రులలోని అల్ట్రా సౌండ్ మెషిన్ లను పరిశీలించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రులలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని అనుమతి పత్రాలను, వార్డులలో, పేషెంట్స్ కి అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆసుపత్రులలో బోర్డులు ఏర్పాటు చేయాలని ఆసుపత్రులకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా ఉండాలని రిజిస్ట్రేషన్ లేని ఆస్పత్రులపై చట్టపర్యమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆసుపత్రి రిజిస్ట్రేషన్ పత్రాలు, బయో మెడికల్ వేస్ట్ రిజిస్ట్రేషన్, పొల్యూషన్, ఫైర్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చార్జిలిస్టు, టెస్టుల వివరాలు తెలిపే విధంగా బోర్డులు తెలుగులో ఏర్పాటు చేయాలన్నారు.

### నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలే

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. గురువారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరిసరా లను పరిశీలించడంతో పాటు వంట గదిని పరిశీలించి సిబ్బం దికి పలు సూచనలు చేశారు. పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు నిత్యం పరి శీలిస్తూ నాణ్యమైన బోధన చేయాలని సూచించారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, తెలంగాణ
24 జనవరి 2025
www.ninadam.co.in

# మహేశ్వరం జోన్ పోలీసులకు ఇక డిజిటల్ కమ్యూనికేషన్

- దేశంలోనే తొలిసారి రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రారంభం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి23, (నినాదం న్యూస్):** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్ యొక్క అన్ని పోలీస్ స్టేషన్ల కమ్యూనికేషన్ వ్యవస్థను అనలాగ్ నుండి డిజిటల్ కు మార్చడం జరిగింది. దీని ద్వారా ఇకనుండి కమిషనరేట్ ఆఫీస్ నుండి మహేశ్వరం జోన్ పరిధిలోని 1715 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మొత్తం 10 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల అధికారులు సిబ్బందితో ఎటువంటి అంతరాయం లేకుండా సత్వర సమాచారం అందించడం సాధ్యమవుతుంది. ఈ డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థ భారతదేశంలోనే తొలిసారిగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్ లో ప్రవేశపెట్టడం గొప్ప విషయం.. ఇందుకోసం ఎటువంటి అదనపు వ్యయం అవసరం లేకుండా అందుబాటులో ఉన్న సాంకేతిక పరికరాల సహాయంతోనే ఈ నూతన డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది అని కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కమిషనరేట్ పరిధిలోని మిగిలిన జోన్లలో కూడా ఇటువంటి వ్యవస్థనే ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐజి ఐటీ కమ్యూనికేషన్ జె.శ్రీనివాసరావు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహా రెడ్డి, ఎస్పీ ఆర్.జె.సుధాకర్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, డీఎస్పీ జి.బాబు, డీఎస్పీ జి.శ్రీనివాసులు, ఏసీపీ ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఎసిపి సిసిఆర్బి రమేష్, ఇన్‌స్పెక్టర్లు జి.మురళీ కృష్ణా రెడ్డి, ఎ.భాను ప్రసాద్, ఎన్.జ్ఞాన సుందరి, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్.నరేందర్ రెడ్డి, స్వామి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరికీ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం




**చేవెళ్ల, జనవరి22(నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిచడమే ప్రభుత్వ లక్ష్యం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఆర్ డి ఓ చంద్రకళ అన్నారు. షాబాద్ మండలంలోని ఎల్గొండగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ,షాబాద్ మండల ఎంపీడీఓ అపర్ణ ఇంచార్జ్ ఎమ్ ఆర్ ఓ కృష్ణయ్య స్పెషల్ ఆఫీసర్ మధు ,అగ్రికల్చర్ ఏవో జగదీష్ , సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ప్రజాపాలన-సంక్షేమ పథకాల సంబంధించిన గ్రామాల్లో ని లబ్ధిదారులు ఎంపిక వివరాలు సేకరణ గురించి ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవానీనకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామ సభలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామసభలో అధికారులు లబ్ధిదారులను చేర్చడంలో నిర్లక్ష్యం వహిస్తూ తప్పకుండా వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు.

## ఎమ్మెల్యేను కలిసిన శివరాత్రి యాదగిరి



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్య సంఘం నిర్వహించిన ఎన్నికలలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన జగద్గిరిగుట్ట చైతన్య విద్యానికేతన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి ఇతర సభ్యులతో కలిసి పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించడంతో పాటు ఫిబ్రవరి 4వ తేదీ నుంచి నిర్వహించనున్న మండల స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే ను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి కి ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో ఎంతో విజ్ఞతతో ముందుకు సాగుతున్న రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి కి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. అనంతరం ట్రస్మా నూతన అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరిని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి పరశురాం గౌడ్, కుత్బుల్లాపూర్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ తిరుపతిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు నర్సిరెడ్డి, వనజ, అశోక్, ఛాయా, ప్రవీణ్, కుమార్, బలవంత్, శకుంతల పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ నేతలు, యువతకు ఆదర్శప్రాయుడు

- కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరవీరుల్లో నేతాజీ చంద్రబోస్ అగ్రగన్యుడని, నేటితరం నేతలు, యువతకు ఆయన ఆదర్శప్రాయుడని కొనియాడారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా భారతదేశ సైన్యాధిపతిగా సుభాష్ చంద్రబోస్ అందించిన సేవలు మరువలేనివాన్నారు. ఈ కార్యక్రమంలో కొనేటి నర్సింహారావు, తులసి, నాగిరెడ్డి, వీరేశం, గుబ్బల రమణ, రంగనాథ్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, శైలజ, పాటిల్, మురళి, త్రిమూర్తులు, నాగార్జున, జగదీష్ చక్రి, పరుశురాం, డి రవి, సలోమి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర్య వేడుకలకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్):** గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ లను డిప్యూటీ మేయర్ కార్యాలయంలో నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ లో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కాలనీ వాసులు సలీం,ఝాన్సీ, రవీందర్, సర్దార్, సహిన్ శర్మ, రాజు, రఫీ, నర్సింహా, చెన్నయ్య, బాషా, దమయంతి, లక్ష్మి, కధీర్, శివ, హైమద్, నాజర్, వెంకట్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చేయొద్దు

- ఖమ్మం జిల్లా హిజ్రా అసోసియేషన్ అధ్యక్షులు దోమల మేరీ




**ఖమ్మం, జనవరి23( నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా హిజ్రా అసోసియేషన్ అధ్యక్షులు దోమల మేరీ మాట్లాడుతూ మా జీవనోపాధి కోసం భిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తులము తప్ప దొంగతనాలకు , ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులము కాదు . ఎక్కడ ఏ తప్పు జరిగిన దానికి మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఎందుకంటే సమాజంలో మేము తేలికగా , చులకనగా కనిపించే వ్యక్తులము . మమ్మల్ని అర్థం చేసుకుని జీవించమనండి . ఎలాగో కుటుంబాలకు సమాజానికి దూరమై బ్రతుకుతున్నాం. ఇప్పుడే సమాజంలో మేము గుర్తించబడుతున్నాం మా జీవితాలను చీకట్లోకి నెట్టకుండా కాపాడండి అని విలేకరుల సమావేశంలో ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం హిజ్రా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సోనీ , ఈసీ నెంబర్స్ ఆర్ మాధురి , రూప , నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సమస్యలపై రాజీలేని పోరు

- పాత్రికేయుల సంక్షేమానికి ఫెడరేషన్ కట్టుబడి ఉంది
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జనవరి 23(నినాదం న్యూస్):** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై టిడబ్ల్యూజెఎఫ్ ఫెడరేషన్ నిరంతర రాజీలేని పోరాటం చేస్తుందని ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బండి విజయకుమార్ అన్నారు. అనేక రకాలుగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కార్యాచరణ రూపొందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫెడరేషన్ పెద్దపీట చేస్తుందని వెల్లడించారు. గురువారం నారాయణపేట జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు లొట్టి శ్రీను అధ్యక్షతన జరిగిన ఫెడరేషన్ జిల్లా తొలి కార్యవర్గ సమావేశం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండివిజయకుమార్ మాట్లాడుతూ జిల్లాలో బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు,అక్రిడేషన్ కార్డులు వచ్చే విషయంలో ఫెడరేషన్ తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ పేట జిల్లా మహాసభల తర్వాత జరిగిన తొలి సమావేశం లో కీలక అంశాలు చర్చకు రావడం సంతోషకరమన్నారు. ఫెడరేషన్ నాయకులు ఐక్యంగా ఉండి జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు లొట్టి శ్రీను మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఫెడరేషన్ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఫెడరేషన్ నాయకులు కలిసికట్టుగా ఉండి యూనియన్ ను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నారాయణపేట మక్తల్ కొడంగల్ నియోజకవర్గం ఫెడరేషన్ కమిటీలు త్వరలో ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ్, కోశాధికారి లింగం, ఉపాధ్యక్షుడు నర్సింలు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఎజాజ్ సోఫీ, ప్రధాన కార్యదర్శి, మద్దిలేటి ముజ్జమిన్,, అబ్దుల్ సలీం, విజయ్ కుమార్, మద్దిలేటి, జమిషేరు, వెంకటపతి రాజు, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలలో ముదిరాజులకు ప్రాధాన్యత ఇవ్వాలి



**అల్వాల్, జనవరి 23 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పథకాలలో ముదిరాజులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మల్కాజ్గిరి అధ్యక్షుడు ఈట లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి క్యాంప్ కార్యాలయంలో.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహా సభ మల్కాజిగిరి నియోజక వర్గం అధ్యక్షులు ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యం లో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ముదిరాజులకు ప్రభుత్వ పథకాలలో అర్హతలైన ముదిరాజులకు లబ్ధి పొందేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోసుజాత ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, భాగ్య ముదిరాజ్, సుజాత ముదిరాజ్,గీత ముదిరాజులు పాల్గొన్నారు.


## లక్షల నిధులతో బాక్స్ డ్రైన్

- త్వరలో పనులు ప్రారంభిస్తాం
- ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి23(నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గురువారం అధికారులు స్థానిక నాయకులతో కలిసి మల్కాజిగిరి డివిజన్ లో పర్యటించారు. విష్ణుపురి ఎక్స్ టెన్షన్ లో ఎమ్మెల్యే చొరవతో ఒక కోటి అయిదు లక్షల వ్యయంతో బాక్స్ డ్రైన్ త్వరలోనే ఏర్పాటు కానున్న సందర్భంగా అధికారులతో కలిసి ఆయన పర్యటించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నియోజకవర్గ పరిధిలోని జరగవలసిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని, దాని ఫలితంగానే ఇప్పుడు కోటి అయిదు లక్షల బాక్స్ డ్రైన్ పనులు జరుతున్నాయని, ఇక పై అన్ని పనులను ప్రారంభించుకునే విధంగా ప్రణాళికతో ముందుకు సాగుతామని, ప్రభుత్వంలో నిధుల కొరతతో పనుల్లో జాప్యం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఈఈ మహేష్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మురుగెశ్, సతీష్,రాములు, రవీందర్, వేణుయాదవ్, శ్రీకాంత్, సురేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, వివీఎస్ఎన్ శర్మ తదితరులు ఉన్నారు.

## లారీ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడిగా నల్ల



**అల్వాల్, జనవరి 23 (నినాదం న్యూస్):** అల్వాల్ లారీ అసోసియేట్ కమిటీ అధ్యక్షుడుగా నల్ల బలవంత రెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లోతుకుంట అల్వాల్ లారీ అసోసియేషన్ కమిటీ కి చెందిన విజయ గణపతి దేవాలయం రిజిస్టర్ నెంబర్ 14 56 /2015 కమిటీ ఏకాభిప్రాయంతో నల్ల బలవంత రెడ్డిని నూతన అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగిందని కమిటీ తీర్మానం చేశారు. ఇదివరకు ఉన్న ప్రెసిడెంటుకే ప్రకాష్ బాబు అవకతవకలకు పాల్పడినందుకు కమిటీ ఏకాభిప్రాయంతో తొలగించి నూతనంగా నల్ల బలవంత రెడ్డిని ఎన్నుకున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఇది అందరి ఆమోదం మేరకే చర్యలు తీసుకున్నట్లు సభ్యులు తెలిపారు. బలవంత రెడ్డిని విజయ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. త్వరలో మిగిలిన కమిటీ సభ్యులను అందరి సహకారంతో ఎన్నుకోవడం జరుగుతుందని నూతన అధ్యక్షుడు నల్ల బలవంతు రెడ్డి తెలిపారు.


## దరఖాస్తులకు ఆహ్వానం

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 22 (నినాదం న్యూస్):** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఇందల్వాయి - ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రధానాచార్యులు రమేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి ప్రవేశాలకు ఫిబ్రవరి 16వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇందల్వాయి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో 6వ తరగతిలో బాలికలకు 30 సీట్లు, బాలురకు 30 సీట్లు ఖాళీలు ఉన్నాయని, ఆసక్తిగల అభ్యర్థులు https://tsemrs.telangana.gov.in లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## మంజూరైన గురుకుల భవనాల పనులు ప్రారంభించండి

- అధికారులతో కలెక్టర్లు ప్రతీక్ జైన్, సిక్తా పట్నాయక్

**కొడంగల్ జనవరి23(నినాదం న్యూస్):** మంజూరు అయిన నిర్మాణ పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. గురువారం కడా కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వికారాబాద్, నారాయణపేట జిల్లా కలెక్టర్ లు ప్రతీక్ జైన్, శిక్తా పట్నాయక్ లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటికే మంజూరైన వివిధ నిర్మాణ పనులను వెంటనే మొదలు పెట్టాలన్నారు. మంజూరు అయిన బీసీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల నిర్మాణ పనులను వెంటనే మొదలుపెట్టాలని తెలిపారు. బొంరాస్ పేట, గుండు మాల్ మండలాల్లో చేపట్టే సమీకృత పాఠశాల భవనాలను వారంలోపు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ లు ఉమా హారతి, గరిమ నరుల, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, నారాయణ పేట ఆర్డీఓ రామచందర్, పంచాయతి రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత్ నాయక్, ఈడబ్ల్యూఐడిసి ఇఇ వై.వి రాంకుమార్, డిఇ రాజు, ఇంజినీరింగ్ విభాగం ఇఇ, డిఇ తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు యాదవ్




**ఖమ్మం, జనవరి23( నినాదం న్యూస్):** అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్,కీ. శే చిత్తారు శ్రీహరి,విశ్వనాథ్ ల తండ్రిగారైన చిత్తారు హుస్సేన్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదినకర్మ, కార్యక్రమాలలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారి చిత్రపటానికి గురువారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, పాల్గొని కార్యక్రమం ప్రారంభం నుండి చివరి వరకు వచ్చిన అతిథులకు భోజనాది కార్యక్రమాలు స్వయంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో చిత్తారు ఇందుమతి రాష్ట్ర నీటిపారుదల శాఖ సంస్థ చైర్మన్ మువ్వ విజయబాబు డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దినేని స్వర్ణకుమారి ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, మలీదు వెంకటేశ్వర్లు మలీదు నాగేశ్వరరావు, షేక్ పతే మహమ్మద్ కూరాకుల నాగభూషణం పగడాల నాగరాజు కూరాకుల వల్లరాజు జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, లోడిగ వెంకన్న దుబాకుల శ్రీనివాస్, మేకల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, గుమ్మా రోశయ్య బండారి ప్రభాకర్, పొదిలి సతీష్ గంజి సూర్యనారాయణ, కనక బండి విజయలక్ష్మి పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్, హుస్సేన్, పొదిలి తిరుపతిరావు, మొరిమేకల కోటయ్య చేతుల నాగేశ్వరరావు తోడేటి లింగరాజు, కన్నెబోయిన రవి వంశీ సప్పిడి వెంకటేశ్వర్లు వాకదాని శ్రీను చందు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం



**మహేశ్వరం, జనవరి 23 (నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో గ్రామ సభ ఇందిరమ్మ రాజ్యం లో ఇంటింటా సౌభాగ్యం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకతకు ప్రాధాన్యతనిస్తూ మైసిగండి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణ రెడ్డి సూచన మేరకు అధికారులు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలి ఎవ్వరు అధైర్య పడొద్దు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే విషయాన్ని ప్రజలు మర్చి పోవద్దని తెలియజేస్తూ....ఈ కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, హిరసింగ్ నాయక్, జవర్ లాల్ నాయక్, మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్, రామావత్ తులసిరాం, స్టాలిన్ కిషన్, తులసిరామ్ నాయక్, ఎస్ వినోద్, రెడ్డి నాయక్, రాందాస్, స్వాతి, సాయి, సృజన్, చిన్న, ప్రవీణ్, జాంగిర్, సుధీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులకు ఘన సన్మానం



**మహేశ్వరం, జనవరి 23 (నినాదం న్యూస్):** జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. అగ్రిహబ్ వద్దకు చేరుకున్న హుస్సేన్ కి ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. తర్వాత హుస్సేన్ నాయక్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో ఎస్టి ఉద్యోగులు, విద్యార్థులతో సమావేశమయ్యారు. వారి వినతుల్ని, విజ్ఞప్తుల్ని తీసుకున్నారు. తర్వాత హుస్సేన్ నాయక్ ఉపకులపతి ఆల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డి. శివాజీ, ఇతర విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశమయ్యారు. తన దృష్టికి వచ్చిన అనేక విషయాల గురించి వివరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. తాను ఈ మధ్యనే విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టానని ఆల్దాస్ జానయ్య వివరించారు. అలాగే తాను ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ మూడు నెలలో విశ్వవిద్యాలయంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టాక ఎస్టీ కమిషన్ సభ్యులు విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం సంతోషదాయకమన్నారు. ఈ మధ్యనే విశ్వవిద్యాలయం వజ్రోత్సవ ఉత్సవాల్ని కూడా ఘనంగా నిర్వహించామన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల అంశాల్ని దశలవారీగా పరిష్కరించడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు జానయ్య వివరించారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ పంపిణీ
- ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా
- రామాయంపేట పట్టభద్రులతో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 23 (నినాదం న్యూస్ ):** ప్రైవేటు విద్యాసంస్థల ప్రతి నిధిగా తాను పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్నా ని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతగా తనకు మద్దతు తెలపాలని కోరారు.. తాను ఎమ్మెల్సీ గెలిస్తే విద్యారంగంలో నూతన ప్రమాణాలకై కృషి చేస్తానని వెల్లడించారు.. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మండలిలో గలమెత్తుతానని వెల్లడించారు.. ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రతతో పాటు వారికి హెల్త్ కార్డులు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు... ప్రైవేటు జూనియర్ ,డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు... నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు తాను ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు.. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల గ్రంధాలయాలను సందర్శించి చాలాచోట్ల మౌలిక సదుపాయాలు కల్పించాలని... కొన్నిచోట్ల దూర ప్రాంతాల నుండి గ్రంధాలయాలకు వచ్చే విద్యార్థుల విజ్ఞప్తి మేరకు తాను స్వచ్ఛంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ ను కూడా అందించినటు వెల్లడించారు.. ప్రైవేటు విద్యారంగం నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు.. రాజకీయ రంగంలో కూడా నూతన కురవడిని సృష్టిస్తానని పేర్కొన్నారు..రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి ఫణిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర పోరాటంలో సుభాష్ చంద్రబోస్‌ది కీలకపాత్ర

### -డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, జనవరి 23(నినాదం న్యూస్):** సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నగరంలోని చొప్పదండి రోడ్డులో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్ , డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ , అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి , వైద్యుల అంజన్ కుమార్, అర్ష మల్లేశం. పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినామని ,దేశ స్వాతంత్రము కోసం చంద్రబోసు గారు కీలక పాత్ర పోషించినారని, ఆజాద్ హింద ఫౌజ్ ను స్థాపించి దేశ స్వాతంత్రం కోసం ఎంతగానో పాటు పడ్డారని ఆయన చూపిన బాటలో నేటి యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్యాల సుజిత్ కుమార్, అజీమ్ మహమ్మద్, ముస్తాక్ అహ్మద్, కలువల రాంచందర్, అమీర్, కుర్ర పోచయ్య, విక్టర్, పెద్ది గారి తిరుపతి, వంగల విద్యాసాగర్, రోళ్ళ సతీష్, సలీముద్దీన్, ముక్క భాస్కర్ , షబానా మహమ్మద్ అనీఫ్, ముల్కల కవిత యోనా, సత్తినేని శ్రీనివాస్, యనమల మంజుల, దీకొండ శేఖర్, దండి రవీందర్, పర్వత మల్లేశం ,హసీనా ,బషీర్, మాదాసు శ్రీనివాస్ ,మహమ్మద్ చాంద్, స్వప్న శ్రీ , కాడే రఘు, అశోక్, శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గ్రామసభలు ఉత్తముచ్చటేనా...?

- రానున్న ఎన్నికల స్టంట్ కోసమే గ్రామ సభలు
- తూతూ మంత్రంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం సిగ్గుచేటు
- ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్, జనవరి 23(నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ .హెూటల్ తారక్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బూటకపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక మొండిచెయ్యి చూపిన కాంగ్రెస్‌పై ప్రజల్లో ఆగ్రహం వెల్లువెత్తుతూనే ఉన్నదని మాజీ మేయర్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మండిపడ్డారు. అర్హతలు ఉన్నా గతంలోనూ దరఖాస్తు చేసుకున్నా జాబితాలో పేర్లు రాలేదని, లబ్ధిదారులుగా ఎంపిక చేసిన వారికి రశీదు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు కేవలం ఎన్నికల స్టంట్ కోసమే అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు అనర్హులను ఎంపిక చేశారని, రుణమాఫీ, పింఛన్లు అందడం లేదని, మహాలక్ష్మి డబ్బులను ఎప్పుడు పంపిణీ చేస్తారని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆయా గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించడమే కనిపించిందని ఆయా గ్రామాల్లో ఎదురైన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అధికారులు, పజాప్రతినిధులు తలలు పట్టుకున్నారని , పలుచోట్ల సర్వే సరిగ్గా లేదని, అవకతవకలు జరిగాయని అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు . ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవరిస్తుంది.ఉన్నవారికే ఇండ్లిస్తరా? గరీబోళ్లను పట్టించుకోరా ' అంటూ సర్దార్ రవీందర్ సింగ్ ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రజా సమస్యలను పరిగణనలోకి తీసుకుని గ్రామ సభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పారదర్శకంగా దృష్టిసారించి అర్హులకే పథకాలను అమలు చేయాలని సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్, ఎడ్ల అశోక్, పొన్నం అనీల్ గౌడ్, కెమసారం తిరుపతి, పెండ్యాల మహేష్, మేకల చంద్రశేఖర్ యాదవ్, తూల భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

## నేడు కరీంనగర్‌కు కేంద్ర మంత్రి కట్టర్ రాక

### -బండి సంజయ్‌తో కలిసి అబివృద్ధి పనులను ప్రారంభించనున్న కట్టర్

**కరీంనగర్, జనవరి 23(నినాదం న్యూస్):** కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ రేపు ఉదయం 10.30 గంటలకు కరీంనగర్ కు రానున్నారు. రేపు ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ లోని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ కేంద్ర మంత్రికి స్వాగతం పలుకుతారు. అక్కడి నుండి నేరుగా పొంగులేటి, పొన్నంతో కలిసి కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ ప్రత్యేక హెలికాప్టర్ లో కరీంనగర్ లోని స్పోర్ట్స్ స్కూల్ కు చేరుకుంటారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అక్కడ కట్టర్ కు ఘన స్వాగతం పలుకుతారు. అనంతరం సంజయ్ తో కలిసి నేరుగా ఆర్ అండ్ బి గేస్ట్ హౌజ్ కు వస్తారు. అక్కడి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం బండి సంజయ్, రాష్ట్ర మంత్రులతో కలిసి ఉదయం 11 గంటలకు తెలంగాణ చౌక్ కు విచ్చేసి రూ.8.2 కోట్లతో మల్టీపర్పస్ స్కూల్ లో చేపట్టిన పార్క్ పనులను ప్రారంభిస్తారు. అక్కడి నుండి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం వద్దకు వెళతారు. రూ.22 కోట్లతో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్, అనుబంధ పనులను ప్రారంభిస్తారు. అక్కడి నుండి హౌజింగ్ బోర్డు కాలనీకి వెళతారు.

# కాలేజీ అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తా

- కొండల్ రావు సారంటే మా అందరికీ హడల్
- ఎస్సారార్ కాలేజీ అంటే గుర్తొచ్చేది కొట్లాటలు విజయాలు
- అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే
- ఎస్సారార్ కళాశాలలో 3 పుస్తకాలను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, జనవరి 23(నినాదం న్యూస్ ):** ప్రముఖ రచయితలు డాక్టర్ వెలిచాల కొండల్ రావు, డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ రచనలు తమకు ఆదర్శమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. వారి రచనలు తమకు పాఠాలే కాకుండా అప్పుడప్పుడు గుణపాఠాలు కూడా అవుతాయని వ్యాఖ్యానించారు. సమాజంలో నైతిక విలువలు, కుటుంబ బంధాలు పతనమవు తున్నాయని, రచయతలు, కవులు తమ రచనలతో మళ్లీ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సమాజంలో జరిగే చెడును, అవాస్తవాలను ఖండించకపోవడం కూడా తప్పే అవుతుందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ధర్మం అనేది ఆధారంగా రచనలు, కవిత్వాలు రాయాలని కోరారు. ఈరోజు ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల సెమినార్ హాలులో డాక్టర్ గంద్ర లక్ష్మణరావు రచించిన "రామాయణ కల్పవృక్షం,లోకానుశీలనం" డాక్టర్ మండలోజు నర్సింహాస్వామి రచించిన 'డాక్టర్ వెల్చాల కొండల్ రావు జీవితం వ్మాయ సేవ ప్రొఫెసర్ కలువకుంట రామక్రిష్ణ గారు "ఫ్రాగ్రన్స్ ఆఫ్ లైఫ్" పేరిట రచించిన ఇంగ్లీష్ అనువాద పుస్తకాలను బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ఎస్సారార్ కళాశాల అంటే నాకు గుర్తొచ్చేవి కొట్లాటలు...విజయ ధ్రువీకరణ పత్రాలే. ఈ కాలేజీలోనే నిరంతరం కొట్లాడుకునే వాళ్లం. అట్లాగే ఎస్సారార్ కళాశాల పరిధి కూడా నా కార్పొరేటర్ పరిధిలోనిదే. గెలిచిన ప్రతిసారి ఎన్నికల ధ్రువీకరణ పత్రాలు అందుకున్నది కూడా ఇక్కడే. కాబట్టి ఎస్సారార్ కళాశాల అభివృద్ధికి తప్పకుండా నావంతు క్రుషి చేస్తా. ముగ్గురు ఉద్దండులు తోపులు) రచించిన పుస్తకాలను నాలాంటి సామాన్యుడి చేతుల మీదుగా ఆవిష్కరించడం అద్రుష్టంగా, గర్వంగా భావిస్తున్నా. సామాన్యుడిని. రాజకీయ నాయకుడిని. మీ రాతలు, కవిత్వాలు సమాజానికి అద్దం పట్టేవే. మా అందరికీ పాఠాలే. కొన్నిసార్లు గుణపాఠాలుగా భావిస్తూ మా నడవడికను మార్చుకుంటాం. సమాజంలో జరిగే మంచి చెడులను ఎప్పటికప్పుడు మీ రచనలతో లేవనెత్తుతూ సమాజాన్ని అప్రమత్తం చేస్తారు. లోకం పోకడలపై మీరు సంధించే అక్షరాలు మాలాంటి వాళ్లకు ఎప్పటికప్పుడు హెచ్చరికలే. అందువల్లనే మేమంతా పండితుల మాటలను వింటూ ఉంటాం. అట్లాంటి గొప్ప పేరున్న పండితుల్లో నాకు బాగా నచ్చిన వారు మా కొండల్ రావు సార్, డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, డా" కలువకుంట రామకృష్ణ గార్లు. మీరంతా మాలాంటి వాళ్లందరికీ మార్గదర్శకులు. ఇగ కొండలరావు సార్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ తరానికి ఆదర్శం. వారి అంకిత భావం, వృత్తి నిబద్ధత మాలాంటి ఎందరికో ఆదర్శప్రాయం. వారి జీవితం గురించి, సాహిత్య సేవ గురించి రాయాలంటే పీహెచ్ డీ గ్రంథమైతది. 'జయంతి' పత్రిక నిర్వహణ కొండల్ రావు సార్ సాహిత్య సేవకు నిలువెత్తు నిదర్శనం. అన్నారు.

## సైదాబాద్ గ్రామసభలో ఉత్కంఠ

- దండం పెడతా సారు..
- లబ్ధిదారులకు న్యాయం చేయండి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యర్థన
- భారీ బందోబస్తు మధ్య గ్రామసభ



**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్) :** దండం పెడుతున్న సారు.. మా లబ్ధిదారులకు న్యాయం చేయండి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయండి సారు అంటూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైదాబాద్ లో జరిగిన గ్రామసభలో అధికారులకు దండం పెడుతూ మొరపెట్టుకున్నారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామ సభలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొంటారని ముందస్తు సమాచారంతో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసులకు పువ్వులు ఇస్తూ తమను కొట్టకండి సారు అంటూ విజ్ఞప్తి చేశారు. గ్రామసభలో ప్రజలు అధికారులను నిలదీశారు. తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవని ప్రశ్నించారు.సర్పంచ్ ఎన్నికల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని వెంటనే అర్హులందరి పేర్లు జాబితాలో పెట్టీ అర్హులైన వారందరికీ ఇళ్లు ఇవ్వలన్నారు. వీణవంక మండలం చల్లుర్, జమ్మికుంట మండలం సైదాబాద్ లో జరిగిన గ్రామ సభల్లో ఎమ్మల్యే కౌశిక్రెడ్డి వర్గానికి మూడు వేల ఐదు వందల ఇల్లు కేటాయిస్తే నియోజక వర్గం లో నూట ఆరు గ్రామ పంచాయతీలకు గ్రామానికి ఇరవై ఇల్లు మాత్రమే వస్తాయని అటువంటప్పుడు మూడు వందల పేర్లు జాబితా లో ఎలా పెట్టారని అధికారులను నిలదీశారు . అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పూర్తి అయిందని చెప్తున్నా ఇప్పటికీ గ్రామాలలో 50 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందని, వానాకాలం యాసంగిలో రైతుబంధు డబ్బులు ఇంకా అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు నాలుగు వేల రూపాయల ఫించన హామీ ఇచ్చి అమలు చేయకపోవడం సరైన పద్ధతి కాదని ఇతర రాష్ట్రాల్లో పెన్షన్ అమలవుతున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు.

## సైదాబాద్ గ్రామసభలో ఎమ్మెల్యేకు చుక్కెదురు

- పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు రాలే..
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని నిలదీసిన స్థానికులు



**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్) :** పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని ఇప్పుడొచ్చి మైకు పట్టుకుని మాట్లాడుతున్నావా అంటూ జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామానికి చెందిన గ్రామస్తులు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో గ్రామ సభ జరుగుతుండగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అక్కడికి రాగానే గ్రామస్తులు గత ప్రభుత్వ కాలంలో తమకు ఎలాంటి లబ్ధి చేకూరలేదని, ఎన్నికల అప్పుడు మా వద్దకు వచ్చి ఇల్లు ఇస్తానని మాట చెప్పిన ఈ ఎమ్మెల్యే నే మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఇక్కడికి వచ్చి ప్రశ్నిస్తున్నాడంటూ పలువురు బహిరంగంగానే నిలదీశారు. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు బదులు ఓటు నోటాకు వేసిన బాగుండేదని, ఓట్లు వేయకపోతే చచ్చిపోతానని బెదిరించి తమను మోసం చేశాడని గ్రామ సభలో ప్రజలు చర్చించుకున్నారు. కొంతమంది ఏకంగా స్టేజికి దగ్గరగా ఉన్న గద్దల పైకి ఎక్కి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని ప్రశ్నించేందుకు సిద్ధమయ్యారు. మీ ప్రభుత్వ హయాంలో ఏమి అభివృద్ధి జరగలేదంటూ బహిరంగంగానే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామసభ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ప్రజలు పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తుంది
- పూర్తిగా స్థలం లేని వారికి ఇండ్లు కట్టివ్వాలని ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది
- కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో ప్రజా పాలన గ్రామ సభకు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, జనవరి 23(నినాదం న్యూస్):** ప్రజలందరూ ఓపికతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ఇందిరమ్మ గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై నరేందర్ రెడ్డి మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతులకు పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని రైతు కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12, ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాళ్లు రప్పలు వ్యవసాయ యోగ్యత లేని భూములకు కొండలకు గుట్టలకు రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు ఇందులో నిజమైనటువంటి రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇస్తామని ఆనాడు కేసీఆర్ ఘోరంగా ప్రజలను మోసం చేసి వంచించారన్నారు. దశలవారీగా ఏందిరమ్మ ఇళ్లకు బిల్లులను చెల్లిస్తామని చెప్పారు. పూర్తిగా స్థలం లేని వారికి ఏం చేయాలనని ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుంది అన్నారు. ప్రజలందరూ ఎవరు ఆందోళన చెందకుండా ఓపికతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను దరఖాస్తు చేసుకొని సంక్షేమ ఫలాలను పొందాలని పిలుపునిచ్చారు. గత బి ఆర్ ఎస్ పాలన అవినీతి మయంగా మారిందని విమర్శించారు. టిఆర్ఎస్ దొంగల ముఠా లక్షల కోట్లు దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. అందుకే ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ విశ్వసనీయత కోల్పోయిందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, ఏఈఓ సూచ్చారిత,పంచాయతీ సెక్రటరీ మహేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు దీకొండ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ అశోక్ పాల్గొన్నారు.

## బ్యాంకర్లతో సమన్వయ సమావేశం నిర్వహించిన కమిషనర్




**కరీంనగర్, జనవరి 23(నినాదం న్యూస్ ):** కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు గురువారంనాడు బ్యాంకు అధికారులు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పలు బ్యాంకుల అధికారులు పోలీసు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, పలు అంశాలపై చర్చించారు. నగదు రవాణా ఎటిఎం ల యందు నగదు నింపడం , సీసీ ఫుటేజ్ నిర్వహణ, సెక్యూరిటీ గార్డ్ నియమించుట , అలారం వ్యవస్థ, రాత్రి భద్రత వంటి అంశాలపై బ్యాంకు అధికారులు తీసుకుంటున్న భద్రత చర్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ బ్యాంకు అధికారులు పాటించాల్సిన నియమాలను సూచించారు. బ్యాంకు ఏటీఎం ప్రాంగణాల వెలుపల ప్రత్యామ్నాయ ఎన్విఆర్, డివిఆర్ లతో సీసీ కెమెరాల ఏర్పాటు. కస్టమర్ ఫేస్ మాస్క్ హెల్మెట్ ధరించి ఎటిఎం బ్యాంకులోకి ప్రవేశించకుండా సెక్యూరిటీ గార్డు నిర్ధారించుకోవాలి.

## నేడు మల్యాలలో ప్రజా పాలన గ్రామసభ

**మల్యాల, జనవరి 23( నినాదం న్యూస్):** ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను అమలు చేయబోతుంది గ్రామంలో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు, ఈ పథకాల కింద సహాయం అందించాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశమని మల్యాల పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం ప్రజా పాలన గ్రామసభ మల్యాల లోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని అంతేకాకుండా ప్రజా పాలనలో దరఖాస్తు చేయనివారు జాబితాలో పేరు లేని వారు కూడా ఈ గ్రామ సభలో దరఖాస్తు చేయవచ్చని కార్యదర్శి వివరించారు.

## కస్తూర్బా పాఠశాలలో మాదకద్రవ్యాల పై అవగాహన

### -జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్):** యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తులను నాశనం చేసుకోకూడదని జమ్మికుంట సీఐ వరగంటి రవి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట సిఐ రవి, మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి తల్లిదండ్రులు కలలు కన్న కలలను సాకారం చేయకుండా వారి భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువగా ఉంటుందని యువత చెడువసనాలకు అలవాటు పడకుండా వారి పురోభివృద్ధి దిశగా ప్రయాణించాలని కోరారు. అదేవిధంగా సైబర్ నేరాలు ఎక్కువగా అవుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ తో పాటు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ 137వ జయంతి వేడుకలు



**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో సుభాష్ చంద్రబోస్ 137వ జయంతి వేడుకలను బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధిలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు,మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.కొలకాని రాజు, జీడి మల్లేష్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ కి జయంతి తప్ప వర్ధంతి లేని ఏకైక స్వాతంత్ర్య వీరుడని,ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింస మార్గంలో స్వాతంత్ర్యం సాధించాలని పోరాడుతుంటే కేవలం అహింస ద్వారా స్వాతంత్ర్యం సాధించలేమని సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయుడు అని కొనియాడారు. దేశ యువతకి నాకు మీ రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని, ఒక వ్యక్తి మరణించవచ్చు కానీ అతని ఆలోచన ఇంకో వంద మందికి స్ఫూర్తిని ఇస్తుందని యువతకు పిలుపునిచ్చారు. అతని మరణం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయిందని ఈరోజు తన పేరు మీద దేశవ్యాప్తంగా పరాక్రమ దివాస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పం మధు, మోడం రాజు ఇటుకాల స్వరూప,కొండ్ల నగేష్,రాచపల్లి ప్రశాంత్,కేశ స్వరూప బూరుగుపల్లి రాము, శ్రివర్తి అఖిల్, శ్రీవర్తీ ప్రవీణ్,ఉడుగుల మహేందర్,కొలకాని అరవింద్, గట్టు రాకేష్,ముకుంద సుధాకర్, అప్పల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## వామును తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

మన వంటి ఇంటి పోపు దినుసుల జాబితా చూస్తే అందులో మనం వాడే దినుసులు చాలానే ఉంటాయి. వాటిల్లో వాము కూడా ఒకటి. వామును మనం తరచూ పోపు దినుసులుగా ఉపయోగిస్తుంటాం. అయితే ఆయుర్వేద పరంగా చూస్తే వాము మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. వామును తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. వాములో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే పలు రకాల అనారోగ్య సమస్యలకు, వ్యాధులకు వాము చక్కని ఔషధంగా పని చేస్తుందని వారు అంటున్నారు. వాము రుచి ఘాటుగా ఉంటుంది. అందుకని దాన్ని నేరుగా తినలేని వారు కాస్త ఉప్పు చల్లి తినవచ్చు. అలా తిన్న వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిని తాగాలి. ఇలా వామును తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.

రోగ నిరోధక వ్యవస్థకు.. వామును నమలడం వల్ల నోట్లోని బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో చిగుళ్ల వాపులు తగ్గుతాయి. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. నోరు, దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. వాములో థైమోన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ మైక్రోబియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. అందువల్ల వామును తింటే బ్యాక్టీరియా, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. వ్యాధులకు వ్యతిరేకంగా శరీరం పోరాడే శక్తి లభిస్తుంది. రోజూ వామును తినడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉండాలనుకునే వారు వామును రోజూ తింటే ఫలితం ఉంటుంది.

కడుపు నొప్పి.. వాములో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల కడుపు నొప్పికి వాము దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఇది అన్ని రకాల కడుపు నొప్పులను తగ్గిస్తుంది. స్త్రీలకు రుతు సమయంలో వచ్చే కడుపు నొప్పి సైతం తగ్గిపోతుంది. దీని వల్ల ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆస్తమా, బ్రాంకైటిస్, జలుబు ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తుంది. వామును పొడి చేసి ఒక వస్త్రంలో చుట్టి వాసన పీలుస్తుంటే ఆయా సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది.

జీర్ణ వ్యవస్థకు.. వామును తినడం వల్ల పొట్లో ఆమ్లాలు తటస్థీకరించబడతాయి. దీంతో గుండెల్లో మంట, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. గ్యాస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే వామును తినడం వల్ల జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడకుండా చూసుకోవచ్చు. అజీర్ణం తగ్గిపోతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. ఈ సమస్యలు రాకుండా ఉండాలంటే భోజనం చేసిన అనంతరం వామును తినాలి. దీంతో ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. ఇలా వామును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

అవని

షాక్ అబ్జార్బర్స్ వాహనాలను కుదుపులు లేకుండా ప్రయాణించేలా సహకరిస్తాయి. మనిషిలో వెన్నెముకలో ఉండే డిస్క్ కూడా అంతే. మనిషి నడవడం, కూర్చోవడం, పరిగెత్తడంలో ఇబ్బందులు పడ కుండా దోహదం చేస్తాయి. ఏవైనా కారణాల వల్ల డిస్క్‌లో సమస్య ఏర్పడితే మనిషికి శారీరకంగా ఎన్నో సమస్యలు తలెత్తుతాయి. దీంతో కూర్చోవడం కష్టమైపోతుంది. సరిగ్గా నిలబడటం కలగా మారుతుంది. నడవడం నరకంగా ఉంటుంది. కాబట్టి, మన ఉనికికి కీలకమైన డిస్క్ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి.





# డిస్క్‌లు జారిపోవద్దు.. జాగ్రత్త!

ఈమధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలామంది నడుమునొప్పి, మెడనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఉరుకుల పరుగుల జీవనం, గంటల కొద్దీ కంప్యూటర్ల ముందు కూర్చునే ఉద్యోగాలు, సరైన పర్యవేక్షణ లేని కసరత్తులు, గుంతలు ఉన్న రోడ్లపై ప్రయాణం మొదలైన కారణాల వల్ల ఇలాంటి రుగ్మతలు దాపురిస్తున్నాయి. చాలామందికి వీటికి గల కారణాలు తెలియవు. దీంతో పెయిన్ కిల్లర్స్‌తో కాలం గడిపేస్తారు. సమస్య ముదిరిపోయాక గానీ డాక్టర్లను సంప్రదించడం లేదు. డిస్క్, స్పాండిలోసిస్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో... అసలు ఈ డిస్క్, స్పాండిలోసిస్ అంటే ఏంటి? నడుమునొప్పి, మెడనొప్పికి వీటికి గల సంబంధం, వీటి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, చికిత్స గురించి తెలుసుకుందాం.

**డిస్క్ అంటే ఏంటి?...** వెన్నెముకలో రెండు ఎముకల మధ్య ఉండే గుజ్జు వంటి పదార్థాన్ని డిస్క్ అంటారు. వాహనాలకు షాక్ అబ్జార్బర్స్ ఎలానో మనిషికి డిస్క్ అలా పనిచేస్తుంది. ఎక్కువసేపు ఒకేచోట కూర్చోవడం వల్ల నడుము భాగంలో కండరాలు బలహీనపడతాయి. దీంతో డిస్క్‌కు సంబంధించిన ఇబ్బందులు త్వరగా తలెత్తే అవకాశం ఉంటుంది. ఎక్కువసేపు కూర్చుని ప్రయాణాలు చేయడం వల్ల, రోడ్ల మీద గుంతలతో శరీరం కుదుపునకు గురవడం వంటి కారణాలతో కూడా డిస్క్ సమస్యలు వస్తాయి. మితిమీరిన బరువులు ఎత్తడం, సరైన పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా వ్యాయామం చేయడం కూడా డిస్క్ ఆరోగ్యానికి మంచిది కాదు. సాధారణంగా వెన్నెముక ఎముకల మధ్యలో ఉండే గుజ్జు బయటికి వచ్చి, మెడభాగంలోని నరాలపై ఒత్తిడి చేయడం వల్ల నొప్పితోపాటు కాళ్లు, చేతులు బలహీనంగా మారే ముప్పు పొంచి ఉంటుంది. ఇంకా నడుము భాగంలో గుజ్జు బయటికి వచ్చి నరాలపై ఒత్తిడి చేసినప్పుడు కాళ్లలో విపరీతమైన నొప్పి వస్తుంది. దీన్ని సయాటికా అని పిలుస్తారు. వైద్య పరిభాషలో అయితే 'రాడిక్యులోపతి' అని కూడా అంటారు.

**స్పాండిలోసిస్...** వయసు కారణంగా వెన్నుపూస, డిస్క్‌లో వచ్చే మార్పులను స్పాండిలోసిస్ అంటారు. సాధారణంగా వయసు పెరుగుతున్న కొద్దీ డిస్క్‌లో నీటి శాతం తగ్గుతుంది. దీనివల్ల డిస్క్‌లో ఎలాస్టిసిటీ (సులువుగా కదిలే తత్వం) తగ్గుతుంది. ఫలితంగా ఎముకలు రాపిడికి గురై అరిగిపోతాయి. దీంతో నడుము లేదా మెడభాగంలో తీవ్రమైన నొప్పి, బిగుసుకుపోవడం (స్టిఫ్‌నెస్) వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. మామూలుగా అయితే 40 ఏండ్ల తర్వాత ఈ సమస్య మొదలవుతుంది. అలా కాకుండా ఏవైనా ప్రమాదాలు, గాయాలకు గురైన వారిలో చిన్న వయసులోనే స్పాండిలోసిస్ తలెత్తే అవకాశం లేకపోలేదు. ఇది సర్వైకల్ స్పాండిలోసిస్, లంబార్ స్పాండిలోసిస్ అని రెండు రకాలుగా ఉంటుంది.

**సర్వైకల్ స్పాండిలోసిస్...**
మెడ భాగంలో స్పాండిలోసిస్ ఏర్పడితే దానిని సర్వైకల్ స్పాండిలోసిస్ అంటారు. లక్షణాలు... మెడనొప్పి. స్టిఫ్‌నెస్ వల్ల మెడ తిప్పడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. కండ్లు తిరిగినట్టుగా అనిపిస్తుంది. చేతులు, భుజాల్లో నొప్పి. చేతులు, కండరాల్లో నొప్పి. కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు రావడం, మంటగా ఉండటం. కొంతమందిలో తీవ్రమైన ఎముకల బలహీనత ఏర్పడి నడవలేని పరిస్థితి తలెత్తుతుంది. లంబార్ స్పాండిలోసిస్. నడుము భాగంలో స్పాండిలోసిస్ ఏర్పడితే అది లంబార్ స్పాండిలోసిస్.

**లక్షణాలు...**
నడుము నొప్పి. కాళ్లలో నొప్పి, నడవలేక పోవడం. కాళ్లలో తిమ్మిర్లు రావడం, మంటగా ఉండటం. స్పాండిలోలిస్థెసిస్... వెన్నుపూసలో రెండు ఎముకలు ఒకదానిపై మరొకటి సమాంతరంగా ఉంటాయి. అయితే, వయసు పైబడటం లేదా ప్రమాదాలు జరగడం వల్ల ఎముకలు ముందూ వెనక్కి జరిగిపోతాయి. దీన్నే స్పాండిలోలిస్థెసిస్ అంటారు. లక్షణాలు... నడుముతోపాటు కాళ్లలో తీవ్రమైన నొప్పి. దీనివల్ల రోగికి నడవటం కష్టమైపోతుంది.

**ఆస్టియోపొరోటిక్ ఫ్రాక్చర్...** ఇది 70 ఏండ్లు దాటిన వారిలో వస్తుంది. వెన్నుపూస ఎముకలు పూర్తిగా బలహీనపడి, చిన్నపాటి గాయమైనా విరిగిపోతాయి. దీన్ని ఆస్టియోపొరోటిక్ ఫ్రాక్చర్ అని వ్యవహరిస్తారు.

**నిర్ధారణ పద్ధతులు....** స్పాండిలోసిస్, డిస్క్ సమస్యలకు సంబంధించిన నిర్ధారణ పద్ధతులు ఒకే విధంగా ఉంటాయి. అయితే, రోగి లక్షణాల ఆధారంగా అది స్పాండిలోసిసా లేక డిస్క్ సమస్యనా అనేది గుర్తిస్తారు. ఎక్స్-రే, ఎలక్ట్రోమయోగ్రఫీ (ఈఎంజీ)/ నర్వ్ కండక్షన్ వెలాసిటి (ఎన్‌సీవీ), ఎంఆర్ఐ, సీటీ-స్కాన్ వంటి పరీక్షల ద్వారా సమస్యను కచ్చితంగా గుర్తిస్తారు.

**రెండు రకాల చికిత్సలు...** మెడికల్ మేనేజ్‌మెంట్, సర్జికల్ మేనేజ్‌మెంట్ అని చికిత్సలో రెండు రకాల పద్ధతులు ఉంటాయి. మెడికల్ మేనేజ్‌మెంట్...
లక్షణాల ఆధారంగా చికిత్సను ప్రారంభిస్తారు. అదే సమయంలో ఫిజియోథెరపీ కూడా చేస్తారు. కొన్ని సందర్భాల్లో మందులు పనిచేయనప్పుడు మెడ, నడుము భాగంలో ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది.

**సర్జికల్ మేనేజ్‌మెంట్...** సమస్య తీవ్రంగా ఉండి, మందులతో తగ్గలేని స్థితిలో ఉంటే సర్జరీ చేయాలి. దీని ద్వారా బయటికి వచ్చిన గుజ్జు భాగాన్ని తొలగించి, నరాలపై పడే ఒత్తిడిని దూరం చేస్తారు. దీంతోపాటు నరానికి సరిపోయే స్థలాన్ని ఏర్పాటుచేస్తారు. ఈ సర్జరీని మైక్రోస్కోప్ లేదా ఎండోస్కోప్ పద్ధతులను ఉపయోగించి చేయవచ్చు. సూచించన జాగ్రత్తలు పాటిస్తూ ఫిజియోథెరపీ చేయించుకోవాలి. ఇక ఆస్టియోపొరోటిక్ ఫ్రాక్చర్స్ బాధితులకు మాత్రం 'ఆర్టిఫీషియల్ బోన్ సిమెంట్' ద్వారా వెన్నుపూస ఫ్రాక్చర్ సమస్యకు చికిత్స అందిస్తారు. అయితే, వెన్నెముక సమస్య అనగానే సహజంగానే భయం, ఆందోళన చెందుతారు. కానీ, అన్ని సందర్భాల్లో సర్జరీ అవసరం పడదు.

మార్కెట్

## జీవిత కాల గరిష్టానికి బంగారం ధర

### 11 నెలల్లోనే 32 శాతం పుత్తడి ధర పెరుగుదల..!



అంతర్జాతీయ సానుకూల పరిస్థితుల నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు ధగధగమని మెరుస్తున్నాయి. గురువారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ. 17 వృద్ధితో రూ.82,900లకు చేరుకుని తాజాగా మరో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం తులం బంగారం ధర రూ. 82,730 వద్ద ముగిసింది. గతేడాది ఫిబ్రవరి 23న రూ.62,720 పలికిన పది గ్రాముల బంగారం ధర గురువారం (2025 జనవరి 23) రూ.82,900 పలికింది. అంటే 11 నెలల్లోనే బంగారం బంగారం తులం ధర రూ. 20,180 (32.17 శాతం) పెరిగింది. వరుసగా ఏడో సెషన్‌లోనూ 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.170 పెరిగి రూ.82,500లతో తాజా జీవిత కాల గరిష్టాన్ని తాకింది. బుధవారం ఇదే బంగారం తులం ధర రూ.82,330 స్థిర పడింది. గత ఏడు సెషన్లలో 99.9 శాతం, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.2,320 చొప్పున వృద్ధి చెందింది. ఇదిలా ఉంటే గురువారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ.93,500 పలికింది. బుధవారం కిలో వెండి ధర రూ.94,000 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ గిరాకీ గల బంగారానికి దేశీయ బులియన్ మార్కెట్లో రిటైలర్లు, జ్యువెల్లర్ల నుంచి డిమాండ్ పుంజుకోవడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో గురువారం గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం బంగారం ధర రూ.19 (0.02 శాతం) పెరిగి రూ.79,583లకు చేరుకుంది. మరోవైపు కిలో వెండి ఫ్యూచర్స్ ధర రూ.422 (0.46 శాతం) తగ్గి రూ.91,522 లకు చేరుకుంది. బుధవారం కిలో వెండి ధర రూ.91,944 వద్ద స్థిర పడింది. అంతర్జాతీయ మార్కెట్లలో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 13.20 డాలర్లు (0.48 శాతం) తగ్గి 2,757.70 డాలర్లకు చేరుకుంది. యూఎస్ డాలర్, యూఎస్ ట్రెజరీ బాండ్ల ధరల్లో రికవరీతో బంగారం ధరలు ఫ్లాట్ నుంచి నెగెటివ్‌గా మారాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమొడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. బుధవారం యూఎస్ డాలర్ ఇండెక్స్, ట్రెజరీ బాండ్లు పాజిటివ్‌గా ముగిశాయి. దీనివల్ల గురువారం బంగారం ధర పెరిగిందని సౌమిల్ గాంధీ తెలిపారు. వచ్చే ఒకటి, రెండు రోజుల్లో బంగారం రికార్డు గరిష్టాలకు చేరుతుందని అగుమెంట్ రీసెర్చ్ హెడ్ రెనిషా చైనానీ చెప్పారు. వివిధ దేశాల నుంచి దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కూడా బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పుంజుకోవడానికి కారణమయ్యాయి. సిల్వర్ కామెక్స్‌లో ఔన్స్ వెండి ధర 1.03 శాతం పతనంతో 31.10 డాలర్లు పలికింది. కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించారని రెనిషా చైనానీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించే విధానాలతో ద్రవ్యోల్బణం పెరిగిపోయే అవకాశం ఉందని, యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్లు తగ్గించకపోవచ్చునని చెప్పారు. ప్రపంచంలోనే కెనడాలోనే ఎక్కువగా వెండి తయారవుతుంది. మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వెండిపై ట్రంప్ సుంకాలు విధిస్తారా..? లేదా..? అన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది.




# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్పల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మొదలైన మార్కెట్లు.. చివరి వరకు గ్రీన్ మార్క్‌లోనే కొనసాగాయి. క్రితం సెషన్ పోలిస్తే సెన్సెక్స్ 76,414.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,202.12 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 76,743.54 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. ట్రేడింగ్‌లో దాదాపు 2,017 షేర్లు లాభాలపడ్డాయి. మరో 1,780 షేర్లు పతనమయ్యాయి నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమెంట్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభపడ్డాయి. బీపీసీఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పవర్ గ్రిడ్ కార్ప్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు రెండుశాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం పెరిగింది. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మీడియా, ఫార్మా రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి. మరోవైపు ఆయిల్, గ్యాస్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు నష్టపోయాయి






## మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25..

దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో బుధవారం రాత్రి వీటిని మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. ఎస్25, ఎస్25 ప్లస్, ఎస్25 అల్ట్రా పేరిట ఈ ఫోన్లను పరిచయం చేసింది. మరిన్ని ఆధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త సిరీస్ ఫోన్ల ధర, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

ఎస్25, ఎస్ 25+ ఫోన్ల ధర, ఇతర వివరాలు.. సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25, ఎస్ 25+ ఫోన్లు 12జీబీ ర్యామ్+256జీబీ స్టోరేజ్, 12జీబీ+512జీబీ వేరియెంట్లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఫోన్లు ఐస్‌బ్లూ, మింట్, సిల్వర్ షాడో కలర్స్‌లో లభించనున్నాయి. ఎస్25లో 6.2 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ డైనమిక్ అమోలోడ్ డిస్‌ప్లే, 120Hz రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. ఇక ఎస్25+లో 6.7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7పై పనిచేస్తాయి. 50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది. ఇక ఎస్ 25 ఫోన్లో 25 వాట్స్‌కి సపోర్ట్ చేసే 4000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. అదేవిధంగా ఎస్ 25+లో 45 వాట్స్‌కు సపోర్ట్ చేసే 4,900 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ రెండు ఫోన్లు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఏడేళ్ల వరకూ సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇచ్చారు. ధర విషయానికొస్తే.. భారత్‌లో ఎస్ 25 ఫోన్ల ప్రారంభ ధర రూ.80,999గా ఉంది. ఎస్ 25+ బేసిక్ మోడల్ ధర రూ.99,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇక ఈ ఫోన్లు ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు కంపెనీ ప్రకటించింది.

ఎస్ 25 అల్ట్రా ఫోన్ల ధర, ఇతర వివరాలు.. ఎస్ 25 అల్ట్రా .... మూడు వేరియంట్లలో లభించనుంది. 12జీబీ ర్యామ్ + 256జీబీ స్టోరేజ్, 12జీబీ ర్యామ్ + 51జీబీ స్టోరేజ్, 12Gజీబీ ర్యామ్ + 1టీబీ స్టోరేజ్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు. ఈ ఫోన్ల ధరలు రూ.1,29,999 నుంచి ప్రారంభమవుతాయి. టైటానియం బ్లాక్, గ్రే, సిల్వర్‌బ్లూ, వైట్ బ్లూ రంగుల్లో లభిస్తాయి. 6.9 ఇంచెస్ డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, 2,600 నిట్స్ బ్రైట్‌నెస్, 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేటు ఉంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్, అండ్రాయిడ్ 15 ఓఎస్ ఆధారిత వన్ యూఐ 7తో ఇది పని చేస్తుంది. దీనికి కూడా 7 ఏళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇవ్వనున్నారు. ఇందులో 45 వాట్స్‌కి సపోర్ట్ చేసే 5000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఇందులో అధునాతనమైన కెమెరా ఫీచర్లు ఉన్నాయి. మొత్తం వెనక వైపు 4 కెమెరాలు ఇచ్చారు. 200 ఎమ్‌పీ ప్రైమరీ కెమెరా, 50 ఎమ్‌పీ అల్ట్రా వైడ్ కెమెరా, 50 ఎమ్‌పీ టెలీ ఫొటో కెమెరా, 10 ఎమ్‌పీ టెలిఫొటో కెమెరా అమర్చారు. సెల్ఫీ కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది.

## ఫిబ్రవరి నుంచి మారుతి కార్ల ధరలు పెంపు..

ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి వచ్చే నెల నుంచి వివిధ మోడల్ కార్ల ధరలు రూ.32,500 చొప్పున పెంచుతున్నట్లు గురువారం ప్రకటించింది. ఇన్‌పుట్ కాస్ట్‌లు, ఆపరేషనల్ ఖర్చులు పెరిగిపోవడంతో వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ధరల పెంపు అమల్లోకి వస్తుందని మారుతి సుజుకి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. సవరించిన ధరల ప్రకారం మారుతి సుజుకి సెలెరియో రూ.32,500, ప్రీమియం మోడల్ ఇన్‌విక్టో ధర రూ. 30,000 పెరుగనున్నది. మారుతి సుజుకి పాపులర్ మోడల్ వ్యాగన్‌ఆర్ రూ.15,000, స్విఫ్ట్ ధర రూ. 5,000 పెరుగుతుంది. ఇక పాపులర్ ఎస్‌యూవీల్లో బ్రెజా కారు ధరూ. 20,000, గ్రాండ్ విటారా రూ.25,000 పెరుగుతాయి. ఎంట్రీ లెవల్ స్మార్ట్ కారు ఆల్టో కే10 కారు ధర రూ.19,500, ఎస్ – ప్రెస్సో రూ.5,000 పెరుగుతుందని మారుతి సుజుకితన రెగ్యులేటరీలో తెలిపింది. ప్రీమియం కంపాక్ట్ మోడల్ కారు బాలెనో ధర రూ.9,000 పెరుగుతుంది. కంపాక్ట్ ఎస్‌యూవీ ఫ్రాంక్స్ ధర రూ.5,500, కంపాక్ట్ సెడాన్ కారు డిజైర్ ధర రూ.10,000 పెరుగుతుందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఎంట్రీ లెవల్ ఆల్టో కే10 కారు రూ.3.99 లక్షలు (ఎక్స్ షోరూమ్), ఇన్‌విక్టో రూ.28.92 లక్షలకు చేరుకుంది.



## ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గం గణేష్
- గర్రెపల్లి మోడల్ స్కూల్లో న్యాయ విజ్ఞాన సదస్సు




**సుల్తానాబాద్, జనవరి 23(నినాదం న్యూస్):** ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన పెంచుకోవాలి అని జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గం గణేష్ విద్యార్థు లకు సూచించారు.సుల్తానాబాద్ మండలం గర్రెప ల్లి గ్రామం లో గురువారం తెలంగాణ మోడల్ స్కూ ల్లో మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యం లో న్యా య విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ సివిల్ జడ్జ్ దుర్గం గణేష్ హాజరైమాట్లాడుతూ,విద్యార్థు లు చిన్ననాటి నుంచే క్రమశిక్షణను అలవాటు చే సుకోవాలని, ప్రతి విద్యార్థికి లక్ష్యంగా ఉండాలన్నా రు.లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని, లక్ష్యసాధనలో ఎన్నిసార్లు విఫలమైనా మరో అవ కాశం ఉందనే ఆశావాద దృక్పథంతో ఉండాలన్నా రు.అలాగే సోషల్ మీడియాకు దూరంగా ఉండాల ని,గంజాయి,మద్యం,సిగరెట్ దూరంగా ఉంటూ మంచి ఉన్నత విలువలు గల విద్యార్థుల తయారై దేశా అభివృద్ధి లో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోల్డిబల్బీ ర్కార్,అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాము లు గౌడ్, జనరల్ సెక్రెటరీ రమేష్,ఎజీపీడి.ఆంజనే యులుతోపాటున్యాయవాదులు,విద్యార్థులు ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ ల ప్రారంభోత్సవం
- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో నూతనంగా మహిళ పోలీస్ స్టేషన్,పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్,పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్,ఎలిగేడు పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు ముఖ్యమంత్రి ప్రకటించడం విదితమే.తెలంగాణ ప్రభుత్వం జి.ఓ విడుదల చేయడం జరిగిందనీ సీ.పి.తెలిపారు.దీనిలో భాగంగా నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు భవనాలు,స్థలాలు గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్,పెద్దపల్లి డీసీపీ చేతన,ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సీ.పీ. మాట్లాడుతూ,పెద్దపల్లి మహిళ పోలీస్ స్టేషన్ కోసం వ్యవసాయ మార్కెట్ లో, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కోసం భంధంపల్లి ప్రాథమిక పాఠశాల భవనంలో ప్రతిపాదించడం జరిగిందనీ తెలిపారు.పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ఇప్పుడు పోలీస్ స్టేషన్ లో కొనసాగుతున్న భవనం అదేవిదంగా ఉంటుదని,ఎలిగేడు పోలీస్ స్టేషన్ కోసం పాత ఎం.ఆర్.వో కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.అట్టి భవనాలు పోలీస్ స్టేషన్ లకు అనుగుణంగా మార్పులు చేస్తూ,పునరుద్దరణ పనులు చేయడం జరుగుతుంద అన్నారు.సంబందించి పనులు పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఆదేశాలు జారీ చేయడం కోసం సందర్శించడం జరిగిందని సీ.పీ, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏ.సీ.పీ. జి.కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి,ట్రాఫిక్ సీ.ఐ.అనిల్ కుమార్,పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు,జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్,సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు

- భూమిలేని రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




**పెద్దపల్లి రూరల్ జనవరి 23(నినాదం న్యూస్):** దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. గురు వారం కాల్వ శ్రీరాం పూర్ మండలంలోని మల్యాల గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభల ద్వారా నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇల్లు అందిస్తుందన్నారు.జాబితాలో పేర్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రేషన్ కార్డు విషయంలో గత ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి ఆదుకుంటుందన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇవ్వబోతుందన్నారు.రైతుల కోసం ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ రైతు దీక్షతో కాంగ్రెస్ ముందుకు రావడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని త్వరలోనే కొత్త పెన్షన్ల దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జాబితాలో లేని ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకుంటే 26 తేదీనే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,ఎంపీడీవో రామ్మోహన్ చారి,తసిల్దార్ ఎండి వకీల్,గ్రామ ప్రత్యేక అధికారి కోర్ మెర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి,గజనవేణి సదయ్య,ఎండి మునీర్,సబ్బానీ రాజమల్లు,మల్లారెడ్డి,దేవేందర్ రావు, మాదాసు సతీష్,బంగారి రమేష్, అల్లం దేవేందర్,రానవేనా శ్రీనివాస్,మరియు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ షెడ్యూల్ విడుదల

**పెద్దపల్లి, జనవరి 23(నినాదం న్యూస్)**
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి 2024-25 సంవత్సరమునకు గాను ఎస్.ఎస్.సి,మరియు ఇంటర్ ప్రవేశాలకు గాను దరఖాస్తు ఫైనల్ తత్కాల్ షెడ్యూల్ జనవరి 27 నుండి 29 వరకు విడుదల చేయడం జరిగిందని,తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి డైరెక్టర్ శ్రీపి.వి.శ్రీహరి తెలిపారు.ప్రవేశం కొరకు https://www.telanganaopenschool.org.ఆన్లైన్ దరఖాస్తు చేసుకోగలరు.అభ్యర్థులు ఆన్లైన్ దరఖాస్తు తరువాత తప్పని సరిగా అవసరమైన డాక్యుమెంట్స్ సంబంధిత సెంటర్ లో జేయాలని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి సి.హెచ్.వి ఎస్.జనార్ధన్ రావు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8309212661 లను సంప్రదించగలరని కోరారు.

## కరాటే పోటీలలో ప్రతిభ చాటుతున్న ఎంపీపీఎస్ విద్యార్థులు



**మంథని జనవరి 23 (నినాదం న్యూస్):** మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేట్ తెనుగుగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులు ఆల్ ఇండియా కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచారు. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన బెల్ట్ టెస్ట్ లలో పాఠశాలకు సంబంధించిన 8 మంది విద్యార్థులు వివిధ స్థాయిలలో పాటవాన్ని చూపించి రకరకాల బెల్టులను బంగారు, వెండి, కాంస్య పథకాలను సాధించారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు కరాటే శిక్షణ ను ఇస్తున్న శివాని మాస్టర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బహుత్ కిషోర్, ఉపాధ్యాయుడు లోకే రాజ్ పవన్ లు అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. ఉపాద్యాయులు విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ పిల్లల ప్రావీణ్యత కు తోడ్పడుతున్నారు. తెనుగుగూడెం పాఠశాల నుండి విద్యార్థులు కరాటే పోటీల్లో పథకాలు సాధించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజలను పట్టించుకోని గత బిఆర్ఎస్ పాలన

- ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి
- ఓదెల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- కొలనూరులో సింగిల్ విండో సొసైటీ ఏర్పాటు
- ఓదెల ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటల వైద్య సదుపాయం




**పెద్దపల్లి రూరల్ జనవరి 23 (నినాదం న్యూస్):** గడిచిన పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రన్ని పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోకుండా అధికారం నిర్వహించారు.సంవత్సర కాలంలోనే అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత దక్కిందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు.ఓదెల మండలంలో గురువారం రోజున శానగొండ,ఓదెల,కనగర్తి,పోత్కపల్లి, కొలనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా.రైతు భరోసా,కొత్త రేషన్ కార్డు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు అమలు కార్యక్రమంలో గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా హాజరైనా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రభుత్వం తలపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అమలులో అర్హులైన ప్రజలందరికీ న్యాయం జరుగుతున్నాయని, ఎవరి వద్దకు పైరవీలకు వెళ్లవద్దని సంక్షేమ పథకాలు ఎవరికి డబ్బులు ఇచ్చినా తీసుకున్న తాను కచ్చితంగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వర్తిస్తుందని రేషన్ కార్డులు కచ్చితంగా వస్తాయని, ఆయన వినిపించారు.పోత్కపల్లిలో త్రాగినీటి సమస్యను తొందర్లోనే తీరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. మండలం లోని అతి ముఖ్య గ్రామమైన కొలనూరుకు తొందర్లోనే సింగిల్ విండో సొసైటీని ఏర్పాటు చేస్తానని మండలాల ఏర్పాటులో భాగంగా సమయం వచ్చినప్పుడు మండలం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా కొలనూరు గ్రామస్తులకు వివరించారు.మండల కేంద్రం ఓదెలలో ప్రభుత్వ ఆసుపత్రిని 24 గంటల వైద్య సదుపాయం కోసం చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిక్కచ్చిగా వ్యవహరిస్తుందని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్యాలను ప్రజలు ఖండించాలని సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కనగర్తి గ్రామ సభకు మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్,పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల సరూప,స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆల సుమన్ రెడ్డి,తహశీల్దార్ యాకన్న,ఎంపీడీవో తిరుపతి,ఎంపీఓ షబ్బీర్,భాష భాస్కర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,సింగిల్ మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి,బైరి రవి,చీకట్ల మొండయ్య,ఆకుల మహేందర్, మండల ప్రభుత్వ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడ్ మండలంలో గ్రామసభలు



**పెద్దపల్లి రూరల్ జనవరి 23 (నినాదం) :** ఎలిగేడ్ మండలంలోని లోకపేట,బురహన్ మియా పేట,లాలపల్లి,నారాయపల్లి గ్రామాలలో గ్రామ సభలు గ్రామ ప్రత్యేక అధికారులు అధ్యక్షత న గ్రామ సభ నిర్వహించి రైతు భరోసా,కొత్త రేషన్ కార్డ్,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు 4 పథకాల అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు పై సభ లో చదివి వినిపించడం ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి నరేష్ కుమార్ గారు, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీ ఓ, డిప్యూటీ ఎమ్మార్వో, ఎం.ఏ.ఓ, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారు లు, ఏఎస్ఐ,రెవెన్యూ ఆర్,ఐ, అసిస్టెంట్ ఏఈఓ లు,పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్థాయి అధికారులు,గ్రామ ప్రజలు,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత

- సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్‌కుమార్
- చిన్నకల్వల గ్రామంలో 5 సోలార్ సీసీ కెమెరాల ఏర్పాటు
- మండలంలో నిఘా నేత్రాల ఏర్పాటుకు కృషి




**సుల్తానాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్):** ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలు దోహద పడతాయ ని సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు.నిఘా నేత్రాలను ప్రతిష్ట చేసేందు కు పోలీస్ శాఖ సిద్ధమైంది. కేసుల దర్యాప్తు లో సి సి పుటేజులుకీలకంగా మారడంతో,కీలక ప్రాంతా ల లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు పోలీ సులు నడుం బిగించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నిఘా నేత్రాల ఏర్పా టుకు గ్రామంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.అందులో భాగంగానే చిన్నకల్వల గ్రామంలో కమ్యూనిటీపోలీస్ ఆధ్వర్యంలో నూత న టెక్నాలజీతో కూడిన 5 సోలార్ సీసీ కెమెరాల ను రాజీవ్ రహదారిపై రెండు సీసీ కెమెరాలను, గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మూ డు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించామని అన్నారు.అలాగే మండలంలో చెలరేగిపోతున్న దొంగతనాలు, సైబర్ క్రైమ్ నేరాలు,రోడ్డు ప్రమా దాలు ఇవే కాకుండా తదితర సమస్యలపై అతి తక్కువ సమయంలో ఎంతగానో దోహదపడతా యని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా సీసీ కె మెరాల ఏర్పాటుకు కృషిచేసిన సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్, ఏఎస్సై తిరుపతి, కాని స్టేబుల్ లు రమేష్, రాజ్ కుమార్,వేణులకు చి న్నకల్వల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## త్యాగానికి మరు పేరు నేతాజీ సుభాష్ చంద్రబోస్



**సుల్తానాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్):** త్యాగానికి మరు పేరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఉపాధ్యాయులు దుగ్యాల శ్రీనివాస్ రావు కొ నియాడారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్జయంతి వేడుకలు ఏపీపీఎస్ భూపతిపూర్ ఎస్సీ కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా దుగ్యాల శ్రీనివాసరావు టి పి యూఎస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని, విద్యా ర్థులనుదేశించి ప్రసంగించారు,"రీల్ హీరోల కన్నా రియల్ హీరోలు మిన్న"నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకోవాలని దేశం పట్ల ప్రేమ అభి మానాన్ని కలిగి ఉండాలని స్వాతంత్ర సమరయో ధులను స్మరించుకుంటూ మంచి పౌరులుగా ఎద గాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పుష్పలత, ఉపాధ్యాయులు పద్మ, ప్రసన్న రాణి, ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీలత,గ్రామ యూత్ స భ్యులు, గణేష్, గోవర్ధన్, నాగవర్ధన్, హరి వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు : కలెక్టర్ కుమార్‌దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 23, (నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 17, 18 వార్డులలో నిర్వహించిన వార్డు సభలలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చుని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవచ్చుని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే-అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్దిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**పెద్దపల్లి రూరల్ జనవరి 23(నినాదం):** ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని రంగాపూర్ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం రోజున స్థానిక రంగాపూర్ గ్రామంలో ప్రజా పాలన లో రసభ జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తీ కావస్తుంది.ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి నిరుపేద కుటుంబాలతో చెలగాటమాడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ప్రజా పాలనకు వచ్చిన అధికారులపై గ్రామస్తులు తమ నిరసన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.కార్యక్రమానికి వచ్చిన అగ్రికల్ అధికారి,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మిగతా ధికారులందరూ మధ్యలోనే వెళ్లిపోయారు.

## పీఎంశ్రీతో పాఠశాలలకు మహర్దశ

### -జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య




**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** జిల్లాలోని రెండు దశల్లో ఎంపిక చేయబడ్డ 25 పాఠశాలల్లో పీఎంశ్రీ నిధులను సక్రమంగా వినియోగించి అభివృద్ధి చేయాలని జిల్లా విద్యాధికారి శ్రీ యాదయ్య పేర్కొన్నారు. గురువారం జిల్లా సైన్స్ కేంద్రంలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీనియర్ ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. పాఠశాలలకు మహర్దశ అందించడానికి రూపొందించబడ్డ కార్యక్రమం పీఎం శ్రీ అని దీనికోసం విద్యార్థులకు సంపూర్ణ మూర్తిమత్వం అందించడానికి రకరకాల కార్యక్రమాలు రూపొందించబడ్డాయని, దీనికోసం లక్షలాది రూపాయలు నిధులను ఈ పాఠశాలలకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ తీర్మానం చేసుకొని, సక్రమంగా వినియోగించాలని తద్వారా విద్యార్థులలో సంపూర్ణ మూర్తిమత్వం సాధించే దిశగా ముందుకెళ్లావచ్చని తెలిపారు.

## సుల్తాన్ పూర్ ప్రజాపాలన గ్రామసభలో లొల్లి..లొల్లి..

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఎంపీడీవో హామీ

**సుల్తానాబాద్,జనవరి 23(నినాదం న్యూస్) :** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభ రసాభాసగా మారింది. ఈ గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ డీవో , రెవెన్యూ అధికారులు హాజరై,నూతన రేషన్ కా ర్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలలో ఎంపికైన అర్హులు గ ల జాబితాను వెల్లడించారు. ఈ ప్రభుత్వసంక్షేమ పథకాలలో ఎంపికైనజాబితాప్రక్రియలో నిజమైన అర్హులు లేరని,స్థానికమండల మాజీఎంపీపీ తాని పర్తి స్రవంతి మోహన్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎ స్, బిజెపి నాయకులు గ్రామ ప్రజల తరఫున అధి కారులతో వాగ్వాదానికి దిగారు. సుల్తానాబాద్ సి ఐ సుబ్బా రెడ్డి,జూలపల్లి ఎస్సై, పోలీసులు జో క్యం చేసుకొని ప్రజలను శాంతింప జేశారు.మొద టగా దరఖాస్తులు చేసుకున్న పత్రాలు ఏమైపో యాయని,మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలంటూ చె ప్తున్నారని అధికారులను ప్రజలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయ కులు చెప్పిన వారికి కాకుండా నిజమైన అర్హులు గల లబ్ధిదారులకు అన్ని సంక్షేమ పథకాలు అందే లా,న్యాయం జరిగేలా కొనసాగించాలని అధికారు లకు విన్నవించారు.అనంతరం ఎంపీడీవో, రెవె న్యూ అధికారులు మాట్లాడుతూ నిజమైన అర్హు లందరికీ ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఇతర పార్టీల నాయకులు గ్రామ ప్రజలు శాంతించారు.ఈ కార్య క్రమంలో మండల స్పెషల్ అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, గ్రామ స్పెషల్అధికారులు ,గ్రామపంచాయతీ సెక్రటరీ, గ్రామ ప్రజలు తదిత రులు పాల్గొన్నారు.

# ఖనిలో నేతాజీ జయంతి వేడుకలు

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు




**గోదావరిఖని,జనవరి 23 (నినాదం):**
నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని వాసవ్య విద్యాలయం లోని విద్యార్థిని విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నినాదం పత్రిక సిఈఓ పూసాల మోహన్, టిబిజికెఎస్, ఆర్. జి.-I ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్,తెలంగాణ అవతరణ పత్రిక ఎడిటర్ కిషోర్ యాదవ్,లు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహనీయులు నేతాజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవలందించాలన్నారు. ట్రస్ట్ నిర్వా హకులు దాసరి. స్వప్న మహేష్ చేస్తున్న సేవలను వారు అభినందించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు పూసాల మోహన్, వడ్డేపల్లి శంకర్, కిషోర్ యాదవ్, ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బండి చంద్రమౌళి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు... హామీ ఇస్తున్నా

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

- కొత్తగా ఇచ్చిన దరఖాస్తుల్లో అర్హులను ఎంపిక చేస్తాం
- ప్రతిపక్షాల దుష్ప్రచారాలు నమ్మొద్దు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు




**పెద్దపల్లి రూరల్, జనవరి (నినాదం):**
పెద్దపల్లి మండలం బొజన్నపేట, గౌరెడ్డి పేట గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అమలు కార్యక్రమంలో గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ, గ్రామసభల్లో ప్రకటించే జాబితాల్లో పేర్లు లేనివారు ఆందోళన చెందవద్దని, తిరిగి కొత్తగా ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులను గుర్తిస్థామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులందరికీ, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పథకాలు అందుతాయని పేర్కొన్నారు. పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.అక్కడక్కడా కొంత మందికి జాబితాల్లో పేర్లు లేవని ఆందోళన చెందుతున్నారని,వారికి అర్హత అంటే ఆయా సంక్షేమ పథకాలు అందించేలా చూసే బాధ్యత నాదేనని భరోసా ఇచ్చారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేస్తుంటే అక్కడక్కడా కొందరు కావాలనే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం ప్రజలకు భయం అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రతీ అర్హునికి అందిస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు నిశ్చింతగా ఉండాలని, ప్రజలకు అండగా సేవకుడిగా ఉంటూ పని చేస్తానని ఎమ్మెల్యే అభయమిచ్చారు.గ్రామ సభల్లో ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజలు అడిగిన సందేహాలను ఎమ్మెల్యే నివృత్తి చేశారు.ఈకార్యక్రమంలో,ఎంపిడిఓ శ్రీనివాస్, తహశీల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, విండో చైర్మన్ నర్సింహ రెడ్డి, రాజేందర్, సుధాకర్ రెడ్డి మహేందర్, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, తిరుపతి, రంగు రమేష్, సురేష్ శ్రీనివాస్, సదయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కొమ్ము కర్ణాకర్, పోసాని మల్లేష్, అభిలాష్, సాగర్, శరత్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పంచాయితీ కార్యదర్శులు, ఉద్యోగులు మరియు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నిర్భయంగా నిజాలను బయటకు తీయడం నినాదం నైజం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్యా నాయక్



**మహేశ్వరం, జనవరి 23 (నినాదం ):**
సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలను నిర్భయంగా నిజాలను బయట పెట్టడం, ప్రత్యేక కథనాలు ప్రచురించడం నినాదం దినపత్రిక నైజం అని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్యా నాయక్ లు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రంలో తన సర్కిల్ కార్యాలయంలో స్థానిక నాయకుల సమక్షంలో నినాదం దినపత్రిక కాలమానిని 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహాన్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నేనావత్ భీక్యా నాయక్ మాట్లాడుతూ... ప్రతి అంశమును కూలంకషంగా తెలుసుకొని కక్షపూరితంగా కాకుండా వాస్తవాలను మాత్రమే ప్రచురించడం నినాదం దిలపత్రిక యాజమాన్య ప్రత్యేకతగా అభివర్ణించారు. పెద్ద పత్రికలతో సమానంగా ప్రతి వార్తను అందులో ఉన్న అవాస్తవాలను వాస్తవాలను మాత్రమే నినాదం ప్రచురిస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో పత్రిక సిబ్బంది, విలేకరులు అప్రమత్తంగా ఉంటూ అన్ని విషయాలను అవగాహన చేసుకుని పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా వార్తలు ప్రచురించి పాఠకులను ఆకట్టుకోవడం నినాదం ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భీచ్యా నాయక్, సీనియర్ నాయకులు పాండు నాయక్, లక్ష్మణ్, దేవుల, జనసేన మండల అధ్యక్షులు జటావత్ సార్య నాయక్ పాల్గొన్నారు.

# ప్రజల హక్కుల కోసం పోరాడే పత్రిక నినాదం

### మల్లాపూర్ ఎస్సై కోసన రాజు



**మల్లాపూర్, జనవరి 23 (నినాదం):**
ప్రజల సమస్యలను వెలికి తీసి, ప్రజలను చైతన్యం చేస్తూ, నినాదం దినపత్రిక నూతన వరవడితో ప్రత్యేక కథనాలను ప్రచురిస్తుందని మల్లాపూర్ ఎస్సై కోసన రాజు అన్నారు. మల్లాపూర్ ఎస్సై కోసన రాజు, ట్రైనీ ఎస్సై సబ్బని రాజు నినాదం దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నినాదం దినపత్రిక ప్రజా సమస్యలను వెలికి తీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు చైతన్యవంతులను చేస్తూ, ప్రజల హక్కుల కోసం పోరాడే పత్రికలను, ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ప్రజలకు చేరవేస్తూ, ప్రజల యొక్క నిర్ణయాలను వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియపరిచేది పత్రికలు అని అన్నారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వివరిస్తాయని పత్రికల ద్వారా సమాజంలో, ప్రజల యొక్క సమస్యలను ప్రభుత్వాలు తెలుసుకొని జవాబు దారితనంగా ఉంటూ సుస్థిర సమర్ధవంతమైన అందించడానికి వీలు కలుగుతుందని పేర్కొన్నారు.

# నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ

### టాస్క్ కోర్సుల పై యువతకు అవగాహన కల్పించాలి - టాస్క్ కేంద్రాన్ని తనిఖీ : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,జనవరి23(నినాదం):**
జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని ఎంపీడీవో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్)రీజనల్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ద్వారా 2 బ్యాచ్ లకు శిక్షణ అందించామని, ప్రస్తుతం 3వ బ్యాచ్ కు ట్రైనింగ్ జరుగుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అందించే వివిధ సాఫ్ట్ స్కిల్స్, సాంకేతిక కోర్సులు వివరాలను జిల్లాలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నిరుద్యోగ యువత వద్దకు చేరుకొని అవసరమైన కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు టాస్క్ సెంటర్ ఎంతగానో దోహతపడుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా 18 సంవత్సరాల నిండిన యువత శిక్షణ పొందవచ్చని,ఇక్కడ ఇంజనీరింగ్ ఫార్మసీ, డిగ్రీ, ఐటిఐ, డిప్లమా వంటి కోర్సులు చదివిన యువతకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్,నైపుణ్య శిక్షణను అందించేందుకు ఈ టాస్క్ సెంటర్ ఉపయోగపడుతుందని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజనల్ హెడ్ కం ట్రైనర్ డాక్టర్ టి కౌసల్య బాయ్,తదితరులు పాల్గొన్నారు.

# నేను మనీని బ్లాక్‌లో తీసుకోను : వెంకటేష్



2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మొదటి వారం రోజుల్లో రూ.230 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం తెలుగులో విడుదల అయ్యి ఈ స్థాయి వసూళ్లు సాధించడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. తెలుగులో మాత్రమే విడుదల అయ్యి పాన్ ఇండియా సినిమాల రేంజ్‌లో వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమాకి సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్ రాజు ఐటీ రైట్స్ జరుగుతున్న కారణంగా ఈ మీడియా సమావేశంకు హాజరు కాలేదు. హీరోయిన్స్ ఇద్దరూ మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉండి వెళ్లి పోయారు. దాంతో ఈ సక్సెస్ మీట్‌లో హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాలు పాల్గొన్నారు. సినిమా సక్సెస్ నేపథ్యంలో మీడియాతో తమ అనుభవాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఆ సమయంలో రిపోర్టర్స్ పలు ప్రశ్నలను వీరిని అడిగారు. వెంకటేష్ గారితో ఒక రిపోర్టర్... ఐటీ రైడ్స్ గురించి నిర్మాతలతో మాట్లాడిన సమయంలో హీరోలు కనుక తమ పారితోషికంను మొత్తం వైట్ తీసుకుంటే ఏ నిర్మాత బ్లాక్ మనీ ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించారు. అందుకు వెంకటేష్ స్పందిస్తూ.. ఇతర హీరోల విషయం తనకు తెలియదు కానీ, తాను మాత్రం ఫుల్ వైట్. తీసుకునేది కొంచమే, ఎక్కువ తీసుకోను.. అదీ ఆఫీస్ వాళ్లు తీసుకుంటారు అన్నారు. తాను పారితోషికం ఎక్కువ తీసుకోనని, తీసుకునే కొంత మొత్తాన్ని పూర్తిగా వైట్ మనీగా తీసుకుంటానని వెంకటేష్ క్లియర్‌గా చెప్పుకొచ్చారు. ఈమధ్య కాలంలో యంగ్ స్టార్ హీరోలు వందల కోట్ల పారితోషికాలు అందుకుంటున్న కారణంగా వారు కొంత మొత్తాన్ని బ్లాక్ మనీగా తీసుకుంటారనే టాక్

# ఇంకా హార్డ్‌వర్క్ చేయి

### డైరెక్టర్ రవిపూడికి చిరంజీవి సలహా



సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో దర్శకుడు అనిల్ రావిపూడి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌తోనూ దూసుకు పోతున్నారు. సినిమా విడుదల తర్వాత వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా కోసం తాను అనుకున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను తీసుకున్నాను. ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం రాలేదని అన్నారు. నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని, బడ్జెట్ విషయంలో తాను అనుకున్న దానికి వారు ఓకే చెప్పారని అన్నారు. నిర్మా తలు తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వారు ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నారు, నాపై వారు చూపించే అభిమానంతో అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. అనిల్ రావిపూడి తదుపరి సినిమాను మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్న విషయం తెల్సిందే. కనుక సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై మెగాస్టార్ రియాక్షన్ ఏమై ఉంటుంది అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి ఆ విషయమై స్పందిస్తూ... చిరంజీవి గారు ఊర్లో లేరు. ఆయన సినిమా రిజల్ట్ గురించి తెలిసి నాకు మెసేజ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది, మన సినిమాకు ఇంకా ఎక్కువ హార్డ్ వర్క్ చేయి అని చెప్పారు. సినిమా చూసి ఉంటే తప్పకుండా ఫోన్ చేసి మరిన్ని విషయాలను ఆయన చెప్పేవారు. ఈ సినిమా ఫలితంతో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని అనిల్ రావిపూడి పేర్కొన్నారు.



# మరో వెబ్‌సిరిస్‌లో సమంత

నినాదం సినిమా



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.

# ఏంటి బెదిరిస్తున్నారా..?

## అభిమానులపై అనుపమ అసహనం

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద నెటిజన్లు చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఇక బయట హీరోయిన్లు కనిపిస్తే కొంత మంది ఆకతాయిలు హద్దులు దాటుతుంటారు. ఇక హీరో హీరోయిన్లు బయటకు వచ్చే ముందే టైట్ సెక్యూరిటీతో వస్తుంటారు. అందుకే ఈ బౌన్సర్ల కల్చర్ కూడా ఎక్కువగా పెరిగింది. అభిమానం పేరుతో కొంత మంది ఆకతాయిలు చేసే చేష్టలు హద్దులు దాటుతుంటాయి. తాజాగా అనుపమ సింపుల్‌గా ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇక అనుపమ పరదా మూవీతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుపమ సింపుల్‌గా ఎలాంటి బంధోబస్తు లేకుండా వచ్చేసింది. ఇలా సినిమాలో వాడిన వాహనంతో అనుపమ సినిమాలోని గెటప్‌తోనే ఎంట్రీ ఇచ్చింది. దీంతో అనుపమని అభిమానులు చుట్టు ముట్టేశారు. దీంతో వాహనం ఎక్కువ వేగంగా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అనుపమను ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, హాయ్ చెప్పండి.. బాయ్ చెప్పండి అంటూ ఇలా అభిమానులు ఇష్టమొచ్చినట్టుగా ప్రవర్తిస్తూ వచ్చారు. దీంతో అనుపమ నవ్వుతూనే వారి మీద అసహనం వ్యక్తం చేసింది. ఏంటి? బెదిరిస్తున్నారా? హాయ్ చెప్పు.. బాయ్ చెప్పు.. అని బెదిరిస్తున్నారా? అంటూ అనుపమ తన కోపాన్ని ఆపుకుంటూనే నవ్వుతూ కౌంటర్లు వేసింది. ప్రస్తుతం అనుపమ వీడియో అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది. అనుపమకు హిట్లు వచ్చినా, ఫ్లాపు వచ్చినా కూడా గ్రాఫ్ పెరగడం లేదు.. తగ్గడం లేదు. ఎప్పుడూ అదే గ్రాఫ్‌ను మెయింటైన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ 2, 18 పేజీస్ అంటూ మంచి హిట్లు వచ్చాయి. అయినా కూడా అనుపమకు అనుకున్న రేంజ్‌లో మళ్లీ సినిమాలు పడలేదు. ఆమె కూడా చాలా సెలెక్టివ్‌గా స్క్రిప్టలను ఎంచుకుంటున్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ఈ పరదా మూవీని ఏరికోరి మరీ చేసింది. సుబ్బు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని అనుపమ పరదా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# వర్మకు అంథేరీ కోర్టు షాక్

### మూడు నెలల జైలుశిక్షతోపాటు రూ.3.72 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు




సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు అంథేరీ కోర్టు షాక్ ఇచ్చింది. చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీ మూడు నెలల జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా 3.72 లక్షలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసినట్టుగా తెలుస్తోంది. 2018లో మహేష్ చంద్ర మిశ్రా వేసిన ఈ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. మరి వర్మ దీనిపై ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి. గత ఏడేళ్లు కోర్టులో వాదనలు జరుగుతూనే ఉన్నాయట. కానీ వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది. వర్మ ప్రస్తుతం కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే సత్య రీ రిలీజ్ సందర్భంగా వర్మ రియలైజ్ అయ్యాడు. తాను ఇంత గొప్ప సినిమాల్ని తీశానంటే నమ్మబుద్ధి కావడం లేదని, తనకు పరిశ్రమ ఇచ్చిన అవకాశాల్ని ఉపయోగించుకోలేదని, మధ్యలో పిచ్చి పిచ్చి చిత్రాలన్నీ చేశానని వర్మ పశ్చాతాప్పడ్డాడు. ఇక తాను మంచి చిత్రాలే తీస్తానని చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలోనే సిండికేట్ అనే ఓ కొత్త మూవీ గురించి ప్రకటించాడు. టైటిల్‌తో పాటుగా సినిమా కాన్సెప్ట్‌ను కూడా పంచుకున్నాడు. క్రైమ్ ఎప్పుడూ అంత కాదని, రూపం మార్చుకుంటుందని, మనుషులే జంతువుల కంటే క్రూరమైన వాళ్లు అనే కాన్సెప్టులతో సిండికేట్ సినిమా ఉంటుందని వర్మ చెప్పుకొచ్చాడు. చూస్తుంటే మళ్లీ సర్కార్, సత్య రేంజ్‌లో మూవీని వర్మ ప్లాన్ చేసినట్టుగా కనిపిస్తోంది. త్వరలోనే సిండికేట్ కాస్ట్ అండ్ క్రూ గురించి ప్రకటిస్తానని వర్మ తెలిపాడు. మరి వర్మ మాటలు ఇప్పుడు నిర్మాతలు నమ్మే స్థితిలో ఉన్నారా? అసలు వర్మ చిత్రాలు అంటే ఆడియెన్స్ చూస్తారా? అన్నది అనుమానమే. గత కొన్నేళ్లుగా పిచ్చి, అడల్ట్, పనికి రాని చిత్రాలు తీస్తూ వర్మ తన ఇమేజ్‌ను తానే సర్వ నాశనం చేసుకున్న సంగతి తెలిసిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741